# 9

# నూతన నిబంధన యొక్క ఔన్నత్యము

## (9:1-28)

### గుడారము నుంచి నేర్చుకొనదగు గుణపాఠములు (9:1-10)

మనము సువార్తను అర్థం చేసుకున్నప్పుడు, మన నిమిత్తము క్రీస్తును ఈ లోకానికి తెచ్చుటలో తోడ్పడిన ధర్మశాస్త్రము యొక్క విలువనుబట్టి మనము హర్షిస్తాము (గలతీయులకు 3:24). హెబ్రీ పత్రిక రచయిత తన శ్రోతలను వెనుకటి రోజుల్లో అరణ్యములో వేసుకొనబడిన గుడారముల నాటి కాలం లోనికి తీసుకెళ్తున్నాడు. దేవుడైన యెహోవా యోహోవా మోషేతో, "నేను వారిలో నివసించునట్లు వారు నాకు పరిశుద్ధ స్థలమును నిర్మింపవలెనని" సెలవిచ్చాడు (నిర్గమకాండము 25:8). గ్రంథ పాఠము తన దృష్టిని పూర్తిగా దేవుని చేత రూపకల్పన చేయబడిన అభిషేకింపబడిన ఆదిమ నిర్మాణముపై కేంద్రీకరించుచున్నది. సర్వసాధారణంగా, మొదటి శతాబ్దములో ఉండిన హేరోదు దేవాలయము గూర్చి ఇలా చెప్పబడదు. వాస్తవానికి, దానిని నిర్మించినందుకు కొందరు యూదులు చతుర్థాధిపతిని, ఎదోమీయుడైనవానిని, ఏవగించుకున్నారు ఏది ఏమైనా, యేసు నిష్యుసు, ఆ దేవాలయమును గూర్చి అతిశయించుచుండినట్లు అగుపిస్తుంది (మార్కు 13:1). నేటి క్రైస్తవులు యింకను పాత నిబంధన గూర్చి అతిగా అతిశయిస్తుంటారు, అయితే దాని స్థానంలో మనకు ఇవ్వబడిన క్రొత్త నిబంధన కూడ అతిశయింపదగినదై యున్నది.

దేవాలయము మరియు దాని అగ్రగామి కేవలము పరలోకమందలి పరిశుద్ధ స్థలమునకు సాదృశ్యములై యుండినవి. దేవాలయ కర్మకాండ కేవలము నిజమైన ఆరాధనకు ఒక నమూనాయై యుండింది. ఈ పత్రిక, యూదు క్రైస్తవుల నుద్దేశించి వ్రాయబడినది, వారు పాత నిబంధన నియమములను మానివేసి పరలోక సంబంధమైన దేవాలయము లోనికి ఆత్మతో ప్రవేశించాలని బోధించింది. నిజముగా, ఆరాధనలో, వారు దేవుని సింహాసనము నొద్దకు సూటిగా వెళ్లవచ్చు, అయితే పాత నిబంధన ప్రకారం వారు దేవునిని సమీపించలేకపోయారు (4:15, 16).

ఇట్టి వాస్తవము, క్రొత్త నిబంధన వలన కలుగు ఉన్నతమైన మేళ్ల గూర్చి ఏ యూదు విశ్వాసినైనను ఒప్పించి యుంటుంది. పాత నిబంధన పతాకములపై బంగారు పూతలు ఒకదానిపై మరొకటి పూయబడ్డాయి - కాని రచియిత నిత్యత్వపు విలువగల ఆత్మసంబంధమైన "బంగారమును" బయలుపర్చుతున్నాడు. గుడారము యొక్క సమగ్ర సదుద్దేశం, దానిలోని బంగారం పూత గల వస్తు సామగ్రి మరియు గృహోపకరణముల విలువ కంటె ఎంతో గొప్పదై యున్నదని అర్థమవుతుంది. క్రొత్త నిబంధన క్రైస్తవుల విషయంలోనైతే, ఆయన నివసించు ఏకైక చోటుగా దేవుడు మనకు పరిశుద్ధ దేవాలయమును ఎలా మరియు ఎందుకు ఏర్పాటుచేసాడో తెలుసుకొనడం (ఎఫెసీయులకు 2:20, 21 చూడుము) వలన, మనము ఆయనను ధైర్యముతో సమీపించు ప్రోత్సాహము మనకు లభించుచున్నది. అలాగైతే, ఆయన యొక్క సమగ్ర ప్రణాళిక ప్రకారం దాని పని లేదా

దాని వలని ఉపయోగం మన అవగాహనకు అందిన మీదట, మనము నిజముగా దేవునికి యింకా ఎక్కువ సన్నిహితులముగా ఎదుగుచుందుము.

యేసు, మన పక్షాన శ్రేష్ఠమైన బల్యర్పణయైనవాని గూర్చినది, 9:1–10:18. వరకు గల వాక్యభాగములోని ప్రధానాంశమై యున్నది హెబ్రీ పత్రికలోని కీలకమైన పదములు గ్రీకు గ్రంథ పాఠములో పదే పదే పునఃరుక్తమగుచున్నవి:

"అర్పించు" (*prospherō*): 8:3, 4; 9:7, 9, 14, 25, 28; 10:1, 2, 8, 11, 12–13.
"అర్పణ" (*prosphora*): 10:5, 8, 10, 14, 18.
"బలి" (*thusia*): 8:3; 9:9, 23, 26; 10:1, 5, 8, 11, 12–13.
"నిబంధన" (*diathēkē*): 8:6, 8, 9, 10; 9:4, 15, 16, 17, 19–20; 10:16.
"రక్తము" (*haima*): 9:7, 12, 13, 14, 18, 19–20, 21, 22, 25; 10:4.
"పాపము" (*hamartia*): 8:12; 9:26, 28; 10:2, 3, 4, 6, 11, 12–13, 17, 18.[1]

## పరిశుద్ధ స్థలము మరియు గృహోపకరణములు (9:1, 2)

**[1]మొదటి నిబంధనకైతే సేవానియమములును ఈ లోక సంబంధమైన పరిశుద్ధస్థలమును ఉండెను. [2]ఏలాగనగా మొదట ఒక గుడారమేరపరచబడెను. అందులో దీపస్తంభమును, బల్లయు, దానిమీద ఉంచబడిన రొట్టెలును ఉండెను, దానికి ఉరిశుద్ధస్థలమని పేరు.**

**వచనము 1.** రచయిత 8:6లో "మరి శ్రేష్ఠమైన సేవకత్వమును" సూచిస్తున్నాడు, కాని ఇచ్చట దానిని గూర్చి ఎక్కువగా వివరిస్తున్నాడు. మొదటి నిబంధనలో **దైవికమైన ఆరాధన** ("దైవికమైన సేవ"; NKJV; "ఆరాధనా నియమములు"; RSV) ఇమిడి యుండింది. **ఉండెను** అను మాటను గమనించండి: ఆ నాటి నియమములు, మత్తయి 5:17, 18లో ముంగానే పలుకబడిన విధంగా, యేసు సిలువ చేత ఇదివరకే తొలగింపబడినవి (ఎఫెసీయులకు 2:14–16 మరియు కొలొస్సయులకు 2:13–17 చూడుము), ఇంకా, క్రీ.శ. మొదటి శతాబ్దములో గుడారము లేదు. ధర్మశాస్త్రము ప్రకారం, అరాధనకు సంబంధించిన నియమములు కచ్చితంగా పాటింపబడవలసి యుండింది, ఈ విషయం నాదాబు మరియు అబీహు (లేవీయకాండము 10:1–3) మరియు ఉజ్జా (2 సమూయేలు 6:6, 7) మరనము ద్వారా రుజువుతుంది. ప్రతి విషయం "మాదిరి చొప్పుననే" నిర్మింపబడి, చేయబడవలసి యుండింది (8:5). నిర్గమకాండము 25–40 అధ్యాయాల్లో సంబంధిత నిర్దిష్టమైన అదేశములు ఉన్నాయి. సహజంగానే, హెబ్రీ పత్రిక రచయిత ఆదిమ మాదిరి వైపు మళ్లాడు. అటుతరువాత వెలసిన దేవాలయములు – జెరుబ్బాబెలు ఏలుబడిలో నిర్మింపబడినది మరియు, ముఖ్యంగా హేరోదు చేత నిర్మింపబడినది – దేవుడు సెలవిచ్చిన మాదిరి ప్రకారం నిర్మింపబడినవిగా కొందరు యూదుల చేత పరిగణింపబడలేదు. గుడారము విషయంలోని దేవుని మూల ప్రణాళికలను ఏ యూదును ఆక్షేపింపలేకపోయాడు.

శాసనములు భౌతిక స్వభావ సంబంధమైనవై యుండినవి, ఏలయనగా అవి **భూసంబంధమైన పరిశుద్ధ స్థలమునకు** చెందినవై యుండినవి. అవి "భూసంబంధమైనవై" లేదా "ఐహికమైనవై" యున్నవి అనే అభిప్రాయాన్నిబట్టి, "యీ లోకస్నేహము" విషయంలో చెప్పబడినట్టుగా (యాకోబు 4:4), అవి దేవుని చిత్తమునకు వ్యతిరేకమైనవై ఉన్నాయని

అర్థం కాదు. విశేషంగా, ఈ సందర్భంలో, "భూసంబంధమైనదై" యుండినదనేది "పరలోక సంబంధమైనదై'వ యుండిన దానికి తారతమ్యంగా ఉండింది (8:5). భూసంబంధమైన మాగిరులు పరలోకము యొక్క ఛాయ మరియు నెరవేర్పై ఉన్నాయంటూ అవి పరలోకమునే మరియు దేవాలయమును సూచించాయి. ఇచ్చట చర్చింపబడుతున్న విషయం గుడారము, దేవాలయము కాదు, ఏలయనగా దేవాలయము దేవాలయము విషయములో నకలు కొట్టబడినది మూల భౌతిక నిర్మాణమై యుండినది.

"పరిశుద్ధ స్థలము" అనగా స్థలమని అర్థం మరియు అది దాని రెండు విభాగాలతో సహా, గుడారం మొత్తాన్ని సూచిస్తుంది. దేవాలయమనేది "పరిశుద్ధ స్థలం" అనబడదు, ఎందుచేతననగా ఇటువంటి మహా భవనము అది ఏ సమయంలోనైనా ఉపయోగింపబడినప్పటి ఉద్దేశమును మించిన పవిత్ర స్థలం కానిదిగా ఉంటున్నది. దేవుని ప్రజల సమావేశం, చేతులతో నిర్మింపబడిన కట్టడము కాదు, "పరిశుద్ధ" ఆలయమై యున్నది.

**వచనము 2.** ఈ వచనము **గుడారములోని** రెండు ప్రత్యేక గదుల్లో ఉండిన వస్తుసామగ్రి జాబితాతను మొదలుపెట్టుచున్నది. **వెలుపలి గది** మొదటి దానిని సూచిస్తుంది. లేదా పరిశుద్ధ స్థలమును సూచిస్తుంది. దానిలో మేలిమి బంగారముతో చేయబడినది, నిటారుగా నున్న దండమునకు ఆరు కొమ్మలుండిన బంగారు **దీపస్తంభము** (నిర్గమకాండము 25:31–40; 37:17–24) ఉండింది. గుడారములోని దీపస్తంభము సంఘమునకు పూర్వ సంకేతమై యుండవచ్చు, అది లోకంలో సువార్త వెలుగును ప్రకాశింపజేస్తుంది.

ప్రతి సంఘము సువార్తను ప్రకటించాల్సి వున్నది. అదే విధంగా, ప్రతి క్రైస్తవుడు లోకంలో ప్రకాశించాల్సి వున్నది (మత్తయి 5:14–16). జెకర్యా 4:1–6వచనాల్లో, ప్రవక్త ఒక ప్రమిదెను గూర్చిన ఒక దర్శనము చూసాడు మరియు "... ఇది యెహోవా వాక్కు ..." అని దూత చేత తెలియజెప్పబడ్డాడు. ప్రమిదెలోని నూనె సంఘములో నివసించు పరిశుద్ధాత్మకు సూచనయై యుండవచ్చు.[2]

పేర్కొనబడిన తరువాతి వస్తుసామగ్రి **బల్లయు, దాని మీద ఉంచబడిన పవిత్రమైన రొట్టెలు** ("ప్రతిష్ఠింపబడిన రొట్టెలు"; NIV). బల్ల మీద – ఇశ్రాయేలు ప్రతి గోత్రమునకు ఒకటి చొప్పున (యాజకత్వ గోత్రమైన లేవీ గోత్రం మినహాయించి, ఎఫ్రాయీము మరియు మనష్షే గోత్రముల లెక్క చొప్పున) – పన్నెండు రొట్టెలుండెను. ఈ బల్ల అక్షరాల "రొట్టెల ఏర్పాటు క్రమము" అని పిలువబడింది. అది ఆలయ తెరకు సమీపమున ఉండింది, దేవుని సన్నిధికి దగ్గరా ఉండింది. (RSV, NRSV, మరియు ESV అనువాదములలో, "సన్నిధి రొట్టెలు" అని ఉన్నది; హెబ్రీ భాషలో ఇది అక్షరాలా, "ముఖపు రొట్టెలు" అని పిలువబడినవి.)[3] ఈ రొట్టెలు ఆరేసి చొప్పున ఒకదాని మీద మరొకటి రెండు దొంతుల్లో ఏర్పాటుచేయబడినవి, ఒక్కొక్క దొంతి మీద సాంబ్రాణి ఉంచబడింది )లేవీయకాండము 24:5–9). ఇవి ప్రతి సబ్బాతు దినాన యాజకుని చేత ఆరగింపబడినవి, అప్పటికి అవి వారము రోజుల పాతబడినవవుతాయి.

**అతి పరిశుద్ధ స్థలము (9:3–5)**

**[3]రెండవ తెరకు ఆవల అతిపరిశుద్ధస్థలమును గుడారముండెను. [4]అందులో సువర్ణధూపార్తియు, అంతటను బంగారురేకులతో తాపబడిన నిబంధమందసమును ఉండెను.**

**ఆ మందసములో మన్నాగల బంగారు పాత్రయు, చిగిరించిన అహరోను చేతికఱ్ఱయు, నిబంధన పలకలును ఉండెను. [5]దానిపైని కుణాపీఠమును కమ్ముకొనుచున్న మహిమగల కెరూబులుండెను. వీటినిగూర్చి యిప్పుడు వివరముగా చెప్ప వల్లపడదు.**

**వచనము 3. రెండవ తెర** దేవునికిని పాపిష్ఠియైన మానవునకును మధ్య నున్న అడ్డంకునకు నమూనాయై యున్నది. ఈ విధంగా క్రీస్తు మరణించినప్పుడు దేవాలయములోని తెర చినిగిపోవుట దేవుని చిత్తము యొక్క పరిధిలో ఉండింది (మత్తయి 27:51), దేవుని సన్నిధిలోనికే ప్రవేశించడానికి గల మార్గము తెరువబడుచుండిందనే విషయాన్ని అది చూపించింది. ఆయన మరణించినప్పుడు, యేసు అతి పరిశుద్ధ స్థలములోనికి అలంకారికంగా ప్రవేశించాడు, మరియు తెరను చించుట ద్వారా దేవుడు దీనిని రూఢిపర్చాడు.[4] తెర ఎలా చినిగిందోననే విషయంతో నిమిత్తం లేకుండా, తండ్రి యొద్దకు చేరడానికి యేసే మార్గమై, ఒకే మార్గమై యున్నాడనే విషయాన్ని ఆ చినుగు సోదాహరణంగా చిత్రీకరించింది (యోహాను 14:6; హెబ్రీయులకు 4:14–16 చూడుము).

**వచనము 4. సువర్ణ ధూపార్తి** రెండవ తెర లోపల ఉంచబడినట్టు రచయిత చెప్పుతున్నాడు. అయితే ఇది నిర్గమకాండము 30:6–8లో గల విషయానికి పరస్పరం విరుద్ధమైనదవుతుంది, ఎందుకనగా ఈ ధూపార్తి తెర యెదుట ఉండిందని అచ్చట చెప్పబడింది. ప్రస్తావింపబడుచున్న ధూపార్తి ఏదో LXX ద్వారా స్పష్టంగా తెలియడంలేదు, బహుశా హెబ్రీ పత్రిక రచయిత మనస్సులో పాపప్రాయశ్చిత్తార్థ దినము గూర్చిన తలంపు ఉండియుండవచ్చు. ఆ దినాన, ధూపార్తి ఎడతెరిపిలేకుండా ఉపయోగింపబడింది, అతి పరిశుద్ధ స్థలంలో పరిమళ ధూపద్రవ్యము దినమంతా వేయబడింది. తెరను వెనుకకు తీసినప్పుడు, అతి పరిశుద్ధ స్థలంలో నున్న ధూపార్తి అగుపిస్తుంది.

నిబంధన మందసము పూర్తిగా బంగారు రేకులకో తాపబడింది మరియు దానికి "కరుణా పీఠము" అనే మూత ఉండింది. ఈ కరుణా పీఠముపై *శకీనా* (*shekinah*), దైవ సన్నిధి ప్రసన్నత యొక్క ప్రతినిధియే యుండింది.[5] "మందసము" ("ark") అనే పదము "గట్టి పెద్ద పెట్టె" అని అర్థమిచ్చు ల్యాటిన్ పదము *arca* నుంచి పుట్టినది. మందసములో పది ఆజ్ఞల **పలకలు** ఉండినవి.[6] రాజైన సొలొమోను కాలము నాటికి, ఆ పెట్టెలో ఇవి మాత్రమే ఉండినవి. చివరకు మందసము ఎక్కడ ఉండిందో తెలియని విధంగానే, ఈ పలకలు ఏమయ్యాయో కూడ తెలియదు. మందసములో ఇతరమైనది ఏదో ఉండినట్టు 1 రాజులు 8:9 ధ్వనింపు నిచ్చుచున్నది. మందసములో ఉండిన బంగారు పాత్ర లేక, మట్టు ఉన్న చిన్న పాత్ర, ఏనాడో పోయింది; కాని అందులో అరణ్యములో ఇశ్రాయేలీయులకు ఆహారముగా సమకూర్చబడిన **మన్నా** ఉండింది, ఆ మన్నా ఎన్నడును చెడిపోలేదు (నిర్గమకాండము 16:32–34).[7] **చిగిరించి** బాదము పండ్లుగలదై యుండిన (సంఖ్యాకాండము 17:1–11 చూడుము) **అహరోను చేతికఱ్ఱ** కూడ మందసములో ఉండింది. అహరోను యాహ్వే చేత ఏర్పరచుకొనబడిన ప్రధాన యాజకుడై యుండెనని చెప్పడానికి ఆ చేతి కఱ్ఱ ఒక సూచనయై యుండింది.

ఇశ్రాయేలీయులు బబులోను దేశమునకు చెరగా కొనిపోబడినప్పుడు (క్రీ.పూ. 586) నిబంధన మందసము కోల్పోబడింగదని స్పష్టమవుతుంది. మందసము గూర్చి బైబిలులో

చివరిసారిగా 1 రాజులు 8:9లో పేర్కొనడింది (2 దినవృత్తాంతములు 5:10 చూడుము). క్రీ.పూ. 63లో రోమా సైన్యాధిపతియైన పోంపే బబులోను దేశంలోనికి బలవంతంగా చొచ్చుకొని వెళ్లినప్పుడు మందసము కనిపించకపోవడం అతనికి ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించింది.[8] మందసము లేని చోటు, "పునాది వేయబడిన రాయి" అని వ్రాయబడిన యుండిన పలకతో గుర్తుపెట్టబడింది.[9]

**వచనము 5. కరుణాపీఠమును కమ్ముకొనుచున్న మహిమగల కెరూబులుండెను** (నిర్గమకాండము 25:18–22; 37:7–9 చూడుము). ఇవి రెండు బంగారు ఆకృతులై యుండెను, బహుశా పరలోకమందలి దేవుని సింహాసనమును చుట్టుముట్టియుండు దేవదూతలకు సూచనయై యుండును. దేవుడు 1 సమూయేలు 4:4లో "కెరూబులకు పైన ఆసీనుడై యుండి" కంటికి కనబడని ఉనికిగలవానిగా వర్ణింపబడుతున్నాడు. కెరూబులు, దేవుడు తన చిత్తానుసారంగా తనకిష్టమైన చోటికి వెళ్లునప్పుడు ఆయనను మోసికొనివెళ్లుచుండు సాధనములుగా (సాంకేతిక భాషలో) చిత్రీకరింపబడుచున్నారు (యెహెజ్కేలు 10:10–14; 1:5–14 చూడుము). సొలొమోను ఆలయములో ఇరువురు పెద్ద కెరూబులు ఉంచబడిరి (1 రాజులు 6:23–27). ఇటువంటి రూపములు చెక్కబడిన ప్రతిమలుగా ఎందుకు పరిగణింపబడలేదు? సంబంధిత సమాధానం అత్యున్నతమైన వాటి సాంకేతిక స్వభావంలోనే ఉన్నది. అవి "పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని … యుండు దేని రూపమునయినను … పోలియుండలేదు (నిర్గమకాండము 20:4; ద్వితీయోపదేశకాండము 5:8). అసలు రూపములు వాస్తవికతము వ్యక్తం చేయడానికి చాలనివై యుండను.

పాత నిబంధనలో "మహిమ" అనేది, గుడారము లోనికి ప్రవేశించి కరుణా పీఠమునకు పైన నిలిచియుండి, దేవుని సన్నిధికి సాంకేతిక చిహ్నముగా ఉండిన మేఘముతో సంబంధముగలదై యుండింది.[10] "కరుణా పీఠము" (*hilastērion*) అనగా "ప్రాయశ్చిత్తము" లేక "పాప పరిహారము" అని అర్థము; రెండవ పదము పాపముల కొరకైన ప్రాయశ్చిత్తమును అర్థము నిచ్చుచున్నది. "ప్రాయశ్చిత్తము" చేయుట అనగా "శాంతింపజేయుట లేదా అనుగ్రహము చూపుట" అని అర్థం. "యేసు రక్తములోని" విశ్వాసము ద్వారా, ప్రజలను ఆయన నీతిమంతులనుగా పరిగణించగలుచునట్లు, యేసు రక్తము చిందింపబడుటను అనుమతించడం ద్వారా దేవుడు నీతిమంతుడై యుండగలడని పౌలు వివరిస్తున్నాడు (రోమీయులకు 3:25 చూడము). ఈ విధంగా ఈ పదములో పాపములను "కమ్ముకొనుచున్న," లేదా పాపముల క్షమాపణ అనే అంతర్భావమును సూచిస్తుంది. "పాపిష్ఠిమైన మానవుని కలిసికొని వానిని రక్షించు" పరిశుద్ధడైన దేవుని మనము కలిగియున్నామని అది సూచిస్తుంది.[11]

**వీటి గూర్చి** యిప్పుడు వివరముగా **మాటలాడాలని** రచియత ఉద్దేశించలేదు. అవన్నీ కూడ భూసంబంధమైనవై యుండినవి మరియు అవన్నీ ఎలవాగైనా సరే త్వరలోనే నిర్మూలింపబనై యుండినవి.

### ప్రాయశ్చిత్త దినము (9:6, 7)

**[6]ఇవి ఈలాగు ఏర్పరచబడినప్పుడు యాజకులు సేవచేయుచు, నిత్యమును ఈ మొదటి**

**గుడారములోనికి వెళ్లుదురు గాని 7సంవత్సరమునకు ఒక్క సారి మాత్రమే ప్రధాన యాజకుడొక్కడే రక్తము చేత పట్టుకొని రెండవ గుడారముములోనికి ప్రవేశించును. ఆ రక్తము తనకొరకు ప్రజల అజ్ఞానకృతముల కొరకును అతడర్పించును.**

**వచనములు 6, 7.** దీపములను సరిచేస్తూ, ప్రమిదెలను నూనెతో నింపడానికిని, ఉదయము మరియు సాయంకాలము ధూపద్రవ్యము వేయడానికిని యాజకులు దేవాలయము లోనికి ప్రతి దినము ప్రవేశిస్తుంటారు (నిర్గమకాండము 30:7, 8; లేవీయకాండము 24:3, 4). వారు పరిశుద్ధ స్థలము లోనికి ప్రవేశించడానికి మాత్రమే అనుమతింపబడిరి, కాని సామాన్య యూదులు ప్రవేశించడానికి ఈ స్థలము వారికి అందుబాటులో లేకుండింది. లూకా 1:9-20 ప్రకారం, ఆయనతో దేవదూత మాటలాడిన సందర్భంలో, యజకత్వ విధులు నిర్వహించడానికి అనుమతింపబడుట ద్వారా జెకర్యా సన్మానింపబడినవాడయ్యాడు. **సంవత్సరమునకు ఒక్క సారి** మాత్రమే, ప్రాయశ్చిత్త దినానికి అవసరమయ్యే వస్తుసామగ్రిని సిద్ధంగా ఉంచడానికి యాజకుడు **రెండవ గుడారము** లోనికి, అనగా అతి పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశిస్తాడు.[12]

ప్రాయశ్చిత్త దినము (Yom Kippur) నాటి కర్యకలాపములు లేవీయ 16వ అధ్యాయంలో సవిస్తరంగా వివరింపబడి యున్నవి. ఈ దినము ప్రతి సంవత్సరము తిశ్రీ మాసములోని, సెప్టెంబర్ మాసమునకు సమానమైనది. పదియవ దినాన వచ్చుచుండినది. సంవత్సరమునకు ఒక్కసారి **ప్రధాన యాజకుడు** అతి పరిశుద్ధ స్థలము లోనికి **ప్రవేశించినప్పుడు**, ఆ నిర్దిష్ట దినాన ఆయన ముమ్మారు ప్రవేశించి యుండును: మొదటిగా కరుణా పీఠము మీద ధూపద్రవ్యము వేయడానికి, ఆ తరువాత తన సొంత పాపములు ని మిత్తము ఒక కోడె రక్తముతో, ఒక చివరగా **ప్రజల అజ్ఞాన కృతముల కొరకు** మేక రక్తముతో ప్రవేశించి యుండును.[13] అట్టి పాపములు "పూర్తి ఎరుకతోనే" లేదా బుద్ధిపూర్వకంగాను దురభిమానముతో కూడిన తిరుగుబాటుతనముతోను చేసినప్పుడు పాత నిబంధన ప్రకారం పాపములు క్షమింపబడినవని చెప్పడానికి మనకు రుజువు లేదు. *The Mishnah* ఇలా సెలవిస్తుంది, "'నేను పాపం చేస్తాను మరియు మారుమనస్సు నొందుతాను, మరలా పాపం చేస్తాను మరియు మారుమనస్సు నొందుతానని' ఒకడు చెప్పినట్లయితే, వాడు మారుమనస్సు నొందడానికి వానికి అవకాశమియ్యబడదు. ఒకవేళ వాడు, 'నేను పాపం చేస్తాను మరియు ప్రాయశ్చిత్త దినం నా పాపపరిహారమును సార్థకం చేస్తుందని చెప్పినట్లయితే, ప్రాయశ్చిత్త దినం వాని పాపమును పిరిహరింపదు."[14] దీనికి హెబ్రీయులకు 6:4-6; 10:26-29లో గల అదే పోలిక ఉన్నది. చెడు విషయాల పర్యవసానములేమిటో వారికి తెలిసి కూడ అధఃపతన మార్గముసలోనే వెళ్లునంతగా కొందరు వాటి లోతుల్లోనికి పాతుకపోయి యుంటారు. దీనికి తారతమ్యముగా, "ఎరుక"తో చేయబడిన పాపములకు భిన్నమైనవిగా ఉన్నాయని వివేచింపదగు "అజ్ఞానము" చొప్పున చేయబడినవి నిజమైన పాపములున్నాయి. క్షమాపణకు తావిచ్చు లేదా నిత్య నాశనమునకు నడిపించు ఈ అజ్ఞానము లేదా ఎరుక యొక్క స్థాయి ఏమిటో దేవుడు మాత్రమే నిర్ధరించగలడు.

పాత నిబంధన ప్రకారమైన బల్యర్పనలు పాపమును పరిహరించాయి, కాని అవి పాపమును తొలగించలేదు. క్రీస్తు చేసిన పరిశుద్ధపరచు మరియు రక్షణార్థమైన కార్యము

యూదు ప్రధాన యాజకుని చేత ప్రాయశ్చిత్త దినాన చేయబడిన కార్యమును మించినదై మరియు కంటె అధికమైనదై యున్నది.

**ఆకారములు మరియు సంకేతములు మాత్రమే (9:8–10)**

**[8]దీనినిబట్టి ఆ మొదటి గుడార మింకనిలుచుచుండగా అతిపరిశుద్ధస్థలములో ప్రవేశించు మార్గము బయలుపరచబడలేదని పరిశుద్ధాత్మ తెలియజేయుచున్నాడు. [9]ఆ గుడారము ప్రస్తుతకాలమునకు ఉపమాన విషయములో ఆరాధకునికి సంపూర్ణసిద్ధి కలుగజేయలేని అర్పణలును బలులును అర్పింపబడుచున్నవి. [10]ఇవి దిద్దు బాటు జరుగుకాలము వచ్చువరకు విధింపబడి, అన్న పానములతోను నానావిధములైన ప్రక్షాళనములతోను సంబంధించిన శరీరాచారములు మాత్రము.**

**వచనము 8.** తెర తెరువబడి లేదా తొలగింపబడి యుండుటతో, దేవుని సన్నిధి లోనికే ప్రవేశించడానికి మార్గం సుగమం చేయబడింది. మోషేకు ధర్మశాస్త్రమును మరియు గుడారమునకు సంబంధించిన నియమములన్నిటిని ఇచ్చినవాడు **పరిశుద్ధాత్మయే**. ఈ కృతువు యొక్క నిజమైన అర్థం హెబ్రీ పత్రికలో ఇచ్చట కనబడుతుంది, ఇది కూడ పరిశుద్ధాత్మ చేతనే ఇయ్యబడింది. నిజముగా, దైవికమైన ప్రేరేపణ విషయంలో పరిశుద్ధ లేఖనములలోని హెబ్రీ పత్రిక కలిగియున్నంత గొప్ప మర్యాద ఇతరమైన ఏ పుస్తకమునకును లేదు. గుడారము యొక్క రూపరల్పన మరియు నిర్మాణము విషయంలో ఆదేశములిచ్చిన అదే పరిశుద్ధాత్మ పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన రచయితలను కూడా ప్రేరేపించాడు (2 పేతురు 1:20, 21).

హెబ్రీయులకు వ్రాయబడిన పత్రికను చదువడం ద్వారా, గుడారమునకు సంబంధించినవిల పాత నిబంధన లేఖనములు ద్వితీయ శ్రేణికి చెందిన గొప్ప భావమును కలిగియుండినవనే విషయం స్పష్టమవుతుంది, క్రొత్త నిబ్ధనలోని ఆరాధన ప్రాముక్యతను అర్థం చేసుకోడానికి ఇది మనకు సహాయకరముగా ఉంటుంది. పరిశుద్ధ పర్వతముపై, ఆయన నమ్మదగినవాడై సాంకేతికమైన ఒక నకలుగా, అనగా, గుడారముగా ప్రతికృతిచేసిన చేసిన ఏదో మోషే చూపింపబడినాడు (నిర్గమకాండము 25:40; హెబ్రీయులకు 9:8, 11, 23, 24 చూడుము).

పాత పద్ధతి నెరవేరునంత వరకు, మానవులు ఎలా రక్షింపబడవచ్చునో లేదా వారు నీతిమంతులుగా ఎలా తీర్చబడగలరో, తద్వారా పరలోకమందలి పరిశుద్ధ స్థలము లోనికి ఎలా ప్రవేశింపగలరో అనేది అస్పష్టంగా ఉండింది. గుడారము ఇంకను నిలుచుచుండగా పరలోకమునకు మార్గమును ఎవడును కనుగొనలేకపోయాడనే భావాన్ని అనువాదములు ధ్వనిస్తున్నట్టు అర్థమవుతుంది. ఇంత కంటె శ్రేష్ఠమైన అనువాదం ఇలా సూచింపబడింది: "మొదటి గుడారము యింకను ఏదైన కాలపరిమితి కలిగియుండగా."[15] "పరిశుద్ధ స్థలం" ("అతి పరిశుద్ధ స్థలము" అనేది ఈ మాటల భావం) ఉండుట, "మొదటి/వెలుపటి గుడారము" "యింకను నిలుచుచుండగా," పరలోకములో ప్రవేశించడానికి గల మార్గము వెల్లడింపబడలేదని సూచించినదని 8వ వచనం తెలియజెప్పుతున్నది. అనగా, పాత పద్ధతిపై ఆధారపడినవాడు దేవవని సన్నిధి లోనికి ప్రేవశించుటకు గల నిజమైన మర్గామేదో

తెలుసుకొనలేకపోయాడు. ఎవరైనాగాని ఛాయలను పట్టుకొని వ్రేలాడుచుండుట వలన వారి రక్షణ ప్రమాదకరమైన పరిస్థితిలో పడినదయ్యింది.

అతి పరిశుద్ధ స్థలం లోనికి ప్రధాన యాజకుడు మాత్రమే ప్రవేశించగలిగాడనంచటే, పరలోకము లోనికి గల ప్రవేశ మార్గము అప్పుడు అస్పష్టంగా ఉండిందని, ఇదొక అలంకార రూపంలో తెలియజెప్పింది. ఈ అస్పష్టత దేవాలయములోని తెర చినిగిపోవుటతో సాంకేతికంగా తొలగిపోయింది. ధర్మశాస్త్రము ప్రకారం రక్షింపబడినవారు విమోచింపబడుటకు ఎదురుచూస్తూ జీవించుచుండిరి. క్రీస్తు ఈ లోకమునకు వచ్చునంత వరకు మరియు ఆయన కార్యములోని గుఢార్థములను అపొస్తలులు విశదంగా చెప్పునంత వరకు కూడ, క్రీస్తు మరణం ద్వారా ఇదంతా ఎలా సాధింపబడుతుందోననే విషయం ఒక మర్మంగానే మిగిలియింది.

**వచనము 9.** అతి పరిశుద్ధ స్థలము లోనికి చూడలేకపోవుయ (వచనము 8), క్రైస్తవ యుగమునకు ప్రస్తుత “కాలము” లేక “యుగము”నకు ఒక “అలంకారం” లేదా ఒక **చిహ్నమై** యుండింది.[16] మోషే యుగం అంతా సంఘము విషయంలో నెరవేరిన నమూనాలు మరియు ఛాయలతో నిండినదై యుండినది. క్రీస్తు మరణించినప్పుడు దేవాలయములోని తెర చినిగిపోవుట నిజమైన అతి పరిశుద్ధ స్థలం లోనికి వెళ్లడానికి మార్గము తెరువబడిందని సూచించినది (మత్తయి 27:51; మార్కు 15:38; లూకా 23:45 చూడుము). క్రీస్తు తన రక్తమును చిందించి దానిని పరలోకములో అర్పించేంత వరకు కూడ మహిమకు గల మార్గం సంపూర్తిగా వెల్లడిపరచబడలేదనే అంతర్భావమును ఇది సూచించుచున్నది. అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయం చదివినట్లయితే ఒకడు రక్షింపబడుకు గల మార్గమును అపొస్తలులు, రూపకాలంకారములు లేకుండా, ఎంతటి మామూలు మాటల్లో ప్రకటించారో తెలుస్తుంది (అపొస్తలుల కార్యములు 2:36–38). మనము పరలోకములో ప్రవేశించగలుగునట్లు దేవాలయపు తెర చినిగిపోయింది. గనుక ఇప్పుడు పరలోక ప్రవేశ మార్గము పరిపూర్ణంగా స్పష్టం చేయబడింది.

యేసు యొక్క చిరిగిన శరీరం (తెర) మార్గమును తెరచింది (హెబ్రీయులకు 10:19–20). సంఘము, లేక క్రీస్తు శరీరము, క్రీస్తు సిలువ మీద మరనించునంత వరకు ఉనికి లోనికి రాలేదు. ఆయన సంఘము రక్షింపబడినవారి సమూహమై యున్నది – వారు అంతకు మునుపు నశించి యుండిరి కాని ఇప్పుడు వారి ఆత్మలు విమోచింపబడి యున్నవి, యేసు రక్తం చేత ఏర్పాటుచేయబడునంత వరకు వారు ప్రవేశింపలేకపోయారు (అపొస్తలుల కార్యములు 20:28). దేవుడు తన నిజమైన ప్రధాన యాజకుడు, మెస్సీయ, మనలను విమోచించి, మహిమగల తెర లోనికి ప్రవేశించుటను సాధ్యం చేసాడు. “ఇశ్రాయేలు లోని గుడారము, మరియు అటుతరువాత, దేవాలయము, దేవాలయపు తెర చినుగునంత వరకు ఇశ్రాయేలు చరిత్ర కాలములో వస్తు రూపకమైన పాఠముగా నిలిచిపోయింది.”[17]

ధర్మశాస్త్రం ప్రకారం **ఆరాధకుడు మనస్సాక్షి విషయములో**, అనగా పాపము లేనివాడై యున్నాడను దాని అసలైన అవగాహన చొప్పున, **సంపూర్ణ సిద్ధిగలవాడై** యుండలేకపోయాడు. “ఒకని మనస్సాక్షి శుద్ధీకరింఉఉఊడినప్పుడు మాత్రమే వాడు నిరాటంకముగా దేవుని సమీపించడానికిని, ఆయనకు అంగీకారమగు పరిచారము చేయడానికి మరియు ఆరాధనను అర్పించడానికిని స్వేచ్ఛగలవాడై యుంటాడు.”[18] ఇచ్చటి “మనస్సాక్షి” అనే మాట బహుశా

పాపము గూర్చిన మామూలు "ఎరుక" అని అర్థమియ్యవచ్చు, నిజానికి అదొక "గాయపడిన మనస్సాక్షి." "కలతచెందిన మనస్సాక్షి గల పాఠకుడు దాదాపుగా లేఖనములోని ఇతరమైన ఏ పుస్తకము కంటెను హెబ్రీ పత్రికలోనే ఎక్కువ సహాయం కనుగొనడానికి అవకాశములు కలవు."[19] వాస్తవానికి, కలతచెందిన మనస్సాక్షిగల ప్రతి స్త్రీపురుషునికి సహాయంచేయడానికి రచయిత ఆశించినట్టు మనము 9:14నుబట్టి అర్థం చేసుకోవచ్చు. ప్రాయశ్చిత్త దినాన అతడు బల్యర్పణలు అర్పించిన తరువాత వానికి నిర్మలమైన మనస్సాక్షి ఉండిందనే అనుభూతిని యూదుడు కలిగియుండవచ్చు. ఆ దినాన వాని పాపములు తొలగింపబడినవని బహుశా అతడు నమ్మియుండవచ్చు, కాని వాడు యింకను పాపములోనే యుండెను.

**వచనము 10.** ఒకడు బాప్తిస్మమందు క్రీస్తునకు విధేయడగుట ద్వారా, ఈనాడు వాడు నిర్మలమైన మన స్సాక్షి కలిగియుండగలడు (1 పేతురు 3:21). ఇట్టి చర్య ద్వారా, గతంలో మనము చేసిన పాపములు యిక జ్ఞాపకమునకు రావని మనము తెలుసుకొనవచ్చు. దేవుని సమీపించగలగునట్లు అవసరమయ్యే రక్షణకును శుద్ధీకరణమునకును యేసే మార్గమై యున్నాడు (యోహాను 14:6). ధర్మశాస్త్రము మన పాపములకు సంపూర్ణ క్షమాపణను సమకూర్చలేదు లేక సంపాదించలేదు; అది చిహ్నాత్మకంగా లేక ఆచారబద్ధమైన కృతువుగా ఉండిన మన్నింపును మాత్రమే కలిగించినది. అది **శరీరాచారములకు** సంబంధించినదై యుండింది; అది మనలను ఎన్ని విధాలుగా కడిగినా, అవేవియును మన ఆత్మను శుద్ధీకరించలేకపోయాయి.

ఇటువంటి ఒక "ఉపమానముగా" (వచనము 9), లేక "ఛాయగా" (కొలొస్సయులకు 2:13-17) మాత్రమే ఉండినవి, ఇవి దిద్దుబాటు (*diorthōsis*) జరుగుకాలము వరకు విధింపబడి యున్నవి. "దిద్దుబాటు" అని అర్థమిచ్చుచున్న ఈ పదము "అసలు స్థానములో నుంచి పడిపోయిన దానిని యాథాస్థానముగలదానిగా చేయుట" అనే అర్థమీయవచ్చు మరియు "సమలేఖనమును తప్పిన అవయవమును దాని తిన్ననైన యథాపూర్వ స్థానములో అమర్చుట" అని కూడ అర్థమీయవచ్చు.[20] "సమస్తము సరిచేయబడు" సమయమనేది, క్రొత్త నిబంధన సమయం గూర్చి అది పరోక్షంగా తెలియజెప్పుతుంది.[21] ఈ పదము "క్రొత్త క్రమము" అని కూడ అర్థమియ్యవచు (NIV). ఇది ఎక్కువగా యేసు పేర్కొనిన "పునర్జన్మమునకు" సంబంధించిన కాలముగా అగుపిస్తుంది (మత్తయి 19:28). *Palingenesia* అనే భిన్నమైన పదమును యేసు ప్రయోగించినప్పటికిని, దీనికి దగ్గరగా నున్న భావమునే నివేదించియుంటాడు. ఈ రెండవ పదము ఆత్మసంబంధముగా తిరిగి పుట్టుట గూర్చి చెప్పుతుంది, ఇది సకల మానవులకు వర్తిస్తుంది, అయితే "దిద్దుబాటు" అనేది ఎక్కువగా యూదు జీవిత విధానమునకు వర్తిస్తూ, హెబ్రీ పత్రికలో సముచితమైన రీతిలో ప్రయోగింపబడింది. ఇది విషయాలన్నీ "సరి చేయబడు" సమయమై యుండింది; సకల ఆత్మలు దేవుని రాజ్యములో ప్రవేశించునట్లు "సువార్త యుగము" ద్వారములను తెరచునంత వరకు ఇది జరుగలేదు.

## క్రీస్తు మరణము మరియు ప్రాయశ్చిత్తము (9:11-15)

క్రీస్తు మన ప్రధాన యాజకుడుగా వచ్చుట క్రైస్తవ విశ్వాసములోని ఒక ప్రాథమిక సత్యమై యున్నది. పాత నిబంధన ప్రకారమైన ప్రధాన యాజకుడు పరిశుద్ధ స్థలములోనికి

ప్రవేశించినట్లే, యేసు నిజమైన పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించాడు. ఆయన, తండ్రి సముఖమునందు అనగా నిజముగా అతి పరిశుద్ధ స్థలములో కూర్చున్నవాని యొద్ద కూర్చుండి యున్నాడు. నూతన ప్రధాన యాజకుడు మనకున్నందు వలన, పాత ఛాయలేవియును మనకు అవసరం లేవు.

ఈ పాఠ్యభాగము, అనగా 9:11–15, "హెబ్రీ పత్రిక ప్రధాన కేంద్రమని" పిలువబడవచ్చు.[22] దీని బంగారు నూలు, దీని ప్రాధాన్యమైన అంశము, యేసు రక్తమై యున్నది. గనుక మనము దీనిని అధ్యయనము చేస్తూ, "యేసు తన రక్తము ద్వారా మనకు ఏమి అనుగ్రహించాడు?" అని మనలను మనము ప్రశ్నించుకుందాము.

## క్రీస్తు ప్రాయశ్చిత్తము యొక్క ఔన్నత్యము (9:11–14)

**11అయితే క్రీస్తు రాబోవుచున్న మేలులవిషయమై ప్రధానయాజకుడుగా వచ్చి, తానే నిత్యమైన విమోచన సంపాదించి, హస్తకృతము కానిది, అనగా ఈ దృష్టి సంబంధము కానిదియు, మరి ఘనమైనదియు, పరిపూర్ణమైనదియునైన గుడారముద్వారా, 12మేకలయొక్కయు కోడెలయొక్కయు రక్తముతో కాక, తన స్వరక్తముతో ఒక్కసారే పరిశుద్ధస్థలములో ప్రవేశించెను. 13ఏలయనగా మేకలయొక్కయు, ఎడ్లయొక్కయు రక్తమును, మైలపడిన వారిమీద అవుదూడ బూడిదె చల్లుటయు, శరీరశుద్ధి కలుగునట్లు వారిని పరిశుద్ధపరచినయెడల, 14నిత్యుడగు ఆత్మ ద్వారా తన్నుతాను దేవునికి నిర్దోషినిగా అర్పించుకొనిన క్రీస్తుయొక్క రక్తము, నిర్జీవక్రియలను విడిచి జీవము గల దేవుని సేవించుటకు మీ మనస్సాక్షిని ఎంతో యెక్కువగా శుద్ధిచేయును.**

**వచనములు 11, 12.** మొదటిగా, క్రీస్తు బలియాగము మనకు నిత్య విమోచనను సమకూర్చిందని మనము చూస్తున్నాము. ఈ రెండు వచనములు ఒకే వాక్యముగా ఉంటున్నాయి, అయితే ఈ ఒక్క వాక్యములో క్రొత్త ఆలోచనలు మరియు గంభీరమైన అభిప్రాయాలు ఉన్నాయి గనుక మనము దీనిని జాగ్రత్తతో చదువాల్సిన అవసరాన్ని అవి తెలుపుతున్నాయి.

**రాబోవుచున్న మేలులు** అనే పదజాలము అక్షరాలా, "ప్రక్కప్రక్కనే చేరినట్లయియుండుట" (*paraginomai*) అనే అర్థమిస్తుంది. అనేక భాషాంతరీకరణములు "సమకూడినవని" చెప్పుతున్నాయి, ఈ అనువాదం రెండు ఆదిమ చేతిరాత ప్రతుల ఆధారంగా చేయబడినదై యున్నది. "ఇచ్చట ఇదివరకే ఉన్న మంచి విషయాలను" రచయిత ప్రస్తావించుచుండెను.[23] కేవలము భవిష్యత్తుకు సంబంధించిన వాగ్దానముల విషయంలోనే కాదు, కాని దైవికమైన షరతులు నెరవేరుట వలన అదివరకే అనుభవింపబడిన మేళ్లకు క్రీస్తు ప్రధాన యాజకుడై యున్నాడని B. F. Westcott నొక్కివక్కాణించాడు. ఇంకా, "మనుష్యులు తమ స్వాస్థ్యమును స్వాయత్తం చేసికొనకపోయినప్పటికిని, అది అదివరకే సంపాదించుకొనబడిందని" కూడ ఆయన చెప్పాడు.[24] క్రీస్తు తొలి రాకడతో, మేళ్లు సమకూడాయి, లేదా ప్రవేశపెట్టబడ్డాయి. "రాబోవుచున్న మేలులు" అనే పదజాలము "దిద్దుబాటు జరుగుకాలమునకు" (వచనము 10) సమానమై యున్నది, అది దాని మేళ్లన్నిటితో కూడిన క్రైస్తవ యుగమై యున్నది.

**క్రీస్తు ప్రధాన యాజకుడుగా వచ్చెను,** ఈ మాటలు మొదటి ఆగమనమును మించిన

అర్థమీయవచ్చు. ఆయన “అగుపించాడు” లేక “వచ్చాడు,” ఇది కేవలము పుట్టుటకు వ్యతిరేకమైనదై యున్నది, గనుక తద్వారా మనకు ప్రదాన యాజకుడు కావలెనను గొప్ప ఉద్దేశముతో లకము లోనికి ప్రవేశించాడు. “మనకు ప్రధాన యాజకుడు ఒకడున్నందు వలన” (8:1), ఆయన మన కోసం చేకూర్చిన సకలాశీర్వాదములను మనము సహజంగానే అదివరకే కలిగియున్నాము. ధర్మశాస్త్రము మన బాటలో అడ్డుగా ఉంచిన ప్రతిబంధకములను, ధర్మశాస్త్రము ప్రకారం అవసరమై యుండినను పరిపూర్ణతను అసాధ్యం చేసిన వాటిని, ఆయన తొలగించి యూన్నాడు. తన సిలువకు కొట్టుట ద్వారా, ఆయన వాటన్నిటికి తొలగించాడు (కొలొస్సయులకు 2:13–15).

**మరి ఘనమైనది మరియు పరిపూర్ణమైనదియునైన గుడారము ఏది?** పాత నిబ్ధన “ఈ లోక సంబంధమైన పరిశుద్ధ స్థలమును” కలిగియుండింది (వచనము 1), కాని క్రొత్త నిబంధన పరిశుద్ధ స్థలము, పరలోక సంబంధమైనదై యున్నది. ఈ లోక సంబంధమైన గుడారము కేవలము పరలోకమునకు ఒక నమూనాయై యుండింది. అతి పరిశుద్ధ స్థలము పరలోకమునకు ప్రతినిధియైనదిగాను, గుడారములోని పరిశుద్ధ స్థలము ఈ లోకమందు అనగా, సంఘమై యున్న ఆయన ప్రజల్లో దేవుని నివాస స్థలమై యున్నదానిగాను దృష్టించడం ఉత్తమం (ఎఫెసీయులకు 2:19–22; 1 పేతురు 2:5 చూడుము). ఆయన రాజ్యము “ఈ లోక సంబంధమైనది కాదని” యేసు చెప్పాడు (యోహాను 18:36). ఆయన యొక్క ఈ లోక సంబంధమైన ఆలయ స్థానములో **హస్తకృతము కానిదైన** ఆలయముంటున్నది.[25] సర్వోన్నతుడైనవాజు హస్తకృతములైన ఏ ఆలయమైనను నివసింపడనే విషయాన్ని స్తెఫెను మరియు పౌలు నొక్కివక్కాణించారు (అపొస్తలుల కార్యములు 7:47–50; 17:24). ఈ సత్యమును సొలొమోను కూడ ఎరిగి యుండెను (1 రాజులు 8:27). విరిగి నలిగిన హృదయము అత్యంత ప్రాథమికమైనదై, సరైన గునగణములు గలవారిలోను, వారితోను దేవుడు నివసిస్తాడు (యెషయా 57:15; కీర్తనలు 51:16, 17).

ప్రధా యాజకుడు **పరిశుద్ధ స్థలము** లోనికి **రక్తముతో** ప్రవేశింపవలసి యుండింది, గనుక యేసు **తన సొంత రక్తంతో** (పరలోకము) లోనికి **ప్రవేశించాడు** (హెబ్రీయులకు 9:12).[26] జంతువుల లేదా మరొక మానవుని ర్తమును ఆయన అర్పించలేదు. ఆయన తన సొంత రక్తమును అర్పించిన మీదట, ప్రవేశించడానికి మరియు మన కోసం **నిత్యమైన విమోచనను సంపాదించడానికి** అనుమతింపబడ్డాడు. “విమోచన” (*lutrōsis*) అనే పదం, బానిసలుగా మరియు చెరగా కొనిపోబడినవారి విడుదల నిమిత్తం చెల్లింపబడిన క్రయధనమును సూచిస్తుంది. ఆ మూల్యమును చెల్లింపబడుట చేత విడిపింపబడిన అభిప్రాయం అందులో అగుపిస్తుంది (1 పేతురు 1:18–21). మన విడుదల దాని స్వభావంలో నిత్యమైనదై యున్నది ఎందుకనగా దేవుడు “మన పాపములను ఇకము ఎన్నడును జ్ఞాపకము చేసికొనడు” (8:12). మేకల యొక్కయు ఎడ్లయొక్కయు రక్తము పాపమును తొలగించడనేది ఎల్లప్పుడును అసాధ్యమైనదిగానే ఉండింది (10:4 చూడుము).

**వచనము 13.** రెండవదిగా, యేసు రక్తం నిర్మలమైన మనస్సాక్షిని సమకూర్చుతుంది. మరొక పర్యాయం, 13 మరియు 14 వచనాల్లో హెబ్రీ పత్రికలోని “అల్పమైన దాని నుంచి గొప్పదైన దాని వరకు” వంటి అదే నమూనాను పోలిన తర్కమును మనము చూడవచ్చు. అర్పణగా దహించబడిన యెఱ్ఱని **పెయ్య** యొక్క భస్మము కలుపబడిన నీళ్లు

శిష్టాచార సంబంధంగా శరీరమును నిర్మలము చేయగలిగినట్లయితే (సంఖ్యాకాండము 19:1–10 చూడుము), యేసు రక్తం, దేవుని కుమారుడైనవాని రక్తం, నిజముగా యింకెంత ఎక్కువ నిర్మలము చేయాలి? శిష్టాచార సంబంధంగా కడుగుకొనుట వలన అది వారిని ఆత్మసంబంధంగా ఆరోగ్యవంతులను చేయలేదని ఎక్కువగా ఆత్మసంబంధంగా ఆలోచించుచుండిన యూదు ఆరాధికులు అర్థం చేసుకొనియుందురు. ప్రాయశిత్త దినాన అర్పించిన బల్యర్పన, అది తాత్కాలికమైనది మరియు బాహ్య శుద్ధీకరణముగా ఉండినప్పటికిని, దాని మూలాన ఎంతో కొంత మేలు సమకూడింది. బల్యర్పణల వలని ప్రయోజనమేమనగా మలినమైన మనిషి గుడారము నుంచి లేదా ఆలయములో ఆరాధించుట నుంచి వెలివేయబడలేదు; దేవునితో వానికుండిన నిబంధన సంబంధమును వాడు నిర్వహించుకొనగలిగాడు.

ఇటువంటి బల్యర్పణలు పలుమార్లు అర్పింపబడవలసి యుండింది. ఒకడు మలినమైన ప్రతి సారి ఒక జంతువును వధించాల్సిన అవసరం లేకుండింది, ఏలయనగా వారికందించడానికి భస్మము కలుపబడిన నీళ్లను యాజకులు సిద్ధంగా ఉంచుచుండిరి. వారు హిస్సోపు పుడకను ఈ మిశ్రమములో సత్వరమే ముంచి, మలినమైన మనిషి మిగిలిన సంఘ సభ్యులతో కూడ ఆరాధించగలుగునట్లు వాని మీద టల్లగలిగిరి.[27] బల్యర్పణ రక్తము "ప్రోక్షింపబడినది" (*rhantizō*) అని మరొక పర్యాయం 21వ వచనంలో చెప్పబడుతుంది.[28] **శరీర శుద్ధి కలుగునట్లు పరిశుద్ధపరచుట** నైతిక అపవిత్రత కంటె విశేషంగా కృతువు సంబంధమైన మలినమును కడిగివేయడంగా ఉండింది. ఉదాహరణ పాత నిబంధన ప్రకారము, ఒక శవమును ముట్టుకొనినవాడు లేదా ఆ శవముండిన అదే గదిలో ఉండినవాడు శుద్ధిచేయబడ్డాడు. నేడు సహితం, ఏదైన ఒక దినాన ఒకరు మృతిచెందారని సనాతన యూదులకు సూచించడానికిగాను యూదు వైద్యశాలల వెలుపల సూచనలుగల ఫలకములుంటాయి. తద్వారా యూదు మత బోధకులు విషయం తెలుసుకొని, తమ్మునుతాము **మలినము చేసుకొనకుండునట్లు** వైద్యశాల లోనికి ప్రవేశించరు. పాత నిబంధన ప్రకారమైన "శిష్టాచార శుద్ధీకరణములు" "మీ మనస్సాక్షిని శుద్ధిచేయలేకపోయినవి" (వచనము 14).

**వచనము 14.** ఈ వచనంలో మూడు సత్యాలున్నాయి. మొదటిది, యేసు **తన్నుతాను అర్పించుకున్నాడు.** రెండవది, ఆయన **కళంకములేనివాడై యుండినందు వలన** ఆయన నిర్దోషిగా అర్పించుకున్నాడు. మూడవది, ఆయన తన అర్పణను **నిత్యుడగు ఆత్మ ద్వారా** అర్పించాడు. గ్రీకు పదజాలములో ఉపపదము లేదు, గనుర "నిత్యుడగు ఆత్మ" "eternal spirit" గూర్చి చెప్పుకొనునప్పుడు, ఆంగ్లములో, "ది" "the" అనేది అవసరం లేదు. ఏది ఏమైనా, ఇంచుమించుగా అనువాదములన్నీ కూడ ఈ ప్రస్తావన "పరిశుద్ధ ఆత్మ" లేదా "క్రీస్తు యొక్క నిత్యాత్మ" గూర్చినదని పరిగణిస్తున్నాయి కాబట్టి ఆంగ్లములో "ది" ("the") అనే పదమును చేర్చినట్లయితే ఆత్మ ("spirit") అని అర్థమిచ్చు పదమును పెద్ద "ఎస్"తో ("S") వ్రాయవలసి యుంటుంది. ఆయన సిలువ మరణంలో పరిశుద్ధాత్మ యేసుకు సహాయం చేసాడని ఈ ప్రకటన ఆధారంగా స్వాధికారంతో చెప్పుకొనడం సముచితము కాదు. ఇదే నిజమైనయ్యియితే, యేసు సిలువ మీద ఉన్నప్పుడు తండ్రి చేత విడిచిపెట్టబడినాడనేది సామాన్యమైన సంగతిగా అగుపిస్తుంది (మత్తయి 27:46).

నిశ్చయంగా, క్రీస్తు ఈ లోకంలో చేసిన సమస్తము పరిశుద్ధాత్మ చిత్తప్రకారమైనదై యుండింది, ఇచ్చటి అర్థం ఇదే.

ఈ పదజాలము పరిశుద్ధాత్మ పరిధిలో క్రీస్తు యొక్క సొంత దైవికమైన స్వభావమును గూర్చినదై యున్నదని అంగీకరించడం ఉత్తమమైన అవగాహన అవుతుంది.[29] యేసు శరీర రీత్యా గర్భము దాల్చబడి జన్మించుట పరిశుద్ధాత్మ చేత సార్థకం చేయబడింది (లూకా 1:35), మరియు ఆయన "దేవుని ఆత్మ వలన" దయ్యములను వెళ్లగొట్టుచుండెనని యేసు సెలవిచ్చాడు (మత్తయి 12:28). ఆయన బలియాగము శరీర సంబంధమైనది, కాని అవశ్యముగా ఆత్మసంబంధమైనదనే మరొక అర్థం కూడా సాధ్యమే.[30] ఈ వచనము యెషయా 42:1ని పరోక్షంగా ప్రస్తావించుచుండవచ్చు: "అతనియందు నా **ఆత్మ**ను ఉంచియున్నాను."[31] ఆయన ఏమి చేయుచుండెనో ఎరిగియుండియే, యేసు క్రీస్తు తనను తాను బల్యర్పన గావించుకున్నాడనేది అసలు విషయమై యున్నది, ఏ జంతువైనను ఈ పని ఎప్పుడైనను చేయజాలదు. ఆయన తన్నుతానే అర్పించుకున్నాడు. "ఇతరమైన ఏ బాధితుడైనను మరియు నిశ్చయంగా ఏ ప్రధాన యాజకుడైనను ఈ పని చేయలేదు. ఆయన తన్నుతాను స్వచ్ఛందంగా అర్పించుకున్నాడు మరియు ఆ కార్యము పూర్వసంకల్పితమైనదై యుండింది."[32] వాటి శరీరములను అవి తమ్మునుతాము బల్యర్పణ గావించుకోడానికి జంతువులకు వాటి సొంత "ఆత్మ" లేదు, కాని యేసుకు సొంత ఆత్మ ఉండింది. ఆయన సిలువకు ఇష్టపూర్వకంగా వెళ్లాడు.

ఆయన "నిర్దోషి"యై యుండెను, అనగా ఆయన ఆత్మను మలినముచేయు మచ్చ ఏదియు ఆయనలో లేదు. "నిర్దోషి" అని అర్థమిచ్చు పదము, *amōmos*, "కళంకము లేని" జంతువును సూచిస్తూ LXXలో వాడబడిన అదే పదమై యున్నది (లేవీయకాండము 1:3, 10; 1 పేతురు 1:19 చూడుము). **మనస్సాక్షిని శుద్ధిచేయుట,** ఆత్మను దోషభావము నుంచి శుద్ధిచేయుటయై యుండింది. ఈ కార్యమును క్రీస్తు రక్తం నేడు సహితం చేయుచునే యున్నది (1 యోహాను 1:7).[33]

"యేసు రక్తం" అనే పదజాలము 10:19–20లో వాడబడినప్పటికిని, **క్రీస్తు యొక్క రక్తము** అనే పదజాలం హెబ్రీ పత్రికలో ఇచ్చట మాత్రమే ఉపయోగింపబడింది. ఒకని దోషము తొలగింపబడినప్పుడు మరియు అతడు క్షమింపబడినాడని వాడు గ్రహించినప్పుడు, ఎట్టకేలకు మరణించిన తరువాత దేవుని ఎదుర్కొనలేనేమో అనే భయం వానికుండదు. అమాయకులు ఏ విషయంలో భయపడాలి? దేవుని యెదుట వాడు నిర్దోషియే అనే విశ్వాసం చేత జాగరూకుడై యున్నవాడు వానిని వెన్నంటి యుండే సమస్త ఆపదల్లోను ప్రశాతంగాను నెమ్మదితోను ఉండగలడు.

నిబంధనకు వెలుపల ఉండు ఒకని పనులన్నియును, క్రొత్త నిబంధన ద్వారా వాడు సంపాదించుకొను దేవునితో గల సంబంధం సహితం, **నిర్జీవ క్రియలే** అవుతాయి (6:1పై గల చర్చను చూడుము). క్రీస్తునందు మనకున్నదని ఆరోపింపబడు నీతితో పోల్చినప్పుడు ఈ క్రియలకు విలువలేదు. ఈ "నిర్జీవము" ఏర్పడుటకు నానా విధములైన కారణములియ్యబడినవి. (1) పాపములో ఉన్నవాడు దేవుని యెడల మృతమైనవాడే ఎందుకనగా క్రీస్తునకు వెలుపల ఉండి, వాడు నశించిపోయాడు. ఇటువంటి వాడు దేవునికి అంగీకారమైన "జీవముగల" క్రియలు చేయజాలడు. (2) క్రైస్తవేతరుని క్రియలు

"సజీవమైన పంట" పండించవు, కాని వాని అంతము మరణమే. (3) క్రియలు కేవలము తీర్పునకును నిత్య మరణమునకును దారితీయును.[34] "నిర్జీవ క్రియలు," పాత నిబంధన ప్రకారము చేయబడిన జీవమును కలుగజేయలేని క్రియలను సూచించుచున్నవి. 6:1లో ఇదే వ్యక్తీకరణము కనబడుతుంది, అందులో "నిర్జీవము" (*nekros*) మరియు "క్రియలు" (*ergon*) అనే రెండు సామాన్య పదములున్నవి.

నిర్జీవ క్రియలు ఒకసారి తొలగింపబడిన మీదట, ఒకడు **జీవము గల దేవుని సేవించవచ్చు**. నిర్జీవ క్రియలు తొలగింపబడకుండా ఒకడు సరైన విధానంలో దేవుని ఆరాధించజాలడు లేదా ఆయనను సేవించజాలడనే భావాన్ని రాబట్టవచ్చు. "సేవించుట" అనే అర్థమిచ్చు గ్రీకు పదము *latreuō*, "ఎల్లప్పుడు, '*మతసంబంధమైన* విధులను నిర్వహించుట' అనే అర్థమిస్తుంది"[35] ఈ విధుల్లో "ఆరాధనా చర్య" ఉండవచ్చు, ఉండకపోవచ్చు.

## త్యాగపూరితమైన మరణము మరియు నిత్య స్వాస్థ్యము (9:15)

**15ఈ హేతువు చేత మొదటి నిబంధన కాలము జరిగిన అపరాధముల నుండి విమోచనము కలుగుటకై ఆయన మరణము పొందినందున, పిలువబడినవారు నిత్యమైన స్వాస్థ్యమును గుర్చిన వాగ్దానమును పొందు నిమిత్తము ఆయన క్రొత్త నిబంధనకు మధ్యవర్తియై యున్నాడు.**

**వచనము 15.** మూడవది, ఆయన రక్తముతో, యేసు మనకు **ఒక క్రొత్త నిబంధన** నిచ్చాడు. యేసు క్రొత్త నిబంధనకు **మధ్యవర్తియై యున్నాడనే** విషయాన్ని మనము ఇదివరకే చూసాము (8:6), కాని ఆయన వహించుచున్న ఈ పాత్రకు ఆధారం ఆయన యొక్క త్యాగపూరితమైన **మరణమే** అని ఇప్పుడు తెలుసుకుంటున్నాము. మనము, మన యెదుట నున్న ఎంతో మంది, విశ్వసనీయంగా పశ్చాత్తాపపడి **మొదటి నిబంధన క్రింద** మరణించినవారికి ఏంజరిగిందో తెలుసుకోడానికరి జిజ్ఞాసగలవారమై యుంటిమి. మోషే మరియు ఏలీయా మహిమ ప్రదేశంలోనికి వెళ్లారనియు, ధనవంతుడైన ఒకడు నరక యాతనకు వెళ్లాడనియు మనము తెలుసుకుంటున్నాము (లూకా 9:28–36; 16:23–26). విశ్వసనీయులై యుండినవారు వారి విశ్వాసము మరియు విధేయతనుబట్టి నీతిమంతులుగా తీర్చబడరి, మనము సహితం అలాగే తీర్చబడుదుము (రోమీయులకు 4:3; ఆదికాండము 15:6 నుంచి; యాకోబు 2:21–23). *ఎలా* అనే ప్రశ్నకు సంబంధించిన సమాధానం ఈ వాక్యభాగములో ఉన్నది: వారి మరియు మన పాపములకు కూడ **విమోచనము కలుగుటకై** యేసు మరణించాడు. వారు, మన వలెనే, ధర్మశాస్త్రమును ఉల్లంఘించు వారందరికి విరోధంగా ధర్మశాస్త్రము ఆరోపించు దోషభావము మరియు దండన నుంచి విమోచింపబడ్డారు. సకల కాలములయందు విధేయులైన విశ్వాసులందరికిని సిలువ, రక్షనను సమకూర్చుతుంది. మనము పరలోక రాజ్యములో, పాత నిబంధన ప్రకారము దేవుని వెంబడించినవారి ప్రక్క ప్రక్కనే – వారితో కూడ, ఉదాహరణ "అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబు"తో కూడ – ఆసీనులమవుదుమని యేసు సెలవిచ్చాడు (మత్తయి 8:10, 11). మన పాపముల కొరకును, మరియు ఇదివరకటి తరములవారి పాపముల కొరకును యేసు తన రక్తమును చిందించాడనే సత్యం మత్తయి 26:28లోను, 1 కొరింథీయులకు

11:25లోను స్పష్టంగా వివరింపబడి యున్నది.

ఒక విధంగా, దేవుడు కొంత రకాలము వరకు పాత నిబంధన ప్రకారమై విశ్వాసుల పాపములను చూచీచూడనట్టున్నాడు (రోమీయులకు 3:25, 26). ఏది ఏమైనా, పరలోక సంబంధమైన వారి సౌధం చివరకు క్రీస్తు మరణం ద్వారా పదిలపరచబడింది. ఆ మరణ, క్రీస్తు తన రక్తమును స్వచ్ఛందంగా చిందించిన ఆ మరణం, "నిబంధనకు" ముద్ర వేసింది (మత్తయి 26:28). మరణమునకును మరియు నిబంధనకును గల సంబంధం ఆది కాలములను గుర్తుచేస్తుంది. ఇది మనకు క్రొత్త నిబంధనయై యుండింది, కాని దేవుని కాదు.[36] అబ్రాహామునకియ్యబడిన వాగ్దానాన్ని - క్రీస్తు నందు - ఆయన పొందాడు మరియు మనము కూడ పొందాము.

"ఒడంబడిక" (*diathēkē*), లేక "నిబంధన" అని అర్థమిచ్చు పదము, నిర్వచింపబడాలి. హెబ్రీ పత్రికలో ఇదొక ప్రధాన పదమై యున్నది, గ్రీకులో పదిహేడు పర్యాయాలు అగుపిస్తుంది. రచయిత మనస్సులో దేవుడు సీనాయి పర్వతముపై ఇచ్చిన నిబంధన యుంటున్నది (8:8-12; నిర్గమకాండము 24:6-8). "ఈ పదమే *diathemi* నుంచి పుట్టిన పదమై యున్నది, *dia* యొక్క మూల అర్థం 'రెండు' అయియున్నది, మరియు *tithemi* యొక్క మూల అర్థం 'ఉంచుట' అయియున్నది, గనుక ఇప్పుడు ఈ పదము యొక్క పూర్తి అర్థం అక్షరాలా, 'రెండింటి మధ్య ఉంచుట' అవుతుంది."[37] The LXX అనువాదకులు లేఖనములయందంతటను, ఆదికాండము 6:18తో మొదలుపెట్టి, హెబ్రీ పదము *b^erith* విషయంలో *diathēkē*ను ప్రయోగించారు. ఈ పదము సర్వసాధారణంగా ఇరు పక్షముల మధ్య కుదుర్చుకొనబడే ఒక ఒప్పందమనే అర్థమిచ్చింది. ఇటువంటి ఒప్పందం తరచుగా బల్యర్పణ చేయబడిన జంతువు రక్తముతో ముద్రింపబడింది.

మామూలుగా, ఒప్పందం సమయంలో ఒక "మధ్యవర్తి" (*mesites*), "మధ్యవర్తిత్వం వహించువాడు," అవసరమవుతాడు. యేసు ఒక్కడే మన "మధ్యవర్తియై" యున్నందు వలన (1 తిమోతి 2:5) ఈ పదము ఆయనకు సరిగ్గా సరిపోతుంది.[38] ఈ హేతువునుబట్టియే ప్రేరేపింపబడిన రచయిత *diathēkē* అనే పదాని ప్రయోగించాడు. హెబ్రీయులకు 9:15-17 ఒకని చివరి "ఇష్టానిష్టము మరియు ఒప్పందమును" గూర్చిన ఒక భావమును మనముందుంచుచున్నది. ఈ పదము హెబ్రీ పత్రిక యందంతటను "నిబంధన" అని అనువదింపబడవలెనని కొందరు విన్నవించుకుంటున్నారు; కాని ఇతరులు రెండు పదములను ప్రయోగిస్తున్నారు: NEBలో "ఒక క్రొత్త నిబంధన, లేక ఒడంబడిక" అని అనువదింపబడి యున్నది, ఇది అక్షరార్థమైయున్నదని అంతగా చెప్పుకొనలేము. క్రొత్త నిబంధన ఈ పదమును ప్రయోగించడం, "ఒకడు తన చిత్తమును ప్రకటించుట గూర్చినదై యున్నది, ఒక గుత్తేదారుతో కుదుర్చుకొనబడిన ఒప్పందం వలె, అది ఇరు పక్షముల మధ్య చేసుకొనబడన ఒప్పందం యొక్క ఫలితం కాదు."[39] వీలునామా రాసేవాడు వారసులు అనుసరించాల్సిన నియమాలను సూత్రీకరిస్తాడేది సంబంధిత అభిప్రాయమై యున్నది. మరొక చోట ఉన్న దాని అర్థంతో నిమిత్తం లేకుండా, 9:16, 17లోని "నిబంధన" అనేది అనివార్యంగా అంగీకరింపబడవలెను. నియమములను రచించేవాడు మరియు వాటిని ఇచ్చేవాడును యేసే అయియున్నప్పటికిని, ఆయన మన పక్షమున విజ్ఞాపనము చేయువాడును అయియున్నాడు (హెబ్రీయులకు 7:25). ఈ సందర్భంలో, నిబంధన

మరియు ఒప్పందము గూర్చినవి, ఈ రెండు అవగాహనలు ఉన్నట్టు అగుపిస్తున్నది. "క్రొత్త నిబంధనను సుస్థాపితం చేయడానికి యేసు మరణం అవసరమయిన విషయాన్ని సోదాహరణంగా చిత్రీకరించుచునట్లు, రచయిత *diathēkē* గూర్చిన 'నిబంధన' మరియు 'ఇష్టానిష్టము' అనే రెండు అవగాహనలపై శబ్దచమత్కారము ప్రయోగిస్తున్నాడనేది" అత్యంత సముచితమైన దృష్టికోనమై యుంటుంది.[40]

సువార్త ప్రకటింపబడుట ద్వారా ఇవ్వబడిన పిలుపునకు ప్రతిస్పందించినవారు, **పిలువబడినవారు** అయియున్నారు, పిలువబడినవారు అయియున్నారు (2 థెస్సలొనికయులకు 2:14). ఈ రోజులో ప్రభువు చేత గాని లేదా పరిశుద్ధాత్మ గాని ఎవరును ప్రత్యక్షంగా లేదా వ్యక్తిగతంగా పిలువబడటం లేదు. పౌలు వ్యక్తిగతంగా పిలువబడ్డాడు, కాని ఒక అపొస్తలుడై యుండుటకు ఆయనను అర్హునిగా చేయడానికి అగి ఉద్దేశింపబడింది, కేవలము ఆయన ప్రభువు యెదుట తన విధేయతను ప్రదర్శించునట్లు చేయడానికి కాదు. 21వ శతాబ్దంలో కూడ అపొస్తలులుండవలెనని దేవుడు కోరుచున్నట్లయితే, ఆయన వారిని సూటిగా పిలువగలడు; కాని ఆయన ఆలా చేస్తే సంఘము "అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాది" మీద కట్టబడదు (ఎఫెసీయులకు 2:20). ఈ రోజుల్లో దేవుని "పిలుపు" ఇదివరకు వలె దేవుని నుంచే సూటిగా వస్తుందని ఆశించువారి ప్రయాసం, వృథాయే.

సువార్త పిలుపునకు విధేయులయ్యేవారు **నిత్యమైన స్వాస్థ్యమును పొందుదురు.** హెబ్రీ పత్రికలో "స్వాస్థ్యమపు" అనేది ఒక సాధారణ భావమై యున్నది.[41] *Klēronomia* అనేది సంబంధిత గ్రీకు పదమై యున్నది మరియు ఈ పదము తరచుగా పౌలు రచనలలో అగుపిస్తుంది.[42] క్రీస్తునందు మనవైయున్న నిత్యమైన ధన్యత ఏదైనను అది ఈ పదములో ఇమిడి యున్నది. ఆయన సమస్తమునకును వారసుడై యున్నాడు (1:2), మరియు రోమీయులకు 8:17లోని "తోడి వారసులము" అనే పదజాలములో అంతర్నిహితమై యున్నటుగా, మనము ఆయనలో దేవుని సమాన వారసులమయ్యాము. యూదు (హెబ్రీయ) క్రైస్తవులకైతే, ఇది అబ్రాహామునకు ఇవ్వబడిన వాగ్దానము యొక్క ప్రధాన నెరవేర్పై యున్నది (హెబ్రీయులకు 6:11, 12, 15, 17, 18). ఈ ఆలోచన గలతీయులకు 3:6–9, 17, 18, 26–29లో ఉన్నట్టి ఆలోచన వంటిదై యున్నది. దీనిలో, "దేవుడు అబ్రాహామునకిచ్చిన వాగ్దానముతో మొదలైన విమోచనా ప్రణాళిక గూర్చిన నిండు ఆస్కారము" కలిసి యున్నది.[43]

అలాగైతే, యేసు క్రీస్తు తన రక్తము ద్వారా ఏమి తెచ్చాడు? ఆయన మనకు నిత్యమైన విమోచనను, నిర్మలమైన మనస్సాక్షిని, మరియు ఒక క్రొత్త నిబంధన నిచ్చాడు. గనుక మనము ఈ గొప్ప రక్షణలో సంతోషిస్తూ ఆనందంగా ఉందాము.

### మరణ శాసన సంబంధమైన నూతన నిబంధనను రాసి ఉంచిన క్రీసు (9:16–22)

ఈ వాక్యభాగము ద్వారా దైవికమైన నాలుగు అవసరతలు మన ముందుంచబడుతున్నాయి. "అవశ్యము" అని అనువదింపబడిన గ్రీకు పదము ఈ తొమ్మిది వచనాల్లో రెండు పర్యాయములు ప్రయోగింపబడింది (వచనము 16, 23). కొన్ని సంవత్సరాల క్రితం, ఒక బోధకుడు "దేవుడు చేయలేనిది" అనే శీర్షికన ఒక ప్రసంగాన్ని సిద్ధంచేసుతున్నాడు. ఆయన చెప్పిన ఒక విషయమేమనగా, "యేసు రక్తం ద్వారా తప్ప దేవుడు మనలను రక్షించలేదు." హెబ్రీ పత్రికలోని ఈ వాక్యభాగంలో చర్చింపబడిన

విషయాన్ని ఆయన పరోక్షంగా సూచించాడు. క్రొత్త నిబంధన, లేక ఒడంబడిక సార్థకం కావాలంటే, కొన్ని షరతులు తీర్చబడవలెను.

### ఒక నిబంధన బలముగలదైనప్పుడు (9:16, 17)

**[16]మరణశాసనమెక్కడ ఉండునో, అక్కడ మరనశాసనము వ్రాసినవాని మరనము ఆవశ్యము, [17]ఆ శాసనమును వ్రాసినవాడు మరణము పొందితేనే అది చెల్లును, అది వ్రాసినవాడు జీవించుచుండగా అది ఎప్పుడైనను చెల్లునా?**

**వచనములు 16, 17.** మొదటిదిగా, "మరణ శాసనము వ్రాసినవాని" (KJV), వీలునామా వ్రాసిన వాని లేక *diathēkē* **నిబంధన** చేసినవాని **మరణము యొక్క ఆవశ్యకతను** మనము చూస్తున్నాము. వీలునామా రాసినవాడు మరణించినప్పుడు మాత్రమే అది చెల్లుతుందనే విషయాన్ని లోకం గుర్తిస్తుంది. ఈ మరణశాసనం సార్థకమవాలంటే, దీనిని రాసినవాడు మరణించాడని చెప్పడానికి రుజువు అవసరమవుతుంది; "అవశ్యము" (*anagkē*) అనే పదం ప్రయోగింపబడింది. ఈ పదము "మోసికొని పోవుటకు" అనే అర్థమిచ్చు *pherō* అనే పదముతో జోడింపబడినప్పుడు, రుజువు చూపింపబడుతున్న విషయంగా, అది "కలుగజేయుట" అనే అర్థము నిస్తుంది.[44] మరణశాసనమును రాసినవాని మరణమును రుజువు చేయాల్సిన అవసరమునకు సంబంధించిన ప్రాచీన దస్తావేజులను ఇప్పటికీ మిగిలియున్న పురాతన పత్రాలు సమకూర్చుచున్నవి.

యేసు క్రీస్తు యొక్క క్రొత్త నిబంధన, లేక ఒడంబడిక, దాని వ్యవస్థాపకుని, అనగా యేసు యొక్క మరణానంతరము అమలులోనికి వచ్చింది. ఆయన తన సంఘమును కట్టుననియు (మత్తయి 16:18), తన నిబంధనను అమలుచేయుననియు వాగ్దానము చేసియున్నాడు. ఆయన మరణమునకు ఫలితంగా రెండు వాగ్దానములు నెరవేరాయి (మత్తయి 26:28 చూడుము). వారి మెస్సీయ మరణము యొక్క ఆవశ్యకతను జీర్ణించుకోడానికి హెబ్రీయులు కష్టపడ్డారు, గనుక వారు ఈ "వెఱ్ఱితనమును" (1 కొరింథీయులకు 1:22, 23) ఓడించగలుగునట్లు వారికి సహాయము చేయునిమిత్తము ఈ సాదృశ్యము తెలియజెప్పబడి యుండవచ్చు.

పాత నిబంధన నెరవేరిందనే వాస్తవాన్ని క్రీస్తు యొక్క నిబంధన స్వభావము యొక్క ఉద్ఘాటన మరొక పర్యాయం నొక్కి పలుకుతుంది. మనము పాతదైన మోషే నిబంధనను అనుసరించుచట కంటె, దానికి బదులుగా మనము లోబడటానికి మనకిప్పుడు విశేషంగా ఒక క్రొత్త నిబ్ధన ఉన్నది. యేసు పస్కా పండుగా సమయంలో మరనించాడు; ఏడు వారముల తదనంతరం, పెంతెకొస్తు దినాన, సంఘము మొదలయ్యింది. యేసు తన బలియాగమును సంపూర్తి చేయక మునుపు ఏ వ్యవస్థయైనను సంపూర్ణ రక్షణను ఇవ్వలేకపోయింది. అనగా, ఆయన మరణమునకు మునుపు సంఘమనేది లేదు. ఏది ఏమైనా, ఆయన రక్తం, శరీరం ద్వారా, ఇప్పుడు సంఘము (ఎఫెసీయులకు 1:22, 23; 5:23–25) తన కలిగియున్నది. సంఘములోని సభ్యులు రక్షింపబడినవారై యున్నారు.

హెబ్రీ పత్రిక రచియిత "నిత్యమైన స్వాస్థ్యము" గూర్చి మాటలాడుచున్నాడు (వచనము 15). స్వాస్థ్యమనేది మామూలుగా మరణశాసనం లేకుండా పొందబడని

బహుమానమై యున్నది. యేసు మరణశాసనం ప్రకారమైన నియమములను అనుసరించకుండా రక్షింపబడవలెనని ఆశించువారెవరైనను ఆయన నిబంధనకు వెలుపల నున్న విధానంలో రక్షనను పొందడానికి ప్రయత్నిస్తున్నారని అర్థమిస్తుంది. సిలువ మీద దొంగ యేసు చేత ఆయన మరణించక మునుపు రక్షింపబడ్డాడు. క్రీస్తు సజీవుడై యుండినందు వలన, ఆయన ఆ దొంగకు ఒక ప్రత్యేకమైన రక్షణను సమకూర్చాడు. యేసు యొక్క మరణశాసనమునకును ఆయన నిబంధనకును లోబడటం ద్వారా ఆ దొంగ రక్షింపబడలేదు. ఈ నియమమును స్పష్టంగా అర్థంచేసుకోవలసిన అవసరమున్నది; ఆ దొంగ తెలిసికొనగోరు నేటి ప్రజల రక్షణ ప్రణాళికను క్రొత్త నిబంధన స్పష్టంగా మనముందుంచుచున్నది.

సిలువ మీద ఆయన మరణించక ముందు, యేసు నూతన జన్మమునకు సంబంధించిన ఒక అలంకారమును ఉపయోగించాడు; కాని ఆయన మరణానంతరము క్రీస్తునంగీకరించని పాపులకు సువార్త ప్రకటించినప్పుడు, ఏ అపొస్తలిక అధికార ప్రతినిధియైనను ఆ పదమును ప్రయోగించలేదు. ప్రభువు మరణానంతరకు, ప్రభువు యొక్క మరణశాసనంలోని క్షమాపణా షరతుల వివరాలను రూపరాలంకార భాషను ప్రయోగించకుండా, మామూలు మాటల్లో తెలియదెప్పడం అవసరమయ్యింది (మత్తయి 28:18–20; మార్కు 16:15, 16; లూకా 24:46, 47).

యేసు మన రక్షకుడు, గనుక మనము ఆయన మరణ శాసనమును బోధించాల్సినవారమై యున్నాము. మనము చేయగలిగినదెల్లా, ఈ నూతన నియంధన నియమములను బోధించడం మరియు ప్రజలు వాటికి లోబడవలెనని వారిని విన్నవించుకొనడం. ఈ “అధికారపూర్వకమైన మరణశాసనము” యెదుట ప్రదర్శింపబడవలసిన విధేయతకు వేరుగా, రక్షణ సంబంధమైన హామీ మనము ఇవ్వజాలము.[45]

క్రీస్తు, మన మరణశాసనాన్ని రాసి ఉంచినవాని చిత్తమేమై యున్నది? మార్తు 16:15, 16లో, “నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును” అనేది గాక ఆయన భావం ఇతరమైనది ఏమైయుంటుంది? ఆయన రాసిన మరనశాసనం అదే! అయితే ఒకడు సువార్తకు లోబడటానికి నిరాకరించినట్లయితే? ఇదే ప్రశ్న 1 పేతురు 4:16, 17లో అడుగబడింది, మరియు సంబంధిత సమాధానం 2 థెస్సలొనీకయులకు 1:6–10లో ఇవ్వబడింది: నిత్య నాశనమే దాని పర్యవసానము. కేవలము ఒకడు రక్షింపబడాలంటే విశ్వాసం మాత్రమే అవసరమైయున్న అంశమని మనము బోధించాలని క్రీస్తు చిత్తము మనలను అనుమతించదు. బాప్తిస్మమియ్యబడని శిష్యుని గూర్చి క్రొత్త నిబంధనలో ఏమియు లేదని చూపించడంలో F. F. Bruce సరైనవాడై యుండెను.[46]

**పాత నిబంధన సంబ్ధమైన రక్తము (9:18–20)**

**[18]ఇందుచేత మొదటి నిబంధనకూడ రక్తములేకుండ ప్రతిష్ఠింపబడలేదు. [19–20]ధర్మశాస్త్ర ప్రకారము మోషే ప్రతి యాజ్ఞను ప్రజలతో చెప్పినతరువాత, ఆయన నీళ్లతోను, రక్తవర్ణముగల గొఱ్ఱబొచ్చుతోను, హిస్సోపుతోను, కోడెలయొక్కయు మేకలయొక్కయు రక్తము తీసికొని–దేవుడు మీ కొరకు విధించిన నిబంధన రక్తమిదే అని చెప్పుచు, గ్రంథముమీదను ప్రజల మీదను ప్రోక్షించెను.**

**వచనములు 18, 19.** పాత నిబంధనను ఆమోదించడానికి రక్తము వాడబడిందనేది పేర్కొనబడిన మరొక ఆవశ్యమై యున్నది: **ఇందుచేత మొదటి నిబంధన కూడ రక్తము లేకుండ ప్రతిష్ఠింపబడలేదు** (వచనము 18).

రక్తముతో "ప్రతిష్ఠింపబడినది," "మొదటి నిబంధన" ఏమై యుండింది?[47] అది **మోషే** నిబంధన అని స్పష్టమవుతుంది. ఈ నిజము నిజమని నిర్గమకాండము 24:1-8 నిరూపిస్తుంది. బల్యర్పణల నుంచి మోషే సగము **రక్తమును** తీసికొని "పళెములలో పోసి ఆ రక్తమును ఆయన సీనాయి పర్వతముపై నిర్మించిన బలిపీటము మీద ప్రోక్షించెను."[48] యేసు, ఆలోచనకు సామరస్యంగా, ఆయన రక్తము క్రొత్త నిబంధనను ప్రతిష్ఠించుచుండినదని నొక్కివక్కాణించాడు (మత్తయి 26:28).

విశ్వాసులైన తన శిష్యులు వారమునకొక పర్యాయం ప్రభు రాత్రి భోజన సంస్కారమును ఆచరించుట ద్వారా వారు ఆయన మరణమును జ్ఞాపకం చేసికొనునపుడెల్లా, యేసు సిలువ మీద చిందించిన రక్తము స్మరణకు తెచ్చుకొనబడుతుంది (1 కొరింథీయులకు 11:23-29).[49] ఈ సందర్భంలో మన పాపముల కొరకు చెల్లింపబడిన మూల్యమును, క్రొత్త నిబంధనను సమకూర్చిన ఆ రక్తమును మనము ఒకసారి స్మరణకు తెచ్చుకుంటాము; మరియు ఒకానొక దినాన ఈ నిబంధనను ప్రతిష్ఠించినవానిని చూడాలని మనము ఎదురు చూస్తాము.

**వచనములు 19-20. నిబంధన రక్తము** (వచనము 20) అనేది నిర్గమకాండము 24:3-8లో నుంచి అరువు తెచ్చుకొనబడిన ఒక పదజాలమై యున్నది. పళ్లెము లోనికి తీసుకొనబడిన రక్తం **గ్రంథము మీద ప్రోక్షింపబడుట** గూర్చి నిర్గమ కాండములో పేర్కొనబడలేదు (వచనము 19-20), కాని ఇది ఆ రోజుల్లో ప్రబలియుండిన ఒక సామాన్య వాడుకయై యుండింది. పరిశుద్ధ బైబిలులోని ప్రతి పుట రూపకాలంకారంగా రక్తము చేత ప్రోక్షింపబడిందని మనము భావించవచ్చు. సిలువ కథ గూర్చిన అంతర్భావం పాత నిబంధనలో అనేక చోట్ల అగుపించవచ్చు. అట్టి పాపమును ఇతరులు చేయకుండునట్లును, చేసి శిక్షను అనుభవించకుండునట్లును వారికి అదొక హెచ్చరికయై యుంటుందని మాత్రమే పరిగణించినట్లయితే, పాపము విషయంలోని ప్రతి శిక్ష వెనుక కనికరము కనబడుతుంది (ఉదాహరణ లేవీయకాండము 10:1-11). **నీళ్లు, రక్తవర్ణముగల గొఱ్ఱెబొచ్చు, మరియు హిస్సోపు** (వచనము 19) నిర్గమ కాండములో పేర్కొనబడి యున్నవి. ఈ వైవిధ్యములకు గల మూలమేమిటో మనకు తెలియదు; హెబ్రీ పత్రిక రచయిత మనకిప్పుడు అందుబాటులో లేని మూలము నుంచి దీనిని తీసికొని యుండవచ్చు.[50] బైబిలు సంబంధమైన ప్రతి రచయిత, పరిశుద్ధాత్మ ప్రేరేపణ ప్రకారం, అతని ఉద్దేశములకు ఉపయుక్తమైన దానిని ఎన్నుకున్నాడు.

ప్రోక్షింపబడవలసి యుండిన రక్తమును పట్టి యుంచడానికి సామాన్యంగా గొఱ్ఱెబొచ్చు వాడబడింది. మోషే వాంగ్మూలము 19-20 వచనములలో ప్రస్తావింపబడినది ఎక్కువగా మత్తయి 26:28లో గల యేసు వాంగ్మూలము వలెనే యున్నది. హెబ్రీ పత్రికలో పేర్కొనబడిన ఇవే వస్తువులు, ప్రతిష్టింపబడుట గూర్చి జోసీఫస్ వ్రాసిన వాటిలో ఆయన చేత నిర్దిష్టంగా పేర్కొనబడినవనేది గమనార్హమైన విషయమై యున్నది.[51]

**రక్తము లేకుండా పాపక్షమాపణ లేదు (9:21, 22)**

**[21]అదే విధముగా గుడారముల మీదను సేవాపాత్రలన్నిటి మీదను ఆ రక్తమును ప్రోక్షించెను. [22]మరియు ధర్మశాస్త్రప్రకారము, సమస్త వస్తువులును రక్తము చేత శుద్ధిచేయబడుననియు, రక్తము చిందింపకుండ పాపక్షమాణ కలుగదనియు, సామాన్యముగా చెప్పవచ్చును.**

**వచనములు 21, 22. పాపక్షమాపణ** నిమిత్తము **రక్తము చిందింపబడుట** అనేది ఈ వాక్యభాగములో మనము చూస్తున్న మూడవ అవశ్యమై యున్నది. యేసు మరణించకుండా మన పాపములకు సామాన్యంగా క్షమాపణ లభించే ప్రాప్తేలేకుండింది.

**గుడారము మీద రక్తము ప్రోక్షింపబడుట** 9:19–20లో పేర్కొనబడిన సంఘటనల తరువాతి కొంత కాలమునకు సంభవించింది, ఏలయనగా ఇవ్విధానము **ధర్మశాస్త్రము** ఇయ్యబడిన సమయంలో లేదు (నిర్గమకాండము 24:1–8; 40:9–11 చూడుము). **సేవా పాత్రల మీద** నిదర్శనము కాదు.[52] యూదులకు అనేక మూజువాణీ మరియు వ్రాతమూలకమైన సాంప్రదాయాలు ఉండినవి, కొన్ని ఆధారపడదగినవై యుండినవి, బహుశా రచయిత వీటినే ఉపయోగించుకొని యుండవచ్చు. తన రచనలలో పొరపాటు జరుగకుండునట్లు ఆయన దేవుని చేత నడిపింపబడుచుండెను.

పాత నిబంధన కాలము నాటి వస్తువులు రక్తము లేకుండా **శుద్ధీకరింపబడకుండినట్లయితే,** మన పాపములు శుద్ధీకరింపబడటానికి నిశ్చయంగా రక్తము ఆవశ్యకమవుతుంది. ఇచ్చట జంతువుల రక్తము, యేసు రక్తముతో పోల్చబడుతున్న సందర్భంలో, "అల్పమైన దాని నుంచి గొప్పదైన విషయము దిశగా" కొనసాగుతున్న మరొక తర్కము మనకు కనబడుతుంది. ధర్మశాస్త్రము ప్రకారము, ఇంత కంటె అల్పమైన అర్పణ సంపూర్ణమైన దాని కంటె తక్కువైన రక్షణను సంపాదించింది; క్రొత్త నిబంధన ప్రకారము సిలువవేయబడిన కుమారుని రక్తం సంపూర్ణంగా రక్షిస్తుంది. మనలను మన పాపములలో రక్షించడమనేది కాదు, కాని మనలను మన పాపముల నుంచి రక్షించడమనేది క్రీస్తు రక్తము వలని గొప్ప మేలై యున్నది. ఈ గొప్ప బలియాగము లేకుండా ఒక్క ఆత్మయైనను రక్షింపబడజాలదు. విమోచనము కొరకు యేసు యొద్దకు వచ్చువారికి మాత్రమే ఈ రక్తము యొక్క బలము అందుబాటులో ఉంటున్నది (ప్రకటన 1:5); "మనము వెలుగులో నడుచుకొనుచున్న ప్రకారము" మనలను శుద్ధీకరించే పనుల్లో ఈ రక్తము నిరంతరాయంగా నిమగ్నమైయుంటుంది (1 యోహాను 1:7).

22వ వచనంలోని నియమమునకు – రక్తము ఎల్లప్పుడును శుద్ధీకరించు సాధనమే అనే నియమమునకు – లేఖనములు అరుదైన మినహాయింపులు ఇచ్చాయి కాని అది సాధారణమైన నియమముగా నిలిచియుంటున్నది. నిరుపేదయైనవాడు పాపపరిహార్థ బల్యర్పనగా రెండు తెల్ల గువ్వలనైనను చేవచ్చునను సావకాశమును లేవీయకాండము 5:11 సమకూర్చుతుంది: దానికి బదులుగా అతడు తూమెడు గోధుమ పిండిలో పదియవవంతును పాపపరిహార్థ బల్యర్పనగా తేవచ్చు (లేవీయకాండాము 5:11–13). ఏది ఏమైనా, సంపూర్న పాప విముక్తికి సంబంధించినంత వరకు, మినహాయింపు – పాపము నుంచి రక్షణ పొందడానికి ఎట్టి పరిస్థితులలోనైనను రక్తము చిందింపబడకుండుట – ఉన్నట్టు అగుపించడం లేదు, ఇతరుల చేత అర్పింపబడిన పాపపరిహారార్థ బల్యర్పనలు, గోధుమ పిండి మాత్రమే అర్పింపగలిగిన పేద యూదుల పక్షాన అర్పింపబడిన బల్యర్పనలుగా

పరిగణింపబడినవా? వారర్పించిన గోధుమ పిండితో కూడిన అర్పణలు అదివరకే బలిపీఠము మీద పాపపరిహారార్థ బల్యర్పనముగా అర్పింపబడిన అర్పణల మీద ఉంచబడుట సాధ్యమే (లేవీయకాండము 5:12).

పాపము తీవ్రమైన విషయమై యున్నదనే భావాన్ని ఇశ్రాయేలీయుల మనస్సులో ముద్రవేయడానికే సజీవంగా వధింపబడిన జంతువుల రక్తము అర్పింపబడింది. రెండు మేకలను వధింపవలసి యుండింది: వాటిలో ఒకటి పాపమును అరన్యము లోనికి సంకేత రూపంలో మోసికొనివెల్లిన "బలిపశువై" యుండుటకు వధింపబడింది, దాని ర్తము అతి పరిశుద్ధ స్థలము లోనికి కొనిపోబడి కరుణా పీఠము మీద ప్రోక్షింపబడునట్లు రెండవది వధింపబడవలసి యుండింది. "పాపమును శాశ్వతంగా తొలగించునదిగాను, మరియు విశ్వాసులను వారి మలినము నుంచి శుదీకరించునదిగాను యేసు మరణమును చిత్రీకరించడానికి ఈ రెండు చర్యలు అవసరమై యుండినవి."[53]

నీళ్లతో శుద్ధీకరించడం (వచనము 19-20), జంతు రక్తము చిందింపబడవలసిన నియమమునకు మినహాయింపై యున్నదని కొందరు వ్యాఖ్యానకర్తలు సూచించిన విషయం, లేవీయకాండము 15:13-27 మరియు సంఖ్యాకాండము 19:7-19లో మనము చూడవచ్చు. ఇవి పారిశుధ్యమిఉ మరియు శిష్టాచారమునకు సంబంధించినవై యుండినవి గనుర "రక్తము చిందింపబడు వాడుక నుంచి వేరుచేయబడినవిగా అగుపించవు."[54]

## క్రీస్తు, దేవుని సన్నిధానము లోనికి ప్రవేశించుట (9:23-28)

### పరలోక సంబంధమైన మాదిరులు (9:23, 24)

**[23]పరలోకమందున్న వాటిని పోలిన వస్తువులు ఇట్టి బలుల వలన శుద్ధి చేయబడవలసియుండెను గాని పరలోక సంబంధమైనవి వీటికంటె శ్రేష్ఠమైన బలులవలన శుద్ధిచేయబడవలసియుండెను. [24]అందువలన నిజమైన పరిశుద్ధస్థలమును పోలి హస్తకృతమైన పరిశుద్ధస్థలములలో క్రీస్తు ప్రవేశింప లేదు గాని, యిప్పుడు మన కొరకు దేవుని సముఖమందు కనబడుటకు పరలోకమందే ప్రవేశించెను.**

**వచనము 23.** నాలుగవ అవశ్యము తెలియజెప్పబడుతుంది: పరలోకమందున్న వాటిని పోలిన వస్తువులు ఇట్టి బలుల వలన శుద్ధిచేయబడవలసి యుండెను గాని పరలోక సంబంధమైనవి వీటి కంటె శ్రేష్ఠమైన బలులవలన శుద్ధిచేయబడవలసి యుండెను.

మరొక పర్యాయం, క్రీస్తు పరలోకము లోనికే ప్రవేశించుటను చూడవచ్చు (వచనము 24). మనము యింకను "హెబ్రీ పత్రికలోనే" ఉన్నాము, గుడారములోన సేవాపాత్రలు శుద్ధీకరింపబడకుండా అంగీకరింపదగినది ఏ ఆరాధనయైనను లేకుండి యుండవచ్చునని, "అది అవశ్యమై యుండినది" అనే పదజాలము సూచించుచున్నది. తేటగా, దానిపై రక్తము ప్రోక్షింపబడకుండా నిబంధన గ్రంథము సహితం శుద్ధీకరింపబడినదై యుండకపోవచ్చు. కాబట్టి, ర్తము లేకుండా మన "దైవపరిపానము మొత్తం" విలువలేనిదై యుండవచ్చునని మనము అభిప్రాయపడవచ్చు.[55]

**పరలోకమందున్న వస్తువులు** మరియు **శ్రేష్ఠమైన బలులు** ఏమైయున్నవి? దీని

భావింపబడినదంతా క్రీస్తు యొక్క ఒక్క బలియాగమే యని విదితమవుతుంది, ఏలయనగా పాత నిబంధన బల్యర్పనలు మాత్రమే ముందుగా సూచింపగలిగిన ఉద్దేశమును అది నెరవేర్చింది. ఇహమందలి గుడారములోని వస్తువులు కేవలము పరలోకసంబంధమైన వాస్తవికతల "ప్రతిరూపమై" యుండినవి. 8:2-5లోని పరిశుద్ధ స్థలము సంఘమునకును, అతి పరిశుద్ధ స్థలము పరలోకమునకును నమూనాలై యుండినవని మనకు చూపింపబడింది.

నిశ్చయంగా, పరలోకమే, దేవుడు నివాసమందు చోటే, రక్తము చేత శుద్ధీకరింపబడాల్సిన అవసరం లేదు. ఏది ఏమైనా, "వీటి" అనే మాటలో ఇమిడియున్న విషయాలు ఇహమందలి ఆత్మసంబంధమైన విషయాలై యుండవచ్చు - ముఖ్యంగా, రక్షింపబడిన పాపులుగల సంఘము, లేదా "పరలోక రాజ్యము" అయియుండవచ్చు. ఈ జీవితంలో పరలోక రాజ్యములో ప్రవేశించు దేవుని ప్రతి బిడ్డ శుద్ధీకరింపబడాల్సి వున్నది, ఇచ్చుట వర్ణింపబడిన విధానంలో శుద్ధీకరింపబడాల్సి వున్నదనేది స్పష్టమవుతుంది. అలాగైతే, "పరలోకమందున్న విషయాలు" అనే పదజాలము పరలోక రాజ్యమైయున్న, ఇహమందలి సంఘమును సూచింపవచ్చు.[56]

ఈ విషయాన్ని విడిచిపెట్టి, అపవాది లేదా పరలోకంలో దుర్మార్గులైన దేవదూతలు ఉండుట ఈ శుద్ధీకరణమును అవశ్యమైన విషయంగా చేసిందని కొందరు సూచిస్తున్నారు (ఎఫెసీయులకు 6:12; ప్రకటన 12:3-9 చూడుము).[57] మనకు పూర్తిగా అర్థంకాని ఒక సాదృశ్యమును రచయిత ఉపయోగించి యుండవచ్చు. ఇదివరకు రక్షింపబడిన కొందరి - ఈ హెబ్రీ పత్రిక రచింపబడినప్పు మహిమలో ఉండినవారి - పాపములు యింకను పూర్తిగా కడిగివేయబడాల్సిన అవసరముండినదని కొందరు భావించారు. ఏది ఏమైనా, ఈ దృష్టికోణం సరైనదై యుండదు, ఏలయనగా అది క్రీస్తు రక్తము యొక్క సంపూర్తి సార్థకతను ఒప్పుకొనడంలేదు. ఆయన తన రక్తమును సిలువ మీద చిందించిన తదుపరి, యేసు పరలోకములో ప్రవేశించాడు. అచ్చుట, ఆయన నేటికిని మన ప్రతినిధియై యుంటున్నాడు.

**వచనము 24. యిప్పుడు** అనే మాట "పాతదైన, మాదిరిని చూపు ప్రణాళిక" మరియు "పరలోకమందలి అతి పరిశుద్ధ స్థలములో నిరంతరాయంగా కొనసాగు ఆయన ప్రత్యక్షతతో" పోల్చబడినప్పుడు, క్రొత్త నిబంధన ప్రకారమైన దైవ నియమములో మెస్సీయ యొక్క ప్రస్తుత పరిచర్యను ప్రస్తావించడంలో ప్రత్యేక ప్రాముఖ్యతగలదై యుండవచ్చు.[58] క్రీస్తు అచ్చుట ఉన్నది మన మేలుకొరకే. 7:25 ఉద్ఘాటిస్తున్నట్టు, నేడు సహితం ఆయన మన పక్షమున పనులు చేయుచున్నాడు.

"శ్రేష్ఠమైన బలులు" అనే మాటలు (వచనము 23) మనకు హెబ్రీ పత్రికలోని "శ్రేష్ఠమైన విషయాలను" గుర్తుచేయుచున్నవి[59] - శ్రేష్ఠమైన నిరీక్షణ (7:19), శ్రేష్ఠమైన నిబంధన (7:20-22; 8:6), మరియు శ్రేష్ఠమైన వాగ్దానములు (8:6). ఇవన్నీ కూడా శ్రేష్ఠమైన బలితో (9:23) మొదలయ్యాయి. మరొక పర్యాయం, యేసు క్రీస్తు మన కొరకు చేసిన పనులు మరియు మనకు అనుగ్రహించిన విషయాల ఔన్నత్యం విదితమగుచున్నది.

గుడారం అసలైన దాని ఒక **పోలిక** (*antitupos*) మాత్రమే అయియుండిందనే విషయాన్ని 24వ వచనం మనకు తెలియజెప్పుతుంది; అది ప్రామాణికమైన దాని "ప్రతినిధియై" యున్నది.[60] పరలోకము, ఈ సందర్భంలో, వాస్తవికతయై యున్నది,

గుడారము ఇహలోకం యొక్క నకలై యున్నది.

గుడారమనేది సంఘమునకు, "పరలోక సంబంధమైన యెరూషలేమునకు," "సాధారన సమావేశమునకు" మరియు సీనాయి పర్వతము సంకేతముగా నిలిచియుండిన "తొలి సంతానము యొక్క సంఘమునకు" (12:22-24) సహితం ఒక సమూనాయై యుండింది. ఈ భావలన్నీ ఇప్పుడు వారు దేవుని యొద్దకు, సకల జనులకు తీర్పు తీర్చువాని యొద్దకు వచ్చారు, గనుక "పరలోకమందు నమోదు చేయబడిన" సభ్యులుగల సంఘములో నెరవేరినవి.

పరలోకమును, గుడారము ప్రతిబింబించిన దాని కంటె ఎంతో ఉత్తమమైన నిజ రూపంలో సంఘం ప్రతిబింబిస్తుంది. అది పరలోకము యొక్క నిజమైన ముఖమండపమై యున్నది, అందులో విశ్వాసులై యున్నవారు నిత్యమైన వాస్తవికతలో నివసిస్తారు. ఈ ఆలోచనలన్నియు కలిసికట్టుగా కట్టబడి యున్నవి; పరలోకము దేవుని ప్రణాళికలోని, మానవాళి విమోచనార్థమై ఆయన వేసిన పథకములోని చరమ దశయై యున్నది.

దేవుడు తన ప్రజలకు రక్షణ నొసగునట్లు దైవికమైన షరతులను నెరవేర్చవలసి యుండింది. సమస్తమైన ఈ షరతులు క్రీస్తు రక్తం చేత నెరవేర్చబడి యున్నవి. ఆయన మరణం క్రొత్త నిబంధనను అమలులో పెట్టింది. ఆయన రక్తం పాపములను - క్రైస్తవుల పాపములను మాత్రమే కాదు, కాని దేవుని పరిపూర్ణమైన బల్యర్పణ కోసం ఎదురుచూస్తూ, సంవత్సరము వెంబడి సంవత్సరం బల్యర్పనలు చేసిన పాత నిబంధన సంబంధంగా విశ్వాసులైనవారి పాపములను సహితం - తొలగించింది. పరలోక సంబంధమైన వస్తువుల "నకలులను" ఆయన రక్తము శుద్ధీకరించునట్లు అనుమతించడం ద్వారా, మనము దేవుని అసలైన సన్నిధానము లోనికి ప్రవేశించగలుగునట్లు క్రీస్తు మనలను సమర్థవంతులనుగా చేసాడు.

"ఒక్క సారియే" అయియున్న లక్షణం ద్వారా క్రైస్తవ్యము గుర్తింపబడుతుంది (10:10). అది యూదు మతము కంటె గొప్పదై యున్నది ఎందుకనగా అది కాలము యొక్క అంతిమ యుగము కోసమైన దేవుని అంతిమ నిబంధనయై యున్నది. "ఒక్కసారే" అనే పదం హెబ్రీయులకు 9:25-28లో ప్రయెగింపబడుతున్న విషయాన్ని గమనించండి.

**యేసు ఒక్కమారే అర్పింపబడెను (9:25, 26)**

**25అంతేకాదు, ప్రధానయాజకుడు ప్రతి సంవత్సరము తనదికాని రక్తము తీసికొని పరిశుద్ధస్థలములోనికి ప్రవేశించునట్లు, ఆయన అనేక పర్యాయములు తాన్నుతాను అర్పించుకొనుటకు ప్రవేశించలేదు. 26అట్లయినయెడల జగత్తుపునాది వేయబడినది మొదలుకొని ఆయన అనేక పర్యాయములు శ్రమపడవలసివచ్చును. అయితే ఆయన యుగముల సమాప్తియందు తన్నుతానే బలిగా అర్పించుకొనుటవలన పాపనివారణచేయుటకై యొక్కసారే ప్రత్యక్షపరచబడెను.**

**వచనము 25.** పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన సంబంధమైన అర్పణలలోని పోలికలను చూపించిన దరిమిలా, హెబ్రీ పత్రిక రచయిత వాటిలోని తారతమ్యములను నొక్కివక్కాణించడానికి మొదలుపెట్టాడు. ఈ తేడాలను 24వ వచనం ప్రవేశపెట్టుచున్నది.

యేసు పరలోకమునకు వెళ్లాడు. అది అది కేవలము ఇహలోకసంబంధమైన పరిశుద్ధ స్థలము కాదు. అచ్చట ఆయన **తనను తాను** మరియు **తన రక్తమును** పలుమార్లు **అర్పించడు** ఎందుకనగా ఈ కార్యమును ఆయన ఒక్క సారే చేసి ముగించాడు. పాత నిబంధన ప్రదాన యాజకుడు తన సొంత రక్తమును అర్పించలేదు; ఆయన అర్పించియుండినట్లయితే, అది "పాపము యొక్క డాగుగలదై" యుండేదే. అంతమార్తమేగాక, క్రొత్త విధానము పాత విధానము వంటిదై యుండినట్లయితే, యేసు సంవత్సరము వెంబడి సంవత్సరం సిలువ వేయబడాల్సిందే. మిగతా 9వ అధ్యాయంలో ఉద్ఘాటింపబడిన విషయం, ఈ చివరి తారతమ్యమై యున్నది.

"పరిశుద్ధ స్థలము" అని అర్థమిచ్చుచున్న పదము (*hagios*) గ్రీకులో బహువచనంలో ఉన్నది మరియు అది "అతి పరిశుద్ధ స్థలమని" లేక "అత్యంత పరిశుద్ధమైన స్థలమని" కళాత్మక అర్థవివరణ వలె అనువదింపబడింది (NKJV; NIV).[61] ఇంకా, ప్రవేశించెనుఅనే మాట వర్తమాన కాలంలో ఉన్నది, హెబ్రీ పత్రిక వ్రాయబడుచుంజడిన సమయంలో ప్రధాన యాజకుడు దేవాలయములో తన పని తాను చేయుచుండెననే అంతర్భావమును ప్రదర్శించుచున్నది.[62]

25 మరియు 26వ వచనంలో మూడు సత్యములు సూచింపబడి యున్నవి: (1) క్రీస్తు, నిత్యమైనవాడై యున్నాడు, (2) ఆయన చేసిన బల్యర్పణ (9:15లో గమనింపబడుతునట్టుగా), గత తరములలోని వారి పాపములతో వ్యవహరించునట్లు వెనుదిరుగుచున్నది, మరియు (3) ఆయన తన సొంత రక్తమును అర్పించాడు, అయితే పాత నిబంధన ప్రకారమైన ప్రధాన యాజకుడు జంతువుల రక్తమును మాత్రమే అర్పించగలిగాడు. క్రీస్తు పదే పదే అర్పింపబడాల్సిన అవసరం లేదనేది స్పష్టమవుతుంది. ఆయన పరలోకంలో నిరంతరాయంగా తనను తాను అర్పించుకుంటున్నాడనే బోధను, మరియు Mass (రోమన్ కథోలిక్కుల ప్రభురాత్రి భోజన సంస్కారం) ఆచరించడం అనంటే, అది పలుమార్లు అర్పింపబడుతున్న ఆ బల్యర్పణ యొక్క ఇహలోక సంబంధమైన నియమమై యున్నదని స్వాధికారంతో చెప్పుకునే వేదాంతమును ఈ గ్రంత పాఠము వ్యతిరేకిస్తుంది.[63] ఇటువంటి బోధ ఈ పత్రికకు సామన్యంగా వ్యతిరేకమైనదై యున్నది. ఆయన ఈ లోకంలో చేసిన ఒకే ఒక్క బలియాగము ఆధారంగా కృపా సింహాసనము యెదుట క్రీస్తు నిత్యమూ అగుపిస్తుంటాడు.

9:24-28లో పేర్కొనబడిన యేసు మూడు "ప్రవేశములు" గమనించండి. 24వ వచనం ప్రకారం ఆయన పరలోకమందే ప్రవేశించెను. "యుగముల సమాప్తియందు తన్నుతానే బలిగా అర్పించుకొనుట వలన పాపనివారణ చేయుటకై యొక్కసారే ప్రత్యక్షపరచబడెనని" 26వ వచనం చెప్పుతుంది, మరియు "రెండవమారు ప్రత్యక్షమగునని" 28వ వచనం చెప్పుతుంది. "ఆయన శరీరుడుగా ప్రత్యక్షుడయ్యెనని" పౌలు చెప్పుతున్నప్పుడు (1 తిమోతి 3:16), ఆయన 26వ వచనంలో అగుపిస్తున్న అదే క్రియా రూపమును: *phaneroō* ప్రయోగిస్తున్నాడు.

**వచనము 26. యుగముల సమాప్తియందు** అనే మాటలు, "ఈ దినముల అంతము" (1:2) యొక్క ప్రవేశమును సూచించుచున్నవి. స్పష్టంగా, మనము జీవించుచున్న యుగము ప్రపంచ చరిత్ర యొక్క అంత్య కాలం, లేక యుగముల పరంపరలో చివరి యుగమై

యున్నది.

ఈ పదజాలము గలతీయులకు 4:4లోని అదే సందర్భార్థమును కలిగియున్నది: "అయితే కాలము సంపూర్ణమైనప్పుడు, దేవుడు తన కుమారుని పంపెను, ఆయన స్త్రీయందు పుట్టెను, ... ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను." క్రీస్తు లోకములోనికి ప్రవేశించినప్పుడు, కాలము "సంపూర్ణముగా వచ్చినదని" పున:స్మరణ చేసుకొనుచు, "నెరవేరుచుంజడిన కాలము" అనేది ఈ వ్యక్తీకరణము యొక్క అర్థమై యున్నదని Bruce సూచిస్తున్నాడు. ఆయన ఇలా సెలవిస్తున్నాడు, "నెరవేర్పు కాలంలో క్రీస్తు రావడం సంభవించిందనేది కాదు కాని ఆయన రాకడయే ఆ కాలాన్ని నెరవేర్పు కాలంగా చేసిందనేది అసలు విషయమై యున్నది."[64]

ఇటువంటి ఒక పదజాలము క్రైస్తవ యుగము తరువాతి సహస్ర వర్షముల యుగమునకు తావియ్యదు. క్రీస్తు ప్రత్యక్షత దేవుడు మానవాళికిచ్చిన చివరి సందేశమును వినిపించింది, ఎల్ల కాలమునకు సరిపడు కడపటి **బల్యర్పణను** సమకూర్చింది, అంత్యకాలమును లేక, "దినములను" ప్రవేశపెట్టినది (1:2). క్రీస్తు ఆదియందే ఇహలోక చరిత్రలో ప్రవేశించలేదు మరియు ఆ తరువాత పదేపదే శ్రమనొందలేదు; దానికి బదులుగా, విశేషంగా, ఆయన "చరిత్ర కాలము సరిగ్గా పతాకస్థాయికి చేరుతున్న సమయంలో" వచ్చాడు (NEB). నిజముగా బల్యర్పణ కొరకు ఆత్మసంబంధమైన అన్ని అవసరములకు సిలువయే సమాప్తియై, లేక పతాకస్థాయియై, యుండింది.

లోకము నమ్మినా నమ్మకపోయినా దానితో నిమిత్తము లేకుండా, ఆయన బల్యర్పణగా తన రక్తమును చిందించినందునుబట్టి చరిత్ర యందంతటను క్రీస్తు రాకడ ప్రధానాంశమై యున్నది. యేసు, సిలువను ధరించుటతో చిట్టచివరి చర్య మొదలయ్యింది. విమోచింపబడినవారి పాపమును ఎల్లప్పటికీ **నివారణ చేయుటకై** ఆయన వచ్చాడు. "నివారణ చేయుటకు" అనే అర్థమిస్తున్న పదమునకు, పురాతన పత్రాల్లో బలమైన అర్థముగల పదములున్నవి: "రద్దుచేయుట" లేక "కొట్టివేయుట" మొదలైనవి[65] తండ్రి మహిమనే బయలుపరచుచున్నవానిగా యేసు శరీరధారిగా **ప్రత్యక్షపరచబడినాడు** (యోహాను 1:14; 14:7–9; కొలొస్సయులకు 2:9).

మనము కడపటి యుగంలో ఉన్నామనే హామీ మనకు లభించినప్పటికిని, క్రీస్తు తిరిగి వచ్చుటకుగల చివరి కొద్ది రోజుల్లో మనము జీవిస్తున్నామనే హామీ మనకు లేఖనముల ద్వారా లభించదు. యేసు ఈ లోకంలో ఉన్నప్పుడు ఆయన రెండవసారి వచ్చే సమయం ఆయనకే తెలిసియుండనట్లయితే (మత్తయి 24:36; మార్కు 13:32), మనము జీవించుచున్న రోజుల్లో అసన్నమైయున్నదను యేసు రాకడకు సలంబంధించిన "కాలములను సమయములను" మనము ఎరిగియున్నామని స్వాధికారంతో చెప్పుకునే విషయంలో మనము ఎంతో దీనులమై యుండాలి.

యేసు "ప్రత్యక్షపరచబడెను" అనంటే, తద్వారా ప్రజలు ఆయనను చూచి ఆయనను తెలుసుకొనగలుగునట్లు ఆయన శరీరధారియై వచ్చాడని అర్థం (యోహాను 1:14). లోక పాపముల నిమిత్తమై మరణించడానికి ఆయనకు ఒక శరీరం అవసరమయ్యింది (హెబ్రీయులకు 2:14–17; 10:5–7).

**ఒకే మరణము, ఆ తరువాత తీర్పు (9:27, 28)**

**[27]మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను, ఆ తరువాత తీర్పు జరుగును. [28]ఆలాగుననే క్రీస్తు కూడ అనేకుల పాపములను భరించుటకు ఒక్క సారే అర్పింపబడి, తన కొరకు కనిపెట్టుకొని యుండువారి రక్షణ నిమిత్తము పాపము లేకుండ రెండవసారి ప్రత్యక్షమగును.**

**వచనము 27. నియమింపబడెను** *apokeimai*అనే పదము, లూకా 19:20లో ప్రయోగింపబడిన అదే పదము, "జాగ్రత్తపరచుట" (NASB) లేక "కట్టి ఉంచుట" (KJV) అయియపన్నది. "పరలోకమందు మీ కొరకు ఉంచబడిన నిరీక్షణ" గూర్చి మాటలాడుతున్న సందర్భంలో కూడ ఈ పదము కొలొస్సయులకు 1:3-4లో వాడబడింది (ఉద్ఘాటన చేర్చబడింది). "ఇకమీదట నా కొరకు నీతి కిరీటము ఉంచబడి యున్నదని" 2 తిమోతి 4:8 చెప్పుతుంది. నియమింపబడుట జరిగింది; మన కోసం ఏదో, అది నరక యాతన కావచ్చు లేదా పరలోక మహిమ కావట్చు, "వేచియుంటపన్నది" లేదా "ఉంచబడి యున్నది."

క్రీస్తు ఒక్క సారే అర్పింపబడ్డాడు మరియు ఒక్క సారే మరొక పర్యాయం అగుపించనై యున్నట్టుగానే, మనుష్యుడు ఒక్క సారే జన్మిస్తాడు, ఒక్క సారే జీవిస్తాడు, ఒక్క సారే మరణిస్తాడు, ఆ మీదట ఒక్క సారే **తీర్పును** ఎదుర్కొంటాడనేది ఇచ్చట నొక్కివక్కాణింపబడుతున్న విషయమై యున్నది, మనలో ప్రతి ఒక్కరము ఏ నిమిషంలో మరణించాలో దేవుడు ఒక గడియను ఏర్పాటుచేసియుంచాడని రచయిత ఇచ్చట సూచించడం లేదు, కాని మనమందరమును మరణమును నిశ్చయంగా ఎదుర్కొందుము. తీర్పు దినమును గూర్చిన భయంకరత్వము మనము యింకను మన పాపములలో ఉంటూ మన సృష్టికర్తను ఎదుర్కొనడంలో ఎదురవుతుంది.

**వచనము 28. క్రీస్తు ఒక సారి** వచ్చాడు, ఆయన మరణించి పున:రుత్థానుడైన పిదప తన శిష్యులకు **ప్రత్యక్షమయ్యాడు.** మరియు మరొక పర్యాయం తిరిగి రానై యున్నాడు. **రెండవ సారి** వచ్చుట లేక ప్రత్యక్షమగుట గూర్చి లేఖనములలో పేర్కొనబడిన స్థలం ఈ వచనంలో ఒక్కటే. సహజంగానే, ఇదే విషయం మరొక చోట అంతర్నిహితమై యున్నది (అపొస్తలుల కార్యములు 1:11). ఆయన తన రెండవ రాకడకు ముందు మరలా అగుపించక, "అందరికి కడపట" పౌలును కనబడిన అభిప్రాయంతో (1 కొరింథీయులకు 15:8) ఇది సామరస్యంగలదై యుంటున్నది. క్రీస్తు ఇటీవలి కాలంలో పదే పదే అగుపించాడనే కొందరి వ్యర్థమైన ఊహాగానాలు తప్పని ఇది నిరూపించుచున్నది.

ఇంతకూ, ఆయన చివర్లో ఎవరిని రక్షిస్తాడు? **ఆయన కొరకు ఆసక్తితో కనిపెట్టుకొని యుండువారిని** రక్షిస్తాడు.[66] ఆయన రెండవ రాకడ గూర్చిన మన వైఖరి, దానిని "ఆశతో అపేక్షించునదై" యుండవలెను (2 పేతురు 3:11-12; ASV). మన ప్రార్థనల్లో, "ప్రభువైన యేసూ, రమ్ము" అనే మనవి సహితం చేరియుండాలి (ప్రకటన 22:20). ఈ సంఘటన శీఘ్రముగా సంభవించునట్లు మన:పూర్వకంగా ప్రార్థించడానికి కొంత ఆసక్తి అవశ్యమవుతుంది. క్రీస్తు రాకడ కోసం మనము "ఆసక్తితో కనిపెట్టుకొని యుండవలెను" (వచనము 28). బలహీనమైన విశ్వాసముగల వారికి ఇది కష్టమైన విషయంగా ఉండవచ్చు. ఒకడు 2 పేతురు 1:6, 7లో జాబితాగా ఇవ్వబడిన "క్రైస్తవ సద్గుణములను"

సంపాదించడానికి తీవ్రంగా ప్రయాసపడినట్లయితే, వాడు మన:పూర్వకంగా ఆయన రెండవ రాకడ కోసం ప్రార్థించగలడని పేతురు భావించాడు. పేతురు పేర్కొనిన జాబితాలోని క్రైస్తవ సద్గుణాలను వాని జీవితంలో అభివృద్ధి చేసికోడానికి “శ్రద్ధగలవాడై” యున్నవానికి పేతురు ఇలా సెలవిస్తున్నాడు, “... మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి; మీరిట్టి క్రియలు చేయువారైతే, ఎప్పుడును తొట్రిల్లరు” (2 పేతురు 1:10, 11). అటువంటి నమ్మకముతో కూడిన విశ్వాస స్థాయిని ఒకడు చేరుకున్నప్పుడు, వాడు “... దేవుని దినపు రాకడ కొరకు కనిపెట్టుచు దానిని ఆశతో అపేక్షించుచుండును ...” (2 పేతురు 3:11-12). “దేవుని దినము కొరకు మీరు కనిపెట్టుకొనుచు దాని రాకడను శీఘ్రతరము చేయుచుండుడి” అని NIVలో వ్రాయబడి యున్నది.

యేసు తిరిగి రానైయున్నాడనే విషయం గూర్చి మనము అమితానందభరితులమవుతున్నామా? ఆయన తిరిగి త్వరలోనే రావాలని మనము నిజముగా నిరీక్షిస్తున్నామా? అలాగైతే, మనము కూడ యోహానుతో కలిసి, “ఆమేన్, ప్రభువైన యేసూ, రమ్ము” అని ప్రార్థించగలము (ప్రకటన 22:20). రెండవ రాకడ పట్ల మనకుండాల్సిన సరైన వైఖరికి సంబంధించినంత వరకు పౌలు చేత ఒక సూచన ఇవ్వబడి యున్నది. “ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించు వారికందరికిని అనుగ్రహించు నీతి కిరీటము” గూర్చి ఆయన మాటలాడుచున్నాడు (2 తిమోతి 4:8). ఒకడు యేసు యొక్క మొదటి రాకడను మరియు అది మనకు తెలియజెప్పు అర్థమున ప్రేమించినట్లయితే, ఆయన మరలా వచ్చినప్పుడు ప్రభువును చూడాలని నిశ్చయంగా వాడు ఆసక్తితో ఎదుగుచుండును.

సువార్త అనుగ్రహించు వరమును తిరస్కరించువాడు తనంతట తానే నిత్యజీవమునకు అపాత్రునిగా ఎంచుకొనుచున్నవాడగును (అపొస్తలుల కార్యములు 13:46). ఒకడు తన రక్షణ సాధనముగా సువార్తను తిరస్కరించునప్పుడు, వాడు దానిని తనకు తీర్పు తీర్చు ప్రామాణికముగా ఎన్నుకుంటున్నాడు (యోహాను 12:48).

యేసు మన పాపములను వహించుట గూర్చిన అభిప్రాయం యెషయా 53:10-12లో ముందుగానే ప్రవచింపబడింది. క్రీస్తు కూడ **అనేకుల పాపములను భరించుటకు** వచ్చాడని హెబ్రీ పత్రిక రచయిత రచించుచుండినప్పుడు ఆయన మనస్సులో ఇదే విషయం ఉండియుంటుంది. “జనుల దోషమును భరించును” అని యెషయా రచించాడు (యెషయా 53:11). 28వ వచనంలోని వాంగ్మూలము ఇంచుమించుగా LXXలోని యెషయా 53:12లో గల అదే పదసముదాయమై యున్నది. ఇదే ఇతివృత్తముతో, “ఇదిగో, లోక పాపములు మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల” అని పలుకుతూ (యోహాను 1:29), బప్తిస్మమిచ్చు యోహాను యేసును పరిచయం చేసాడు.

పాపప్రాయశ్చిత్తార్థ దినాన ప్రధాన యాజకుడు అతి పరిశుద్ధ స్థలంలో నుంచి వెలుపలకు రావలెనని యూదు ప్రజలు ఆసక్తిపూర్వకంగా వేచియుండిరి. ఆయన ప్రజలకు అగుపించినప్పుడు, ఆయన అర్పించిన అర్పణను దేవుడు అంగీకరించాడని అది సూచించింది. అంత్య కాలమందు క్రీస్తు వచ్చుననుటకు ఇది ముందుఛాయయై యుండవచ్చు, ఉండకపోవచ్చు, కాని దీనిలో ఇమిడియున్న సమానాంతరమును హెబ్రీ క్రైస్తవులు అర్థంచేసుకోడానికి వారికది సహాయకరంగా ఉంటుందనడంలో సందేహం లేదు.

యేసు ఒక్క సారే మరణిస్తాడు, అయితే క్రీస్తు మరొక పర్యాయం వస్తాడు. “ఒక్క సారే” అనేవి మన అంత్యమైన మరియు నిత్యమైన రక్షణను సూచించుచున్నవి.

### అదనపు అధ్యయనము కొరకు:
### సిలువ మీది దొంగ

సిలువ మీది దొంగ రక్షింపబడినట్టుగా రక్షింపబడవలెనను కోరిక సర్వసాధారణంగా క్రీస్తు యొక్క కడపటి చిత్తము గూర్చి ఆలోచించనివాని చేత వ్యక్తం చేయబడుతుంది. ఆయన మరణించిన తదుపరి, ఇహమును విడిచి ఆయన పరమునకు వెళ్లక మునుపు, క్రొత్త నిబంధనలో పాల్గొనడానికి గల అవసరములకు సంబంధించిన నిర్దిష్టమైన షరతులను ఆయన తెలియజెప్పాడు:

> పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి, తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నాయములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో మీతో కూడ ఉన్నాను” (మత్తయి 28:18-20).

> మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును (మార్కు 16:15, 16).

> “క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేచుననియు, యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారుమనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు, వ్రాయబడియున్నది (లూకా 24:46, 47).

ఆయన చిత్తము నెరవేర్చబడిందనేది అపొస్తలుల కార్యముల గ్రంథంలో నొక్కివక్కాణింపబడింది.[67] అపొస్తలుల కార్యముల గ్రంథంలో గల ఉదాహరణములు శక్తిమంతమైనవై ఉన్నాయి; క్రీస్తునంగీకరించిన ప్రతి ఒక్క వర్ణనలో, బాప్తిస్మము పేర్కొనబడింది. విశ్వాసమనేది అగత్యమైన విషయమనియు, అపొస్తలుల కార్యముల గ్రంథమందంతటను అది ధ్వనించుచున్నదనియు మనము ఏకాభవించినప్పటికిని, విశ్వాసము ఎల్లప్పుడు పేర్కొనబడలేదు. మారుమనస్సు కూడ ఎల్లప్పుడు పేర్కొనబడలేదు, కాని సంబంధిత అంతర్భావం ఎల్లప్పుడు ఉండింది. స్పష్టంగా, ఆది కాలంలో క్రీస్తునంగీకరించినవారు ముంచబడిన నీళ్లు ప్రధానాంశమై యున్నది (అపొస్తలుల కార్యములు 8:36-38; 10:47, 48). అపొస్తలుల కార్యములు 16:33లో చెరసాల నాయకుడు “వారిని తీసికొనివచ్చి ... బాప్తిస్మము పొందిరి” అనే మాటల్లో, ఆయన నీట ముంచబడినాడను భావం అంతర్నిహితమై యున్నది. ఈ బాప్తిస్మమునకు నీళ్లు అవసరం లేకుండా ఉండియున్నట్లయితే, బాప్తిస్మము చెరసాలలోనే ఇయ్యబడవచ్చు కదా. నీవు నీ ఇరపభువును రక్షకుడునైన వైని చిత్తమును నమ్ముదువా – లేక బాప్తిస్మము అవసరంలేదని నీకు చెప్పే ఎవరో ఒకరిని నమ్ముదువా?

యేసు ఈ లోకంలో దైవమానవుడుగా సజీవుడై యుండినప్పుడు, ఆయన ఎవరినైనా, ఆయన ఎన్నుకొనిన ఏ విధానంలోనైనా రక్షింపగలవాడై యుండెను. ఆమె పాపములు క్షమింపబడినవని ఆయన వ్యభిచారములో పట్టబడిన స్త్రీతో అన్నాడు (యోహాను 8:1-11).

పక్షవాయువుగల వానిని స్వస్థపరచక మునుపు లేదా వాడు చేయవలెనని ఆయన దేనినైనను కోరకమునుపు ఆయన వానిని క్షమించాడు (మార్కు 2:5). ఏది ఏమైనా, వీరందరు సిలువ యెదుట రక్షింపబడ్డారు. యేసు చిత్తము అమలులోనికి రాలేదు. ఆయన చిందించిన రక్తము దాని షరతులతో క్రొత్త నిబంధనను ధ్రువీకరించింది (మత్తయి 26:28). అదే విధంగా, నేను సజీవుడనుగా ఉన్నప్పుడు, శరతులు పెట్టి లేదా శరతులు పెట్టకుండానే, నాకున్న దేనినైనను నేను ఇచ్చివేయవచ్చు. నేను మరనించిన తరువాత, ఆ వరమును/స్వాస్థ్యమును పొందడానికి, నేను నా వీలునామాలో పేర్కొనిన లేక పెట్టిన షరతులను ఒకడు నెరవేర్చవలసి యుంటుంది. క్రీస్తు యొక్క మరణశాసనము విషయంలో కూడ ఇంతే: ఆయన సజీవుడుగా ఉండినప్పుడు, (వారికి విశ్వాసముండిన విషయాన్ని ఆయన గమనించినప్పటికిని) ప్రజలను ఆయన కిష్టమైన విధానంలో క్షమించడానికి ఆయనకు దైవికమైన శక్తి ఉండిందియ ఈనాడు, ఆయన తన చిత్తము విషయంలో మినహాయింపులను చేయడానికి క్రీస్తు ఎవరితోనైనను సూటిగా మాటలాడడు.

సిలువ మీది దొంగ అంతకు మునుపు బాప్తిస్మము పొందాడో లేదో అది అసంగతమైన అంశం. అతడు బాప్తిస్మమిచ్చు యోహాను ఇచ్చిన బాప్తిస్మఉ పొందియుండవచ్చు (మత్తయి 3:4–6 చూడుము), లేదా యేసు శిష్యుల ద్వారా ఆయన బాప్తిస్మము పొందవచ్చిన అనేకులలో ఒకడై యుండవచ్చు (యోహాను 4:1, 2), అలా అయినప్పటికీ, సిలువ మీద క్రీస్తు మరణించక ముందు వాడు జీవించియుండెను – అప్పటికి రక్షకుడును, మన మరణశాసనము రచించినవాడును, యింకను సజీవుడై యుండెను. అదే దినాన వాడు ఆయనతో కూడ పరదైసులో ఉండునని యేసు వానికి అభయమొసగాడు (లూకా 23:39–43), యేసు ఆ మాటలు పలికిన అదే సమయంలో వాడు రక్షింపబడినాడనే సత్యం ఈ సంగతిలోని అంతర్భావమై యున్నది.

ఈ దొంగ అంతకు మునుపే క్రీస్తునంగీకరించి యుండినట్లయితే, వాడు వాని విశ్వాసంలో వెనుదిరిగినవాడై యుంటాడు, అలాగైతే యేసు వానిని ఇప్పుడు పునరుద్ధరించాడని మనము సునాయసంగా భావించవచ్చు. వాడు సిలువకు సమీపంలో, సిలువ చుట్టూర ఉండినవారు. బహుశా అచ్చట చేరి విలపించుచుండిన కొందరు స్త్రీలను మినహాయించి, ఇతరుల కంటె ఎక్కువ విశ్వాసమును ప్రదర్శించాడు (లూకా 23:27–31, 48, 49). యేసు మాటలు మాత్రమేగాక వాడు ఆయన గూర్చి వినిన సమస్తము సత్యమే అయియున్నదని వాడు నమ్మాడు. యేసు రాజై యున్నాడనియు, గనుక ఆయనకొక రాజ్యముంటుందనియు వాడు నమ్మాడు! వాడు ఈ సత్యాలను ఎలా తెలుసుకున్నాడు? రక్షకుడు ప్రకటిస్తూవుంటే ఎప్పుడైనా, ఎక్కడైనా వినియుంటాడా? యేసును చూచి, ఇస్రాయేలు మెస్సీయ ఈయనే అని సుచిస్తూ, "... వచ్చుచున్నవాడు" అని బాప్తిస్మమిచ్చు యోహాను పలికినప్పుడు వాడు వినియుండునా (యోహాను 1:29)? బహుశా వినియుండవచ్చు. వాడు యేసును మెస్సీయగా అంగీకరించి యుండినట్లయితే, అటుతరువాతి రోజుల్లో రోమా ప్రభుత్వమునకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసినవారిలో ఒకడై యుంటాడు. ఏం జరిగిందో మనకు స్పష్టంగా తెలియదు, కాని అసలు ప్రశ్న అది కాదు. "రక్షణ పొందడానికి దొంగ ఏం చేయాల్సి వచ్చింది?" అనేది కాదు, కాని "రక్షణ పొందుటకు నేనేమి చేయవలెను?" అనేదే ముఖ్యమైన ప్రశ్నయై యున్నది.

దాని సందేశము సరళము చేయబడునట్లు లేదా దాని ప్రామాణికత్వమును తగ్గించుమని

మనము దేవునితో బేరమాడలేము లేదా ఆయన చిత్తములో (క్రొత్త నిబంధనలో) కనుగొనబడు అవసరమైన అంశాలను మార్చలేము. మనము ఆయన షరతులను అంగీకరించి వాటికి లోబడుతాము, లేదా వాటిని తిరస్కారిస్తాము. సరికదా, ఆయన ఆజ్ఞాలను అలక్ష్యము చేయాలని అనుకొనడం కూడ లేదా వాటిని అనుసరింపకుండానే రక్షణ పొందామని స్వాధీకారంతో చెప్పుకొనడం కూడ ఒక మహాపరాధమవుతుంది.

### అదనపు అధ్యయనము కొరకు:
### "నిబంధన"

"నిబంధన" (*diathēkē*) అనేది హెబ్రీ పత్రికలో ఒక ముఖ్యమైన పదమై యున్నది. సంబంధించిన గ్రీకు పదము యొక్క రూపములు పదిహేడు సార్లు ఈ పత్రికలో అగుపిస్తాయి.[68] ఈ పదములు *diatithēmi* అనే గ్రీకు పదము నుంచి పుట్టుచున్నవి. *dia* అనగా "రెండు," *tithēmi* అనగా "ఉంచుట" అని అర్థం; ఈ రెండింటిని కలిపిన పదము అక్షరాలా "రెండింటి మధ్య ఉంచుట" అనే అర్థమిస్తుంది.[69] వధింపబడిన జంతువు భాగములను ఇరు పక్షములవారు అందించుకొనడం ద్వారా ఒక నిబంధనకు లేక ఒక ఒప్పందమునకు దాని రక్తముతో ముద్ర వేయడానికి పాత నిబంధన ప్రకారము పాటింపబడిన పద్ధతిని, ఈ నిబంధనను ఉల్లంఘించువాడు ఇదే విధంగా ముక్కలు ముక్కలు చేయబడునని చెప్పుచున్నట్లుండిన విధానమును ఇది మన మనస్సులకు గుర్తుచేస్తుంది.[70] (ఆదికాండము 15:17; యిర్మీయా 34:18-19 చూడుము).

*Sunthēkē* అనే మరొక గ్రీకు పదము కూడ, "నిబంధన" అని అనువదింపబడవచ్చు, కాని ఈ పదము క్రొత్త నిబంధనలో అగుపించదు. శాస్త్రీయమైన గ్రీకు గ్రంథ పాఠాల్లో, ఇరువురి మధ్య చేసికొనబడే ఒప్పందం సర్వసాధారణంగా అని *sunthēkē* ప్రస్తావింపబడింది. ఇటువంటి ఒప్పందాలు సమాన స్థాయిలో నున్న ఇరు పక్షముల వారి మధ్య చేయబడినవి, అయితే దేవునితో చేసికొనబడు నిబంధన ఎప్పుడును ఇలా ఉండదు.

దానికి బదులుగా, హీబ్రూ *b^erith* ("నిబంధన") విషయంలో LXX అనువాదకులు ఆదికాండము 6:18తో మొదలుపెట్టి, లేఖనముల యందంతటను *diathēkē*ను ప్రయోగించారు. ఈ పదము, "సర్వాధికారములుగల ఒక పక్షమువారి చేత చేయబడిన ఒక ఏర్పాటు, దీనిని రెండవ పక్షమువారు అంగీకరించవచ్చు లేదా తిరస్కారించవచ్చు, కాని దానిని మార్చలేదనే" భావమును సూచించుచున్నది.[71] ఈ పదము ఈ విధముగా ప్రయోగింపబడినప్పుడు అది ఇంచుమించుగా "ధర్మశాస్త్రము"తో (ద్వితీయోపదేశకాండము 29:21; కీర్తనలు 78:10; హోషేయా 8:1 చూడుము) పర్యాయపదమవుతుంది. ఇవ్విధమైన నిబంధన, సీనాయి పర్వతముపై ఇశ్రాయేలీయులకు ఇవ్వబడిన ఒప్పందము వలె (నిర్గమకాండము 24:6-8 చూడుము), తన క్రింద పనిచేయువాని మేలు నిమిత్తమై ఒక పై అధికారి చేత చేయబడవచ్చు. 8:8-12లోని మాటల ప్రకారం హెబ్రీ పత్రిక రచయిత మనస్సులో ఈ విషయమే ఉండిందని అర్థమవుతుంది.

*Diathēkē* అనే పదం "నిబంధన," "ఒప్పందము," లేదా "వీలునామా" అని అనువదింపబడవచ్చు. కేజేవి హెబ్రీ 9:16, 17లో "మరణశాసనము" అని వ్రాయబడి యున్నది, అయితే ఎన్ఐవిలో "వీలునామా" అని అర్థమిచ్చు పదం ప్రయోగింపబడింది.

"మరణశాసనము గూర్చినది నిరపేక్షమైన విషయం ఏదో ఒకటున్నది. మరణశాసనము రచించినవానితో ఒకడు మారు వ్యాపారం చేయజాలడు. అదే విధంగా, ఒకడు దేవునితో బేరమాడజాలడు. షరతులను విధించువాడు దేవుడే."[72]

"వీలునామా" విషయంలో, అది అమలులోనికి రాడానికి దానిని రచించినవాని మరణం అవశ్యకమవుతుంది. మరణమనేది దేవునికి వర్తింపబడదు గనుక, *diatheke* విషయమైన అత్యధిక సంధర్భములలో "నిబంధన" అనే పదం ఉత్తమమైన అనువాదమవుతుంది. ఏది ఏమైనా, హెబ్రీ 9:16, 17లో ఈ రెండు అభిప్రాయాలు అగుపిస్తున్నాయి, ఏలయనగా క్రొత్త నిబ్ధన క్రీస్తు రక్తంచేత ఆమోద ముద్ర వేయబడినదై యున్నది. మన జీవితముల కొరకైన ఆయన వీలునామా క్రొత్త నిబంధనలో గ్రంథస్థం చేయబడియున్నది.

## అన్వయము

### బల్ల మరియు దాని మీద నున్న రొట్టె (9:1, 2)

యూదు యాజకులు, సబ్బాతు దినాన సన్నిధి రొట్టెలు తిన్నారు. సంఘము ప్రతి ప్రభువు దినాన పాటించాల్సిన దానికి ఇదొక నమూనాయై యుండినదా? మొదటి శతాబ్దమునాటి సంఘము ప్రతి వారములోని తొలి దినాన ప్రభు బోజన సంస్కారమును ఆచరించినదను విషయం లేఖనములు మరియు రెండవ శతాబ్దమునాటి అభ్యాసమునుబట్టి స్పష్టమవుతుంది. వారు "ఆదివారమున రొట్టె విరుచుటకు కూడుకున్నారు" (అపొస్తలుల కార్యములు 20:7). పౌలు త్రోయ నుంచి యెరూషలేమునకు వీలైనంత త్వరగా చేరుకొనవలెనని ఆతురపడుచుండినప్పటికిని, ఈ అవకాసం కోసం ఆయన అచ్చటనే ఏడు దినములు వేచియున్నాడు (అపొస్తలుల కార్యములు 20:6, 16). ఆయన ఏడు దినములు ఎందుకు వేచియుండాల్సి వచ్చింది? ఎందుకనగా వారి పాపక్షమాపణ నిమిత్తము తన రక్తమును చిందించిన క్రీస్తు మరణమును జ్ఞాపకము చేసికోడానికి (మత్తయి 26:28) క్రమ ప్రకారమైన వారి సమావేశము కొరకు ఆదివారమున కూడుకొనడం అచ్చటి సంఘమునకు వాడుకయై యుండినదని ఆయన ఎరిగియుండెను. ఈ ఆచరణను ప్రభువే ఆజ్ఞాపించాడు (1 కొరింథీయులకు 11:23–25). ప్రభువును జ్ఞాపకము చేసికొనుటకు ప్రభువు వచ్చువరకు సంఘము రొట్టె విరుచుచుండవలెను (11:26), ఆయన మరలా వచ్చినప్పుడు సమభాక్త్వము యొక్క అవశ్యకత ముగుస్తుంది. క్రైస్తవ్యములోని అత్యంత గొప్ప దినాన – ప్రభువు మృతులలో నుంచి తిరిగి సజీవుడుగా లేచిన దినాన – దీనిని ఆచరించడం స్వాభావికమే, ప్రభు బోజనం, ప్రభువు యొక్క బలియాగమునకును (భూతకాలం) మరియు ఆయన రాకడకును (భవిష్యత్తు కాలము) క్రమ ప్రకారమైన స్మరణగా ప్రయోజనపడుతుంది. ప్రతి క్రైస్తవుడు తన దృష్టిని నిత్యత్వ విషయాల మీదనే కేంద్రీకరించి యుంచడానికి ఈ సహాయం వానికి అవశ్యకమైనదై యున్నది.

1 కొరింథీయులకు 11:20లో పౌలు, "మీరందరు కూడివచ్చుచుండగా మీరు ప్రభుఉ రాత్రి భోజనము చేయుట సాధ్యము కాదని" చెప్పాడు.[73] ఈ క్రైస్తవులు ప్రభు రాత్రి బోజనము కొరకు సమావేశమగుచుండిరి, కాని వారి రాష్ట్రములు విభజింపబడినవై యుండినందు వలన దీనిని సరైన విధంగా ఆచరించడం వారికి అసాధ్యమయ్యింది. క్రొత్త

నిబంధన ప్రకారమైన సంఘమును మనము పునరుద్ధరించుచున్నట్లయితే, ప్రభు భోజన సంస్కారాణచరణ అభ్యాసమును కొనసాగిస్తూ దానిని సరైన విధానంలో ఆచరించడం, ఈ రోజుల్లో మనకు ఇదివరకటి కంటె తక్కువ ప్రాముఖ్యతగల విషయమవుతుందా? కాదు, కదా?

**తెర వెనుక, దైని కెదురుగా, ప్రజలు (9:3)**

ప్రధాన యాజకుడు తెరలు మరియు ధూప ధూమం వెనుక దాగియున్న తన పనులను తాను చేసుకుంటున్నాడు. యేసు బహిరంగముగా సిలువవేయబడ్డాడు. ఆయనకు విరోధమైన అపవాదును సకల జనులు అర్థంచేసుకొనునట్లు, అది మూడు భాషల్లో వ్రాయబడింది. ఆయన బాహాటంగా అపహసింపబడ్డాడు. అలాగైతే, మనము ఆయన యెడల ప్రదర్శించాల్సిన మన ప్రతిస్పందన సహితం బాహాటమైనదై యుండవలసిందేననేది దీని అర్థమా? James T. Draper, Jr., ఇలాగే ఆలోచించాడు:

> దేవుని యెడల మనకున్న నిబద్ధతలు బహిరంగముగా ప్రదర్శింపబడవలెననేది మనకొక అనుస్మృతియై యుంటున్నది ... లేవీయ విధానం, వారు తమ హృదయాలను యేసు క్రీస్తునకు అప్పగించుకున్నారని, ఈ రోజుల్లో బాప్తిస్మము తీసుకొనువారు బహిరంగముగా ఇతరుల యెదుట ఒప్పుకుంటున్న విషయం యొక్క పూర్వానుభవమై యుండింది.[74]

యేసు బహిరంగముగా బల్యర్పణ చేయబడినట్లే, మనము ఆయన చేత రక్షింపబడుటకు మన విశ్వాసమును బహిరంగముగా సమస్త జనుల యెదుట ఒప్పుకొనవలెను (1 తిమోతి 6:12–14; రోమీయులకు 10:9, 10).

**పలకలు మరియు మన్నా (9:4)**

పది ఆజ్ఞలుండిన పలకలు, మన్నా యొక్క అవశేషములతో కూడ, దేవుడు అరణ్యములో తన ప్రజల పట్ల కలిగియుండిన ప్రేమపూర్వకమైన శ్రద్ధకు స్మారక చిహ్నములై యుండినవి. ఈ రోజుల్లో ఆయనకు మన యెడల గల ప్రేమ వాటిని మించిన సాధనముల ద్వారా జ్ఞాపకం చేసుకొనబడుతుంది; పాత నిబంధన సంబంధమైన ఏ భౌతిక వస్తువునైనను మించినదైయున్న క్రీస్తు మరణం మనకున్నది. క్రీస్తు తన మరణము ద్వారా చేపట్టిన చర్యనుబట్టి, "మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా మనము దేవుని యందు అతిశయపడుచున్నాము" (రోమీయులకు 5:11).

**గుడారము యొక్క మినహాయింపు (9:6, 7)**

నిశ్చయముగా, దేవునికి సన్నిహితుడు కావాలని ప్రతి క్రైస్తవుడు కోరుకొంటాడు. మనము దేవునికి ఎలా సన్నిహితులమగుటకు ఏం చేయాలో మనకు తెలియదు, కాని పాత నిబంధన ప్రకారం నిర్బంధములు మరియు పరిమితులన్నిటి మూలాన అది దాదాపుగా అసాధ్యమై యుండింది. దేవునితో కూడ సన్నిహితమైన సంబంధం కలిగియుండు ప్రత్యేకార్హతను బహు కొద్ది మంది అనుభవించారు. యాజకులు మాత్రమే పరిశుద్ధ స్థలములోనికి ప్రవేసింపనర్హులై యుండిరి. ప్రజలు కళంకులై యుండి, నాశనమయిన

పాపులనే సత్యమును ఇది తీవ్రతరం చేసింది. ప్రధాన యాజకుడు సహితం పాపియై యుండెను;్తని పాపములు (సాంకేతికపరంగా) నిర్మూలింపబడనంత వరకు ఆయన సహితం ప్రతి యేట అతి పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశింపలేకపోయాడు దేవుని సన్నిధిని దూరముగా ఉంచినదనియు, ప్రాయశ్చిత్త దినాన కూడ నొక్కివక్కాణింపబడింది.

ధర్మశాస్త్రము ప్రకారమైన ఆరార్ఘన విధానమంతటి చాలమిది ఈ పరిస్థితి చూపించుచున్నది. యాజకులు మరియు దేవుని ఆరాదింతు ఇతరుల మధ్య గల వితక్షణ క్రొత్త నిబంధనలో తొలగింపబడింది. బహిరంగ ఆరాధనను నడిపించడంలో పాల్గొనడానికి ప్రతి పురుషుడు అర్హుడై యున్నాడు. నాయకత్వ పాత్రలు వహించుటలో కాకపోయినప్పటికిని, ఆరాధనలో పాల్గొనడానికి స్త్రీలు సహితం అర్హులై యున్నారు (1 తిమోతి 2:8-15 చూడుము). సంఘములోని సభ్యులు వహించగల వెవ్వేరు సేవా పాత్రలున్నవి - పెద్దలు, డీకనులు, మరియు సువార్తీకులు - కాని వీరిలో ఏ ఒక్కరైనను మనకును దేవునికి మధ్యవర్తులుగా ప్రవర్తించరు. కొందరు పూర్తికాల సువార్తీకులై యున్నారు, బోధించడమనేది లేక ఉపదేశించడమనేది వారి కార్యభారమై యున్నది, కాని ఇతరులు కూడ బోధించుటకును మరియు ఉపదేశించుటను ఇది నిరోధించదు. ప్రతి క్రైస్తవుడు ప్రార్థించవచ్చు, పాడవచ్చు. ఇయ్యవచ్చు, మరియు దేవుని ఆరాధిస్తూ ప్రభు భోజనములో పాల్గొనవచ్చు.

**పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశమార్గము (9:8)**

బైబిలు గూర్చి యింకా ఎక్కువ తెలుసుకోవాలని వారు ఆసిస్తున్నట్టు ప్రజలు తరచుగా చెప్పుచుందురు; కాని వారు బైబిలును ఆధారం చేసుకొని రచింపబడిన పుస్తకములు చదువరు, లోతుగా అధ్యయనము చేయుచుండు బైబిలు తరగతులకు హాజరు కారు, లేదా ప్రసంగములను జాగ్రత్తగా వినరు. జాగ్రత్తగా అధ్యయనం చేయడానికి అవసరమైన మూల్యం చెల్లించకుండానే అనేకులు దేవుని గూర్చి తెలుసుకోవాలని ఆశిస్తారు. "... గనుక మీరేలాగు వినుచున్నారో చూచుకొనుడని" యేలు సెలవిచ్చాడు (లూకా 8:18). మన సొంతగా ఏ బల్యర్పణయైనను చేయకుండానే మనము పరిశుద్ధస్థలములోనికి వెళ్లి దేవుని కలుసుకోవాలని ఆశిస్తుంటాము, కాని అది అంత సులభం కాదు. "నేను దేవుని కనుగొనునట్లు నాకు సహాయం చేస్తారా?" అని, దేవుని వాక్యమును సవివరంగా తెలుసుకోడానికి తనను తాను శ్రద్ధాభక్తులతో అప్పగించుకొనువాడు ప్రశ్నించడు ఏలయనగా వాడు ఆయనను అదివరకే కనుగొన్నాడు. అనేక లేఖనములను కంఠస్థం చేయువారు ఎల్లప్పుడు అత్యంత భక్తిపరులై యుండనవసరం లేదు, కాని వాని ప్రస్తుత పరిస్థితికి లేదా శోధనకు సరిపడే వాక్యభాగమును గూర్చి ఆలోచించగలవాడే, ఒకడు దేవునికి ఎలా దగ్గరగా ఉండగలడో యను విషయంలో బైబిలును జాగ్రత్తగా అధ్యయనము చేయని లేదా ప్రసంగములు సరిగా వినని వాని కంటె గొప్ప అవగాహన కలిగియున్నాడని మాత్రం నేను బాగా ఒప్పింపబడ్డాను. ఒకసారి ఒక స్త్రీ ఒక బోధకునితో, "నేను నీ మాదిరిగ బైబిలును తెలుసుకోడానికి నా సగం ఆయుష్షునైనా ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని అన్నది. అందుకాబోధకుడు, "నా మంచి సహోదరీ, ఔనమ్మా, నీవు చెల్లించాల్సిన మూల్యం సరిగ్గా అదేనమ్మా" అన్నాడు. మనము లేఖనములను అధ్యయనము చేయలేనంతగా మన పనుల్లో ఎన్నడునూ నిమగ్నము కాకుడదు. "మనము బైబిలులోని గ్రంథపాఠమును అధ్యయనము చేయాల్సిన అవసరమే లేదు. అదంతా మనకు

తెలుసునని" చెప్పిన ఒక సంఘ నాయకుని మాటల ద్వారా ఇంత కంటె ఘోరమైన పరిస్థితి బయటపడింది. తనను తను "ఆమోదింపబడినవాడుగా" కనుపరచుకొనగోరువాడు ఎవరైనా సరే, "అధ్యయనము" చేయవలెను (కెజెవి), లేక "జాగ్రత్తపడవలెను" (2 తిమోతి 2:15). సత్య వాక్యమునుళళ సరిగా ఉపదేశించునట్లు నేర్చుకొనడానికి తగుమాత్రపు జాగ్రత్త అవసరమై యున్నది. సంబంధిత వివరాలు లేక విషయాలు సంపూర్ణంగా మనకు ఎన్నటికినీ తెలియవు; కాని వాక్యమును ఎక్కువగా నేర్చుకొనుట ద్వారా, మనము కృపాసనము నొద్దకు ధైర్యముతో చేరుకొనగలము (హెబ్రీయులకు 4:15).

మనము దేవునితో సన్నిహిత సంబంధం కలిగియుండటానికి మనకు నిజముగా అవసరమైనయున్న సమస్తము మనకు క్రీస్తునందు సమకూర్చబడి యున్నది (మత్తయి 6:33; ఫిలిప్పీయులకు 4:10-14). మనము దేవునికి సమీపంగా ఎదుగునట్లు ఆయనను ఆత్మతోను సత్యముతోను ఆరాధించాలని ఆశిస్తాము. దేవుని ఆరాధించువారు ఆయనను అత్మతోను కోరుచున్న విషయాన్ని యేసు సమరయ స్త్రీతో చెప్పాడు (యోహాను 4:23, 24). క్రీస్తు బలియాగమును అంగీకరించడం, దేవుని కనుగొనడానికిగల మార్గమై యున్నదని హెబ్రీ పత్రిక మనకు తెలియజెప్పుచున్నది.

**పాత నిబంధన సంకేతములు (9:10)**

బైబిలులోని నమూనాలు మరియు నమూనాల మూలముల గూర్చిన పాఠములు ఒకప్పుడు క్రమము తప్పక చెప్పుకొనబడుచుండినవి. పాత నిబంధన, క్రొత్త నిబంధనలోనికి ఎలా మిళితమైపోతుందో పదే పదే పరికించి చూడటం మన విశ్వాసమును బలముగా బలపరచు అద్భుతకరమైన అనుభవమవుతుంది, ఈ రెండూ కూడ ఒకే దేవుడు మరియు ఒకే **ఆత్మ** ద్వారా కలిగినవనే స్పష్టమైన సందేశాన్నిస్తాయి. ఏది ఏమైనా, పాత నిబంధన చరిత్రలోని ప్రతి సంఘటన లేక ధర్మశాస్త్రము ప్రకారం దేవునిని ఆరాధించుటకు సంబంధించిన ప్రతి విషయము యొక్క అర్థమును గూర్చి వింతైన అభిప్రాయాలను మనము ఆవిష్కరించకూడదు. ఇట్టి ఆరాధన గూర్చిన అపాయమును Philip Edgcumbe Hughes బహు చక్కగా వ్యక్తం చేసాడు: "... చిహ్నాత్మకమైన ప్రాధాన్యతలను వెదకడం తప్పు కాదు. కాని దానికి కొన్ని పరిమితులుండాలి, లేదంటే అది సకల విధాల మితిమీరిన అర్థవివరణములకు ఊహాగానాలకు దారితీస్తుంది, తరచుగా దారితీసింది కూడ."[75]

మన అధ్యయనములను సంపన్నమైనవిగా చేయడానికి లేఖనములలో చాలినంత సూచింపబడింది. యెషయా గ్రంథం 7వ అధ్యాయంలో ఒక శిశువు జన్మించునని ముందుగా తెలియజెప్పబడిన విషయం యూదా దేశం విడుదలను సూచించుటయేగాక, క్రీస్తు కన్యక గర్భమున జన్మించుట గూర్చి అతి గొప్ప, ద్వితీయ శ్రేనికి చెందిన అర్థమును తెలిపింది (యెషయా 7:14; మత్తయి 1:20-23). యేసు విమోచకుడై యున్నాడను మాదిరిని మోషే ప్రదర్శించాడు (అపొస్తలుల కార్యములు 7:37; ద్వితీయోపదేశకాండము 18:15-18). ఇస్సాకు బల్యర్పణ క్రీస్తును మరియు ఆయన పునరుత్థానమును సూచించినదనే విషయం హెబ్రీ పత్రికలో చెప్పబడింది (హెబ్రీయులకు 11:17-19). ఏ నమూనాయైనా క్రొత్త నిబంధనలోని దాని నెరవేర్పు గూర్చిన ప్రతి వర్ణనలో ఒకే విధమైనదై యుండదనే విషయాన్ని మనస్సులో ఉంచుకోవాలి. మనము ప్రాధాన్యమైన, పోల్చబడదగిన విషయాలపై

మన దృష్టిని కేంద్రీకరించాలి.

ఏది ఏమైనా, ఈ హెచ్చరికను గమనించిన మీదట, ఆరాధించడానికి గుడారము లోనికి ప్రవేశింపక మునుపు బలిపీఠముపై అర్పణను అర్పించుటకును, ఒకడు సంఘములో సభ్యుడు కాకమునుపు మారుమనస్సు నొందుటకును మధ్య కొట్టవచ్చినట్టున్న సమానాంతరమును మనము చూడవచ్చు. యాజకుడు గంగాళములోని నీళ్లలో కడుగుకొనుట, క్రొత్త నిబంధన యాజకుడగుటకు ఒకడు నీటిలో బాప్తిస్మము పొందుటను చిత్రీకరించుచున్నది. వారమునకొక పర్యాయం పవిత్రమైన రొట్టెను విరుచుట, మనము ప్రతి వారము ఆచరించు ప్రభు భోజన సంస్కారమును సూచించుచున్నది, మరియు అతి పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించడానికి వెలుపటి పరిశుద్ధ స్థలము గుండా వెళ్లడం, పరలోకము లోనికి ప్రవేశించునట్లు సంఘములోనికి ప్రవేశించడానికి ముందుఛాయగా నిలుస్తున్నట్టు అగుపిస్తుంది. ఇవి ఎంతో చక్కని సాదృశ్యములై ఉన్నాయి; కాని బైబిలులో బయలుపరచబడిన "నమూనాలకును," మన సొంత సాదృశ్యములకును మధ్య గల తేడాను మనము వివేచించవలెను. నమూనాలు మరియు సాదృశ్యముల చేత సిద్ధాంతములు సోదాహరణంగా వర్ణింబడవచ్చు, కాని అట్టి వర్ణనలు వాటి మీద ఆధారపడినవై యుండకూడదు. మనము మన సిద్ధాంతమును క్రొత్త నిబంధనలోని సామాన్య వాక్యభాగములలో నుంచి తీసుకొని, మనము చెప్పదలచుకున్న విషయాలకు సాదృశ్యములను ఉదాహరణములుగా వాడుకొనవచ్చు.

**పానమునకు నియమము లేదా? (9:10)**

నాజీరుల (ద్రాక్షరసమును త్రాగకూడనివారు; సంఖ్యాకాండము 6:2–21) విషయంలో తప్ప, పాత నిబంధనలో అన్నపానములకు సంబంధించిన నియమములు లేకుండెనని కొందరు అనుకుంటుంటారు. ఇది మొత్తానికే నిజం కాదు. ధూపార్తులలో నుంచి అనధికారపూర్వకమైన వేరొక అగ్నిని తెచ్చుట ద్వారా నాదాబు మరియు అబీహు దేవుని ఆజ్ఞలను అతిక్రమించిన కొలది కాలమునకే (లేవీయకాండము 10:1–3), ద్రాక్షారసమును లేదా మద్యమును సేవించుట గూర్చి ఒక నియమము విధింపబడింది. గుడారమును సమీపించువారు దేవునిని బహు గంభీరంగా గౌరవింపవలెననియు, ఆయన యెడల "పరిశుద్ధుడుగా" వ్యవహరింపబడవలెననియు మోషే సెలవిచ్చాడు (10:3–7). నాదాబు మరియు అబీహు చేసిన ఆలోచనరహితమైన కార్యమునుబట్టి అగ్ని చేత దహింపబడ్డారు, ఈ ఇరువురు కుమారుల గూర్చి అహరోను విలపించకూడదనియు హెచ్చరింపబడ్డాడు (లేవీయకాండము 10:1–7).

తరువాత, పరిచారము చేయుచుండిన యాజకుల గూర్చి దేవుడు క్రొత్తదై యున్నదని స్పష్టమగుచుండిన ఒక నియమమును జారీచేసాడు. వారు గుడారములో పరిచారము చేయునప్పుడు "ద్రాక్షా రసమునుగాని లేదా మద్యముగాని" త్రాగ కూడదు (లేవీయ కాండము 10:8–11). అనగా, వారి ఆరాధనలో అనధికారపూర్వకమైన వస్సువును ఉపయోగించేటంత మూర్ఖులై యుండినప్పుడు, నాదాబు మరియు అబీహు మద్యము సేవించుచుండిరనే ధ్వనింపును ఇది సూచిస్తుంది. ఏ యాజకుడైనను మత్తెక్కినవాడై పరిచారము చేయకూడదని, దేవుని గూర్చిన ఇంగిత జ్ఞానము మరియు ఆయన యెడల చూపింపబడాల్సిన పూజనీయభావము వారిని నియంత్రించాల్సి వుండింది. మత్తెక్కియుండుట

వలన దేవుని ధర్మశాస్త్రము ఉల్లంఘింపబడిందనడానికి అదొక నెపము కాదు; గనుక వారు దోషులై యుండిరి.

ఇదే సూత్రము ఈనాడు కూడ వర్తిస్తుంది. ఉదాహరణ మద్యం సేవించి మోటారు వాహనమును తోలువాడు తన వాహనముతో ఎవరైన ఒకరి మరణానికి కారకుడైనప్పుడు, వాడు దానికి బాధ్యుడుగా ఎంచబడవలెను. ఎందుకనగా వాడు మద్యము సేవించుటకు మొదలుపెట్టక మునుపు, మద్యం సేవించి వాహనము వడిపిమట్లయితే దాని పర్యవసానమేమవుతుందో తెలిసేంత తెలివిగలవాడై యుండెను.

**క్రీస్తునకు అది అతిగొప్ప దినము (9:11, 12)**

ఆయన మరణ సమయంలో, ముప్పది సుదీర్ఘ సంవత్సరముల కంటె ఎక్కువ కాలం ప్రభువు తన తండ్రి సముఖమును ఎడబాసి యుండెను. ఇప్పుడు, ఆయన రక్తమును చిందించి మనకు విమోచనమును సంపాదించిన మీదట, ఆయన పరలోకమునకు మహిమలో తిరిగి వెళ్లాడు, ఇట్టి సమయంలో దేవదూతలు ఎంతగా ఆనందించియుందురో, ఎంత బిగ్గరగా హర్షధ్వానాలు చేసియుందురో! ఆయన ఇహలోకములో తన బృహత్కార్యమును ముగించిన తరువాత పరలోకమునకు తిరిగి వెళ్లిన నమూనా కీర్తనలు 24లో చూపింపబడియున్నది:

> గుమ్మములారా, మీ తలలు పైకెత్తికొనుడి
> మహిమగల రాజు ప్రవేశించునట్లు
> పురాతనమైన తలుపులారా,
> మిమ్మును లేవనెత్తికొనుడి!
> మహిమగల యీ రాజు ఎవడు?
> బలశౌర్యములుగల యెహోవా.
> గుమ్మములారా, మీ తలలు పైకెత్తికొనుడి
> మహిమగల రాజు ప్రవేశించునట్లు
> పురాతనమైన తలుపులారా,
> మిమ్మును లేవనెత్తికొనుడి!
> మహిమగల యీ రాజు ఎవడు?
> సైన్యములకధిపతియగు యెహోవాయే.
> ఆయనే యీ మహిమగల రాజు (వచనము 7–10).

యేసు నిజమైన మరియు మహిమాన్వితమైన గుడారము లోనికి ప్రవేశించాడు, అదే తండ్రి నివాసం. బైబిలు సంబంధమైన ఆకృతులకు తగినట్టు, యథార్థమైన సమస్త కనికరము పొంగి పొరలివచ్చు పీఠము, తండ్రి యొక్క కరుణా పీఠము మీద రక్తము ప్రోక్షింపబడుచున్నట్టుగా మనము ఆయనను చిత్రీకరించుకొనవచ్చు. "... వారి పాపములను ఇక నెన్నడును జ్ఞాపకము చేసికొనను" అంటూ తండ్రి ప్రతిస్పందించుచున్నాడు (యిర్మీయా 31:34). ఆలయమునకు వెలుపట నిలువబడియుండి ప్రధాన యాజకుడు వెలుపలకు వచ్చేంత వరకు వేచియుండుట, పరలోకమందలి ఈ సన్నివేశముతో పోల్చబడజాలదు!

**మనము దోషములోనే నిలిచియుండాల్సిన అవసరం లేదు (9:11, 12)**

మనమిప్పుడు దేవునికి దూరముగా ఉంచబడలేదు, కాని విశ్వాసముతో ఆయనకు

సన్నిహితులమై యుంటున్నాము. దేవుడు మనకు దూరములో ఉన్నాడని క్రైస్తవులు అనుకొనడానికి ఏ హేతువైనను లేదు (అపొస్తలుల కార్యములు 17:27, 28) లేక జీవితమంతా దోషబావంతోనే గడుపాల్సిన అవసరమూ లేదు. విమోచనాశక్తిగల యేసు రక్తము చేత మన దోషము తొలగింపబడింది! పౌలు వలె, అంతరంఘములో మనలను మనము పాపులంగరిలో ప్రధానులముగా పరిగణించుకున్నప్పటికిని (1 తిమోతి 1:15), మనము ఆనందంతో గానం చేయవచ్చు. పౌలు, వెనుక ఉన్నవాటిని "మరచి" ముందున్న వాటి కొరకై వేగిరపడచు భవిష్యత్తులో క్రీస్తు రాజ్యము విస్తరించుట కోసం ఆయన ప్రయాసపడ్డాడు (ఫిలిప్పీయులకు 3:12–16). దమస్కు మార్గంలో యేసును ఎదుర్కొనిన మీదట (అపొస్తలుల కార్యములు 9; 22; 26), ఆయన జీవితమే ఒక విరుద్ధోక్తి అయ్యింది: ఆయన క్షమింపబడిన, రక్షింపబడిన, విమోచింపబడిన పాపియై యుండెను. ఆయన గతంలో చేసిన తన మహాపరాధములను గుర్తించాడు; కాని తన పక్షాన క్రీస్తు చేసిన కార్యమునుబట్టి, గత పాపములు ఆయనను క్రుంగదీయునట్లు వాటిని ఆయన అనుమతించలేదు (గలతీయులకు 2:20).

ఈ మేలును అంగీకరించుట లేదా నిరాకరించుట, మన చేతుల్లో ఉన్నది. ఈ ఎంపికను మన కోసం మరొకరు చేయజాలరు. మనము "ఇచ్ఛయించువానిని రానిమ్ము" గుంపులో ఉన్నాము (ప్రకటన 22:17 చూడుము; కేజేవి). మనమే ఎంపిక చేసుకొనవచ్చు. మనము విశ్వసించినప్పుడు, మనము "దేవుని పిల్లలమగుటకు అధికారము" మనకియ్యబడుతుంది (యోహాను 1:12). మన హృదయంలో విశ్వాసం చోటుచేసుకున్నప్పుడు మనము అదివరకే రక్షింపబడితిమని కాదు, గాని రక్షింపబడుటకు మనము ప్రత్యేకార్హత ఇయ్యబడిందనేది ముక్య విషయమై యున్నది. ఒకడు ఒక బస్ టిక్కెట్టు కొనుక్కున్నంత మాత్రాన అది వానిని వాడు చేరాల్సిన మరొక పట్టణంలోని గమ్యస్థలమునకు చేర్చదు; దాని వానికొక సాధనమవుతుంది; ఏలయనగా ఆ టిక్కెట్టునుబట్టి వాడు బస్‌లో పయనించడానికి వానికి సర్వహక్కులుంటాయి. అదే విధంగా, విశ్వాసము మనకు ఆత్మసంబంధమైన రవాణా సాధన సౌకర్యమును సమకూర్చుతుంది. మనము ఈ జీవితంలో ఉన్నంత కాలం నిత్య రక్షణ గల చోటికి చేరుకొనము; మనము దానికి సంబంధించిన "నిరీక్షణతో" నిలిచియుంటాము (తీతు 1:2). నిత్యమైన గమ్యస్థానము చేరుకొనడం మన చేతుల్లో ఉన్నది. క్రీస్తు యెడల మనము ప్రదర్శించు విధేయత మరియు విశ్వసనీయత, మనము వెళ్లి ఆయనతో కూడ నుండు విషయమై మనకు హామీనిస్తాయి (హెబ్రీయులకు 5:8, 9).

**ఈనాడు విమోచన ఏమైయున్నది? (9:12)**

"విమోచన" అని అర్థమిచ్చే పదం *lutrōsis*, బానిస వ్యాపార స్‌బంధంగలదై యున్నది. ఏసయనగా చెరపట్టబడిన ఒక బానిసము స్వేచ్ఛా లోకంలోనికి విడిపించు విషయానికి అది అన్వయింపబడింది. ప్రపంచంలోని అనేక దేశాల్లో, బానిసత్వమనేది గతంలో ప్రబలముగా అభ్యసింపబడింది, కాని అది కలుగజేసిన భయభీతులను మరియు ఒకని గౌరవమును కించపర్చునట్లు చేసిన పర్యవసానములను మనము ఎన్నటికినీ సమూలంగా నిర్మూలించజాలము.

"క్రైస్తవుడు" అనే నామము ధరించిన ప్రతి ఒక్కడు జాతి విచక్షణా అవశేషములను

జయించడానికి యుద్ధవాతావరణ కార్యకలాపములకు పాల్పడకూడదు. సకల జాతులకు సంబంధించిన “సహోదరుల” మధ్య సమానత్వమును సాధించడానికి Martin Luther King, Jr., అహింసా పద్ధతిని ప్రతిపాదించాడు. యేసు క్రీస్తు చేత సమకూర్చబడిన విమోచన సకల జనులను స్వతంత్రులనుగా చేస్తుంది. మనము ప్రతి విషయంలోను మన జీవిత విధానం కొరకు యేసు ప్రదర్శించిన మాదిరినే అనుసరించాలి. ఆయన ఉపదేశములు బంధవిముక్తిని మరియు స్వతంత్రమును సంపాదించు మార్గములో మనలను నడిపిస్తాయి.

సమస్త క్రైస్తవులు స్వతంత్రులై యున్నారు, ఏలయనగా క్రీస్తు, “తన స్వరక్తమిచ్చి” మన కోసం “నిత్య విమోచనమును సంపాదించాడు.” దీనికి కృతజ్ఞతగా, మనము క్రీస్తునకు సంపూర్ణ వినయముగల దాసులముగా, ఆ మాటకొస్తే ఖైదీలముగా, జీవించడానికి ఎన్నుకొనవలెను (ఎఫెసీయులకు 4:1–3 చూడుము).

**“రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదు” (9:13–22)**

ఈ వాక్యభాగము సువార్త కథలోని ప్రధానాంశమును అనగా విమోచన గూర్చిన వివరములను మనముందుంచుతుంది. అది తెలియజెప్పుతున్న విషయం స్పష్టంగా ఉన్నది: రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదు (వచనము 22). పత్రిక మరియు బైబిలంతటిలోని ప్రధాన ఇతివృత్తము ఇదే అని మనము చెప్పుకొనవచ్చు. మనలను రక్షించేది మన మంచితనము కాదు; యేసు రక్తం ద్వారానే రక్షణ ప్రాప్తిస్తుంది. “ఆయన మరణము పొందినందున” విమోచనము అందుబాటులో ఉంటున్నదని 15వ వచనం చెప్పుతుంది.

“రక్తము దేహమునకు ప్రాణమని” అని పాత నిబంధన బోధించింది (లేవీయకాండము 17:11, 14). “చెడిపోయిన రక్తం” శరీరంలో నుంచి తీసివేయబడాలనే అభిప్రాయాన్ని పంతొమ్మిదవ శతాబ్దములోనే వైద్యులు రద్దు చేసారు, George Washington మరణానికి ఈ భావనయే పాక్షికంగా బాధ్యత వహించింది. వైద్య విజ్ఞానశాస్త్రం పురోగమించుటతో, రక్తమును ఎక్కించుట ద్వారా అనేకుల ప్రాణాలు కాపాడబడుతున్నాయి.

వారి రక్తంలో ఒకే అరుదైన జబ్బుండిన ఒక సహోదరుడు మరియు తన సహోదరి గూర్చి Robert E. Coleman, *Written in Blood* అనే తన పుస్తకంలో ఇలా చెప్పుతున్నాడు. ఇద్దరూ జబ్బుపడ్డారు, సహోదరుజు కోలుకున్నాడు, కాని వాని సహోదరి కోలుకోలేకపోయింది. కాబట్టి, వ్యాధి నిరోధక శక్తిగల తన సహోదరుని రక్తము మాత్రమే తన సహోదరిని కాపాడగలదని వైద్యులు నిర్ణయించుకున్నారు. అతని సహోదరి ఎంత తీవ్రంగా బాధపడుచుండిందో ఈ పిల్లవానికి ఒక వైద్యుడు వివరించాడు; తన రక్తమును తన సహోదరికి ఎక్కించినట్లయితే, అతడు ఆమె ప్రాణాన్ని కాపాడినవాడవుతాడని ఆ వైద్యుడు చెప్పాడు. “అలాగైతే, నీ రక్తమునిస్తావా?” అని ఆ వైద్యుడు పిల్లవానిని ప్రశ్నించాడు. వణుకుతున్న పెదవులతోనే, “సరే, ఇస్తాను” అన్నాడు. ఆ పిల్లవానిని మరొక గదిలోనికి తీసికొని వెళ్లారు, తన రక్తం తన సహోదరికి ఎక్కించబడుట మొదలయ్యింది. ఒక అద్భుత కార్యం జరుగుతున్నట్టుగా, నెమ్మదిగా తన సహోదరి శరీరం ప్రాణంపోసుకున్నది. వెంటనే ఆ వైద్యుడు ఈ పిల్లవాడున్న గదిలోనికి వచ్చాడు, అప్పుడాపిల్లవాడు, “డాక్టర్ గారూ, నేనెప్పుడు చచ్చిపోతాను?” అని ప్రశ్నించాడు.[76] తన సహోదరికి తన రక్తమును ఇవ్వడం వలన వాడు చచ్చిపోతాడని ఆ పిల్లవాడనుకున్నాడు. గనుక ఆ పిల్లవాని పెదవులు వణికిపోయాయంటే,

ఆశ్చర్యమేమున్నది!

యేసు మన కోసం చేసింది ఇదే; సిలువ మీద ఆయన శరీరం అల్లాడిపోయి యుంటుంది. మన కోసం రక్తాన్ని ధారపోస్తే ఆయన మరణిస్తాడని ఆయనకు తెలుసు. మనము నిత్యమైన రక్తమార్పిడి (*blood transfusion*) పొందాము. ఆయనయందు విశ్వాసముంచిన క్రైస్తవులు యేసు రక్తం చేతనే రక్షింపబడ్డారు! ప్రశస్తమైన ఈ బహుమానమును మనము తక్కువ అంచనా వేయకూడదు (హెబ్రీయులకు 10:29 చూడుము). ఆహా, ఎంత అమూల్యమైన మూల్యమును ఆయన చెల్లించాడుకదా!

**అది ఆయన సొంత రక్తము (9:22, 25)**

సిలువ కథను చెప్పకుండా, మన రక్షణ కోసం యేసు రక్తము అవసరమై యుండిన విషయాన్ని పేర్కొనని ఏ సంఘమైనా లేక బోధకుడైన, వారు చెప్పేది వినడానికి అర్హులు కారు. 9:22లో రక్తము యొక్క ప్రాముఖ్యత ఏమిటో అగుపిస్తుంది: "... సమస్త వస్తువులు రక్తము చేత శుద్ధిచేయబడుననియు, రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును." ప్రధాన యాజకుడు పరిశుద్ధ స్థలములోనికి రక్తము తీసికొని ప్రవేశించాడనే విషయాన్ని 25వ వచనం మనకు గుర్తుచేస్తుంది. అనేకులకు, రక్తమంటే అదొక భయంకరమైన విషయం. కారుచుండు మన రక్తమును చూస్తేనే మనము వణికిపోతాము, మన ముఖం తెల్లబారుతుంది; మరణిస్తున్న మరొకరు రక్తమును చిందించడం చూచుట అది హృదయవిదారకరమైన విషయమవుతుంది. సరికదా, మరణబాధకు గురై మరణిస్తున్నవాడు అమాయకుడని తెలిసినప్పుడు మనకు కలిగే ఆ బాధ మరింత ఎక్కువవుతుందనేది ఎంతో నిజం. మన దేవుడు పాపమును అసహ్యించుకొనుచున్న దాని కంటె ఎక్కువగా మనము రక్తమును అసహ్యించుకొనదగు విషయమవుతుందా? పాపమంటే దేవునికి ఎంత భయంకరమైనదో సిలువ మరియు సిలువ మీద చిందింపబడిన యేసు రక్తం ప్రదర్శిస్తున్నాయి.[77] పాపము మరణమును కోరుతుంది, శరీరము తన రక్తమును కోల్పోయినప్పుడు మరణము సంభవిస్తుంది. మన పాపముల కొరకు మనము మరణిస్తే తప్ప, ఏ పాపములేని యేసు పాపులైనవారి కోసం మరణించాల్సి వచ్చింది (2 కొరింథీయులకు 5:18–21).

లేఖనములలో రక్తము, దౌర్జన్యపూరితంగా పోగొట్టబడు ప్రాణమునకు గురుతుగా ఉంటున్నది. రక్తము చిందింపబడిన బల్యర్పణ, అర్పింపబడినది అర్పణయై యుండుటకు అర్హమైనదైనప్పుడు – యేసు పాపము లేనివాడై యుండినందువలన ఆయన అర్హమైన అర్పణయై యుండిన విధంగా (1 పేతురు 1:18, 19; 2:21–23) – అది ప్రాణమును చేకూర్చు ఒక సాధనమును కలుగజేయగలదు మరియు కలుగజేసింది కూడ. రక్తము చిందింపబడిన అర్పణ అక్షరాలా మరొకరికి ప్రాణం పోసిందని క్రొత్త నిబంధన సూచించడం లేదు. విశేషంగా, క్రీస్తు మరణము మరియు ఆయన చిందించిన రక్తమునుబట్టి కలుగు మేళ్లు ఆయన భౌతిక ప్రాణం పోవుటకు హేతువయ్యాయి, కాని ఆయన అర్పణ సకల మానవులకు ఆత్మసంబంధమైన విమోచనా సాధనమును సమకూర్చింది.

కొన్ని సంవత్సరముల క్రితం, కొన్ని మతసంబంధమైన గుంపులు, యేసు రక్తము వలన కలిగిన ప్రాయశ్చిత్తమునకు సంబంధించిన ప్రస్తావనల నన్నింటిని వారి పాటల పుస్తకాల్లో

నుంచి తీసివేయాలని తీర్మానించాయి. ఎవరైనా సరే, ఏ కారణమునుబట్టియైనా సరే మరణించకూడదని ఆశించిన ఆధునిక, దయగల హృదయులైన సభ్యులకు ఈ ప్రస్తావనలు అధికంగా అభ్యంతరములు కలుగజేయుచున్నవని వారు ఎంచారు. (మానవులకు వలెనే, జంతువులకు సమాన హక్కులున్నాయి, గనుక మరొకరి ప్రయోజనము కోసమని అవి చావకూడదని కూడ కొందరు ప్రతిపాదించారు.) రక్తము చిందింపబడుట వారికి అసభ్యకరమైన సభ్యతగా అగుపించింది; అది వారి ఇంద్రియ గోచరములకు అల్పమైనదై యుండింది. నరకము, తీర్పు, మరియు పాపమునకు సంబంధించిన సకల విషయాల గూర్చి ఈ గుంపులకు చెందినవారు ఆతోధికంగా చాలా తక్కువగా బోధించారు. "ఎక్కువగా వారికి తీర్పును గూర్చిన నమ్మకం లేదని కాదు, కాని వారి శ్రోతలు తీర్పును గూర్చిన అంశాన్ని తట్టుకోలేకపోతున్నారు గనుక," ఈ రోజుల్లో బోధకులలో అనేకులు తీర్పు గూర్చి అంతగా బోధించరని ఇటీవలి సౌవార్తీకరణ సమూహమునకు సంబంధించిన ఒక మాస పత్రిక సూచించింది.[78] అదే విధంగా, మనము ఇతరులకు అభ్యంతరం కలుగజేస్తామేమో అని మనము భయపడుటనుబట్టి సంఘములో అగుపించు పాపము అంతగా గద్దింపబడకపోవచ్చు. పాపము ఆక్షేపనీయమైనదే! అందు నిమిత్తము దేవుని అద్వితీయ కుమారుడు తన రక్తమును మూల్యంగా చెల్లింపవలసి వచ్చింది!

పాపప్రాయశ్చిత్తము కొరకు అర్పింపబడవలసి వచ్చిన అతి గొప్ప అర్పణ – క్రీస్తు రక్తము – విషయంలో మనము రాజీపడినప్పుడు, పాపము గూర్చి బోధించుట విషయంలో మనము శీఘ్రముగా రాజీపడుదుము, గనుక సంఘము స్వధర్మభ్రష్టత్వము లోనికి వెళ్లిపోతుంది. "మీ సంఘం, న్యాయబద్దీకరణవాద సంఘం! సభ్యుల నుంచి మీరు మరీ ఉన్నతమైన ప్రమాణములను ఆశిస్తున్నారు. మీరు పాపులను క్షమించడం లేదు గనుక మీరు క్రీస్తును పోలినవారు కారని" అందరూ అంటారేమో, లేదా అనుకుంటారేమో అని మనము పాపమును ఖండించుట తప్పకూడదు. మనము బైబిలు సంబంధమైనవారమై యుండాలని ప్రయత్నించనప్పుడు, బోధలు చేయడం దేనికి? పశ్చాత్తాపపడువారి యెడల మనము దయగలవారమై వారిని అక్కున చేర్చుకోవాలి, కాని పాపము దేవునికి కలుగజేయుచున్నంతటి భయభ్రాంతులను మనకు తలుగజేయనిదై యుండునంతగా సౌమ్యము కనుపర్చువారమై యుండకూడదు.

### పాపమును వదులుకొనడం ఎలా (9:26)

ప్రభుత్వము చేత ఆమోదింపబడిన తీర్మానము ప్రకారమైన ఏ చట్టమైనను, అంతే గాక న్యాయస్థానంలో అభియోగమును విచారించిన ఏ న్యాయాధిపతియైనను సంపూర్ణ క్షమాపణ ద్వారా పాపమును వదిలించజాలడు. ఒక హత్య సమర్థింపదగినదై యున్నదని న్యాయాధిపతి తుది తీర్పును జారీచేయవచ్చు, కాని మరొకని చంపినందుకు నిందితుడు యింకను వాని మనస్సులో అపరాధిత్వ అనుభూతిని కలిగియుండవచ్చు. మానవ క్షమాపణ అపరాధిత్వ భావమును క్షమించజాలడు లేదా దానిని తొలగించజాలదు. ఇతరుల చర్యల గూర్చిన ఏ ఒక్కరి ఒప్పుకోలైనను నిజమైన క్షమాపణను చేకూర్చజాలదు లేదా ఆ నిందను తొలగించజాలదు. దారుణంగా పాపము చేసి వారి కుటుంబములను నాశనము చేసికొనినవారు, వారు కలుగజేసిన హాని వలని అపరాధిత్వ అనుభూతులను

తొలగించజాలరు. పాపిని దేవుడు మాత్రమే క్షమించగలడు మరియు అక్కున చేర్చుకొనగలడు, గనుక ఆయన ఈ విషయంలో మారుమనస్సును ఆశిస్తాడు (లూకా 13:3, 5). పాపులను ఆయన క్రీస్తు ద్వారా, మన గ్రంథ పాఠము ప్రకారము, "తన్నుతానే బలిగా అర్పించుకొనుట వలన పాపనివారణ చేయుటకై" వచ్చినవాని ద్వారా క్షమిస్తాడు. దేవునికి వేరుగా మనము మన అపరాధిత్వ అనుభూతులను ఎన్నడును తొలగించుకొనజాలము. ఆయన యందు మాత్రమే సంపూర్ణ క్షమాపణ ప్రాప్తిస్తుంది. మన సొంతగా, దాని స్మరణను చెరిపివేయడానికి మనము మొదలుపెట్టజాలము.

**చిట్టచివరి నియామకం (9:27)**

మరణమనేది, మనమందరము అనుభవిస్తునైయున్న నియామకమై యున్నది. "మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను." ఈ నియామకము నుంచి తప్పించుకొనగల మార్గము లేదు. వారి జీవితాల్లో సమస్తము సౌకర్యవంతంగా సాగుతున్నంత వరకు కొందరు ఈ నగ్నసత్యాన్ని మర్చిపోతున్నట్టున్నారు. ఆ సంవత్సరం పంటదిగుబడి సమృద్ధిగా ఉండిన మనుష్యుని గూర్చి యేసు టెప్పాడిఉ. ప్రభువు కోసం యింకా ఎంత ఎక్కువగా ఇవ్వవచ్చునని ఆలోచించడానికి బదులుగా, వాడు తన విశ్రాంత సమయంలో నిర్వహించనై యుండిన విందు గూర్చియు, మున్ముందుండిన ప్రశాంత సమయముల గూర్చి మాత్రమే ఆలోచించాడు. పెట్టుబడులు పెట్టుట గూర్చి గాని లేదా దివాలా తీయడం గూర్చిగాని వాడు చింతించలేదు. వాడు ధనవంతుడై యుండెను. వాడు తనుకు తానే ఆర్థిక సలహాలను ఇచ్చుకొనునంతటి చురుకైనవాడై యుండెను. ఒక వ్యవసాయదారుడుగా, వానికి అవసరమైనదెల్లా, సంవత్సరాల తరబడి తన బ్రతుకును కొనసాగించడానికి అవసరమయ్యే తన పంటను దాచుకోడానికి చాలినన్ని గోదాములుంటే చాలు, వాడు తీసుకున్న నిర్ణయము కూడ అదే. ఏది ఏమైనా, వాడు గొప్ప పఞరపాటు చేసాడు, మొదటికే మోసపోయాడు. "వెఱ్ఱివాడా! యీ రాత్రి నీ ప్రాణము నడుగుచున్నాను" అంటూ దేవుడు వానితో వాస్తవంగా మాటలాడాడు (లూకా 12:15–21).

**కేవలము ఒకే ఒక్క తీర్పు (9:27, 28)**

9:27లో "పైకెత్తబడుటకు" ఒక నిర్దిష్ట సమయం ఎందుకు కేటాయింపబడలేదు? ఇలాంటి సంఘటన ఏదీ సంభవించదనా? "మేఘముల మీద కొనిపోబడుదుము" ("పైకెత్తబడుట" యొక్క ఆదిమ ల్యాటిన్ అర్థం) అనే మాటలు 1 థెస్సలొనీకయులకు 4:17లో అగుపిస్తాయి (వచనములు 13–18 వరకు చూడుము). పరిశుద్ధులు "సదాకాలము ప్రభువుతో కూడ ఉండునట్లు" "మేఘముల మీద కొనిపోబడుదురు." మూడున్నర లేదా ఏడు సంవత్సరముల తాత్కాలిక కాలము పేర్కొనబడలేదు. దయచేసి వాక్యభాగమును మరొక పర్యాయం చదువండి! అది అరుదుగా ఒక "రహస్యము మరియు మౌన" సంఘటనయై యున్నది. ఈ వాక్యభాగము విషయంలో, వెయ్యేళ్ల పరిపాలనకు ముందటి కాలమును గూర్చి వాదించువారి అభిప్రాయములు నిజముగా వింతైనవిగా ఉంటున్నాయి.

యేసు తీర్పు తీర్చడానికి వస్తాడు కాని, మరొకసారి బలియగుటకు కాదు. ఆయన మరొక పర్యాయం బలి కావలసి యున్నట్లయితే, ఆయన చేసిన తొలి బలియాగము

చాలనిదవుతుంది (వచనము 27). సకల మానవులకు ఒక అంత్య తీర్పు ఉంటుందనే అభిప్రాయం సామాన్యంగా తృణీకరింపబడుతున్న ఉపదేశమై యుంటున్నది, అట్లయినను బైబిలులో దీనికి సంబంధించిన కొన్ని సత్యములు మామూలు మాటల్లో తెలియజెప్పబడినవి (యోహాను 5:28, 29; 12:48; అపొస్తలుల కార్యములు 17:30, 31; 2 కొరింథీయులకు 5:10; ప్రకటన 20:11-15). రానున్న తీర్పు గూర్చి పౌలు పలికిన మాటలు విన్న ఫేలిక్సు మిగుల భయపడిపోయాడు (అపొస్తలుల కార్యములు 24:25). మనము ఈ లోకములో అనుభవించేదే ఆ ఒకే ఒక్క తీర్పైయున్నదని ఆయన ఆలోచించినట్లయేయితో ఫేలిక్సు అంతగా భయపడిపోయెడివాడేనా? అంతిమ సార్వత్రిక రక్షణ గూర్చి పౌలు చెప్పియుంటే, ఆయన వణికిపోయెడివాడేనా (కేజేవి)? పౌలు ఇటువంటి అభిప్రాయలేవీ బోధించలేదు.

యేసు అంత్య దినాన తిరిగి వస్తాడు (యోహాను 6:39, 40, 44). ఆయన నీతిమంతులను మృతులలో నుంచి లేపును మరియు ఇహమందు ఆయన చేపట్టిన తొలి కార్యము సూచించిన సంపూర్ణ రక్షణను తెచ్చును (వచనము 28). క్రైస్తవులు గత పాపముల దోశభావము నుంచి తక్షణ శుద్ధీకరణము పొందుదురు (2 పేతురు 1:9), ఏలయనగా ఈ మధ్యకాలములో మనము "నిత్యజీవమును గూర్చిన నిరీక్షణతో" (తీతు 1:2) నిలిచియుందుము. ఒక విధంగా, క్రీస్తునందుండి విశ్వాసము ద్వారా మనము ఈ జీవితమును ఇదివరకే కలిగియున్నాము; కాని ఈ జీవితము యొక్క సంపూర్ణమైన వాస్తవికత మనకు ఆయన మరలా వచ్చినప్పుడు అనుగ్రహింపబడుతుంది. మనము ఇప్పుడు, ఈ జీవితంలో, నిజముగా రక్షింపబడియున్నాము, గనుక క్రీస్తునందు నిలిచియుండునంత కాలము మనము నిత్యజీవము కలిగియుందుము. యోహాను 3:16; 5:24 చదువండి, మన రక్షణను కాపాడుకొనడానికి మనము "విశ్వాసముంచుచుండవలెనని" అచ్చటి క్రియా పదము యొక్క కాలము (tense) సూచించుచున్నది. మనము క్రీస్తునందు, విశ్వాసము ద్వారా, ఆయనలో మనమిప్పుడు కలిగియున్న రక్షణలో నిలిచియుండు పరిధిలో, నిలిచియుందుమని కొనసాగుచుండు మన విశ్వసనీయత మనకు అభయమొసగుతుంది. యోహాను 3:16 "నశింపక," లేక "నశించకూడదు" (కేజేవి) అనే మాటను వాడుచున్నది. ఒకడు విశ్వసించుచునే యున్నట్లయితే "నశించడు" అనే మాట సరైనదవుతుంది, ఏలయనగా నిత్యజీవమును కలిగియుండటానికి మరియు దానిని కాపాడుకోడానికి కావల్సింది ఇదే.

**యేసు కొరకు కనిపెట్టుకొని యుండుట (9:28)**

మన విశ్వాసము ఏమైయుండాలో అది అదే అయియున్నట్లయితే, ప్రభువు రెండవ రాకడ కోసం మనము ఆసక్తితో ఎదురుచూచుచుండవలెను. ఆ గడియలను మనము ఆనందముతో ఆహ్వానించాలి.

యౌవనులై యుండి జీవితాన్ని ఆనందంగా అనుభవిస్తున్నవారికి ఈ లోకంలో ఎదురయ్యే శ్రమల మూలాన దానిని విడిచిపెట్టి వెళ్లుట గుర్చి ఊహించుకొనడం కష్టమవుతుంది. ప్రపంచ సంఘటనలు - యుద్ధాలు, వ్యాదులు, ఉగ్రవాదము మరియు సహజ విపత్తులు - మనము పెరిగి పెద్దవారమగుచు, దీర్ఘాయుష్యును అనుభవించుచుండు కొలది వాటి వాస్తవములో మనలను దిగ్భ్రాంతులను చేస్తాయి. మన చుట్టూర ఎక్కడ చూచిన శత్రువులే అగుపిస్తారు. అనేకులు, దేవుని కోరికలకు బదులుగా సాతాను కోరికలను అనుసరిస్తూ,

క్రైస్తవ్యమును నాశనము చేయాలని చూస్తూంటారు. ఆర్థిక వ్యవస్థ విషయంలో మనము ఎల్లప్పుడు అనిశ్చయతలనే ఎదుర్కొంటుంటాము; ఆరోగ్యము, ఆనందము, మరియు మన పిల్లల విశ్వసనీయత; జీవితంలో వ్యక్తిగత సఫలీకృతము; మరియు ఇలాంటివే ఇంకా ఎన్నో అందోళనలను మనము ఎదుర్కొంటుంటాము. ఈ విషయాల్లో దేని గూర్చియైనను మనము దిగులుపడాల్సిన అవసరం లేదు ఎందుకనగా సమస్తమును చక్కపర్చడానికి క్రీస్తు రానైయున్నాడు. మన యెడల తప్పులు చేసినవారి పట్ల మనము వ్యక్తిగతంగా పగతీర్చుకోనాల్సిన పనిలేదు లేదా దెబ్బకు దెబ్బ తీయాల్సిన అవసరం లేదు, ఏలయనగా మన నిజానిజాలను నిరూపించువాడు దేవుడే (రోమీయులకు 12:18–21). పగతీర్చుట అది ప్రభువు పని; గనుక ఆ పనిని ఆయననే చేయనిద్దాము. పగతీర్చుకొనడమంటే మనము కీడు చేత జయింపబడినవారమైనట్లే. యేసు రాకడకై ఎంతో ఆసక్తితో ఎదురుచూచుచుండుట ఈ లోకంలోని కష్టలన్నిటికిని గొప్ప సమస్య పరిష్కార విధానమై యున్నది.

వారు తమ తలిదండ్రుల ద్వారా దేవుని ప్రేమను ఎరుగనందువలన దాదాపుగా ఆత్మహత్య చేసుకొనేంతటి భారము మోయుచున్న అనేక మంది యౌవనులను మనము మర్చిపోకూడదు. ఇతరులు, ఇంటిలోని ప్రేమ చేత ఉక్కిరిబిక్కిరి చేయబడుతున్నవారు, పెరిగి పెద్దవారైనప్పుడు పరిస్థితులేవైనా, వారు యేసునందలి విశ్వాసంలో విశ్వసనీయమైనవారుగా నిలిచియున్నట్లయితే ఆయన వారిని విజేతలను చేయునని ప్రతి పరిస్థిలోను మనము వారికి గుర్తుచేయబడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది (రోమీయులకు 8:28, 31–39).

**రెండవ తరుణం లేదు (9:27, 28)**

9:27, 28లో మరణము ఆ మీదట తీర్పు గూర్చిన వాంగ్మూలము, మరణము తరువాత రక్షింపబడుటకు మరొక తరుణము లేదని వెల్లడించుచున్నది. ప్రాయశ్చిత్త స్థలము, తిరిగి ఏదో ఒక రూపంలో పుట్టుట, లేక మరొక తరుణము గూర్చిన విషయమేదైనను బైబిలులో ఎక్కడా బోధింపబడలేదు. ఒకని మరణమున అది దేవుని నియామకమై యున్నది గనుక అది ఒక్కసారే జరుగుతుంది. సకల మానవులు (రెండవ రాకడ సమయంలో సజీవులుగా ఉండువారు తప్ప) కచ్చితంగా చచ్చిపోతారు, కాని సకల మానవులు తీర్పును ఎదుర్కొంటారనేది అంత కంటే ఎక్కువ నిశ్చయమైన నిజమై యున్నది.

---

సూచనలు

[1]Adapted from Neil R. Lightfoot, *Everyone's Guide to Hebrews* (Grand Rapids, Mich.: Baker Books, 2002), 114. [2]Robert Milligan, *A Commentary on the Epistle to the Hebrews*, New Testament Commentaries (Cincinnati: Chase and Hall, 1876; reprint, Nashville: Gospel Advocate Co., 1975), 309. [3]Lightfoot, *Everyone's Guide to Hebrews*, 115. [4]Simon J. Kistemaker, *Exposition of the Epistle to the Hebrews*, New Testament Commentary (Grand Rapids, Mich.: Baker Book House, 1984), 249. ఒక క్రొత్త ముసుగు, లేదా తెర, ప్రతి సంవత్సరము పాత దాని స్థానంలో ఏర్పాటుచేయబడిందని యూదు మత బోధకులు గ్రంథస్థం చేసారు, కాబట్టి దేవాలయపు తెర దానంతట అదే చినిగిందని చెప్పడానికి సందేహిస్తున్నారు. (Milligan, 312.) ఒకవేళ భూకంపం వచ్చినప్పటికిని, తెర పైనుండి క్రిందకు చినుగడం కంటె అది ఊగిసలాడుట ఎక్కువ సంభావ్యమని భావించడమవుతుంది. [5]ఈ పదము బైబిలులో అగుపించదు, కాని సంబంధిత అభిప్రాయము యెషయా 60:2; మత్తయి 17:5; లూకా 2:9; రోమీయులకు 9:4లో పరోక్షంగా ప్రస్తావింపబడింది మరియు Targums లో పేర్కొనబడింది. [6]"నిబంధన పలకలు" (వచనము 4) అనే వ్యక్తీకరణము "నిబంధన"లో పది ఆజ్ఞలు కచ్చితంగా

కలిసియున్నవిగా గుర్తింపబడుచున్నవి. NIVలో "ప్రాయశ్చిత విషయము" అని కలదు (9:5). [7]మన్నా పాత్ర మరియు అహరోను చేతికఱ్ఱ కూడ మందసములో ఉంచబడియుండినవని పాత నిబంధన నిర్ధిష్టంగా చెప్పడం లేదు. సరికదా, ఈ విషయం LXXలో ప్రకటితమై యున్నప్పటికిని, మన్నా పాత్ర బంగారముతో చేయబడిందని హీబ్రూ పాత నిబంధన కూడ పేర్కొనడం లేదు. ఈ భాషాంతరీకరణము సరైనదై యుండవచ్చు, లేదంటే దేవుడు ఇట్టి సమాచారమును హెబ్రీ పత్రిక రచయితకు బయలుపరచెడివాడే. [8]Josephus *Wars* 1.7.6; *Antiquities* 14.4.4; Tacitus *History* 9. [9]F. F. Bruce, *The Epistle to The Hebrews*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 188, n. 29. [10]నిర్గమకాండము 25:18–22; 29:43; సంఖ్యాకాండము 7:89; యెహెజ్కేలు 10:19, 20.

[11]Kenneth Samuel Wuest, *Hebrews in the Greek New Testament for the English Reader* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1951), 153. [12]గ్రంథపాఠంలో గుడారము లోనికి ప్రవేశించుట గూర్చిన విషయం చర్చింపబడుతున్నదనేది నిజమే, కాని గుడారము దేవుడు రూపొందించిన దానిని అనుసరించిన ఆరాధనా విధానముతో కూడ దేవాలయము యొక్క పవిత్రతకు సంకేతంగా నిలిచియుండినది. 9:6, 7లోని వర్తమాన కాలము, హెబ్రీ పత్రిక రచింపబడుచుండిన సమయంలో జరుగుచున్న చర్యయని సామాన్యంగా కొట్టివేయబడజాలదు. [13]ప్రధాన యాజకుడు ఆ దినాన నిర్వహించిన విధులు, ఆయన వస్త్రధారణ మొదలుకొని ఆయన అర్పించిన అర్పణలు, రక్తము ప్రోక్షింపబడిన విధానము, సాంబ్రాణి ధూపము చేయబడిన తీరు, పాపపరిహారార్థబలి యగు మేకను విడిపించుట వరకు (లేవీయకాండము 16), Gareth L. Reese ఒక మంచి, సంక్షిప్తమైన సారాంశమును తెలియజెప్పాడు. (Gareth L. Reese, *A Critical and Exegetical Commentary on the Epistle to the Hebrews* [Moberly, Mo.: Scripture Exposition Books, 1992], 147–48.) అజ్ఞానముతో (ఉద్దేశపూర్వకంగా గాక) చేసిన పాపములు క్షమింపబడవచ్చుననియు, ధిక్కరించిన పాపి ప్రజల నుండి వెలివేయబడవలెనని సంఖ్యాకాండము 15:27–31 చూపించుచున్నది. ప్రధాన యాజకుడు అతి పరిశుద్ధ స్థలము లోనికి పాపప్రాయశ్చిత్తార్థ దినాన ఒక్కసారి కంటె ఎక్కువ పర్యాయములు ప్రవేశించియుండవచ్చునని కూడ Reese సూచించాడు. (Ibid., 148, n. 40.) [14]*Mishnah Yoma* 8.9. [15]Ray C. Stedman, *Hebrews*, The IVP New Testament Commentary Series (Downers Grove, III.: InterVarsity Press, 1992), 95 [16]"సంకేతము" ("symbol") అనేది *parabolē* అయియున్నది, అది ఆంగ్లములో "ఉపమానము" అని అర్థమిచ్చు "parable" అని వ్రాయబడి యున్నది. "పోల్చుకొనబడు నిమిత్తము చెప్పబడిన విషయంతో కూడ తెలియజెప్పబడిన ఏదో మరొక విషయం" అని సూచించుచున్నది, కాని ఆ మాట చిహ్నాత్మకమైన ఏ రూపమునైనను సూచింపవచ్చు. ఇస్సాకును ఒక నమూనాగా అబ్రాహాము మృతులలో నుంచి పొందిన విధానం చెప్పబడిన సందర్భంలో ఈ పదము 11:19లో ప్రయోగింపబడి యున్నది. (Wuest, 155.) [17]Ibid. [18]Bruce, *Hebrews*, 196. [19]Raymond Brown, *The Message of Hebrews: Christ Above All*, The Bible Speaks Today (Downers Grove, III.: Inter-Varsity Press, 1982), 154. [20]Wuest, 156.

[21]Philip Edgcumbe Hughes, *A Commentary on the Epistle to the Hebrews* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 325. [22]Lightfoot, *Everyone's Guide to Hebrews*, 118. [23]Kistemaker, 248. ఇది ప్రస్తుతానికి సంబంధించిన సంగతనే విషయంలో F. F. Bruce సమ్మతించాడు. (Bruce, *Hebrews*, 327.) ఇచ్చట ఇదివరకే ఇచ్చట ఉన్న విషయాలు (NIV) అనే పదజాలము సర్వసాధారణంగా ఉత్తమమైన అనువాదమని గుర్తింపబడుతుంది. [24]Brooke Foss Westcott, *The Epistle to the Hebrews: The Greek Text With Notes and Essays* (London: Macmillan & Co., 1889; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973), 256. [25]ఇచ్చటి "హస్తకృతము కాని" (*acheiropoiētos*) అని అర్థమిచ్చుచున్న మాటలకు సంబంధించిన పదము పౌలు చేత 2 కొరింథీయులకు 5:1లో, మరియు ఇచ్చటి వలెనే, వ్యతిరేకార్థమైన ఒక పూర్వప్రత్యయముతో ప్రయోగింపబడింది. ఇదే పదము మరొక చోట, మార్కు 14:58, అపొస్తలుల కార్యములు 17:24, హెబ్రీయులకు 9:24, మరియు కొలొస్సయులకు 2:11లో కూడ ప్రయోగింపబడింది. అదొక సంయుక్త పదమై యున్నది, పాకంగా "చేయుటకు" అని అర్థమిచ్చు మాట నుంచి పుట్టింది. సొలొమోను, తాను ప్రేరేపింపబడి ప్రజా నాయకులకు రచించిన మాటల్లో, దేవుడు నూతన దేవాలయములో నివసింపడని గుర్తుచేసాడు (2 దినవృత్తాంతములు 6:18). [26]ఆయన అక్షరాలా తన రక్తమును పరలోకమునకు తీసుకెళ్లాడని ఇది సూచించలేదు. (Bruce, *Hebrews*, 200.) భౌతికపరంగా చెప్పుకున్నట్లయితే, ఆయన రక్తము బిందువులుగా నేల మీద పడింది ఏది ఏమైనా, ఆయన తన ప్రాణమును అర్పించుటకు ఇష్టపడుచుండెను గనుక, ఆయన అర్పణ పరలోకములో అంగీకరింపబడింది. (Wuest, 158–59.) [27]ఈ సంస్కారము, ఆరాధించువాడు తన పాపము గూర్చి ఆలోచించునట్లును, ఆత్మసంబంధమైన స్నానమునకుగల అవసరతను గుర్తించునట్లును, దేవుడు దానిని సమకూర్చునని గ్రహించునట్లును చేసినది. (Reese, 153.) [28]"ప్రోక్షించుట," పాత నిబంధనలో ఎల్లప్పుడు రక్తముతోనే చేయబడింది, నీళ్లతో

చేయబడలేదు, మరియు దానికిని క్రొత్త నిబంధనలోని బాప్తిస్మమునకును సంబంధమేమీ లేదు. [29]సంబంధిత పదము "క్రీస్తు యొక్క దైవికమైన స్వభావము" అని అర్థమిచ్చుచున్నదని Milligan ఉల్లేఖించాడు (Milligan, 325–27). Westcott, 261, and Hughes, 358–59లో ఇదే విధమైన దృష్టికోణములు వ్యక్తము చేయబడినవి. [30]Neil R. Lightfoot, *Jesus Christ Today: A Commentary on the Book of Hebrews* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 172.

[31]Bruce, *Hebrews*, 205. [32]Donald Guthrie, *The Letter to the Hebrews: An Introduction and Commentary*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1983), 189. [33]నిర్మలమైన మనస్సాక్షి గూర్చి మరొక పర్యాయం 13:18లో ప్రస్తావింపబడింది, అచ్చట రచయిత పాఠకులు తన కోసం మరియు తన జతపనివారి కోసం ప్రార్థించాలని మనవి చేసాడు. నిర్మలమైన మనస్సాక్షి బాప్తిస్మములో ప్రభువు పట్ల ప్రదర్శింపబడు విధేయత ద్వారా ప్రాప్తిస్తుందని 1 పేతురు 3:21 చూపిస్తుంది. [34]Adapted from Hughes, 360–61. [35]Gerald F. Hawthorne, "Hebrews," in *The New International Bible Commentary*, ed. F. F. Bruce, H. L. Ellison, and G. C. D. Howley (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1986), 1522. [36]Hughes, 365. [37]Wuest, 163. [38]అది "పౌలు తనను గూర్చి 1 తిమోతి 2:5లో ప్రయోగించచ్చు అదే మాదిరిగా క్రీస్తు క్రొత్త నిబంధనలో (మరియు 9:15 మరియు 12:24లో కూడ) వహించిన పాత్ర సందర్భములో మాత్రమే ప్రయోగింపబడింది" (Jim Girdwood and Peter Verkruyse, *Hebrews*, The College Press NIV Commentary [Joplin, Mo.: College Press Publishing Co., 1997], 269). [39]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 2d ed., rev. William F. Arndt and F. Wilbur Gingrich (Chicago: University of Chicago Press, 1957), 183. [40]Lightfoot, *Jesus Christ Today*, 181.

[41]1:2, 3–4, 14; 6:11–12, 17–18; 9:15; 11:7, 8; 12:17 చూడుము. [42]అపొస్తలుల కార్యములు 20:32 (ఎఫెసీ సంఘ పెద్దలకు చెప్పబడుచున్న మాటలు); గలతీయులకు 3:18; ఎఫెసీయులకు 1:14, 17–19 5:5; కొలొస్సయులకు 3:23–24 చూడుము. [43]Girdwood and Verkruyse, 298. [44]NIV బైబిలు వాక్యభాగములోని 16వ వచనంలో, "మరణమును రుజువుచేయుట ఆవశ్యకమై యున్నది" అనే పూర్తి అనువాదము వ్రాయబడి యున్నది. [45]ఒక విధంగా యేసు తన సొంత చిత్తమును "సార్థకం చేసాడు" లేక అమలు చేసాడు, మరొక పర్యాయం సంబంధిత షరతులను వివరిస్తూ అలా అమలు చేయడానికి ఆయనకు అధికారమున్నదని ఆయన ప్రకటించాడు (మత్తయి 28:18–20). [46]F. F Bruce, *The Letter of Paul to the Romans*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 128. [47]"ప్రతిష్ఠింపబడింది" (ASV; NKJV) లేదా "అమలు చేయబడింది" (NIV) అని కూడ అనువదింపబడిన "ప్రారంభోత్సవం చేయబడింది" అనే పదం, "స్థిరపరచబడింది" లేదా "నవీకరింపబడింది" అని అర్థమీయవచ్చు. ఇదే పదం మరొక పర్యాయం 10:20లో "నూతనమైనది మరియు సజీవమునైన మార్గము"నకు ప్రయోగింపబడింది. (Guthrie, 192–93.) [48]Hughes, 374. [49]ప్రభు భోజనమును కొన్ని క్రైస్తవ శాఖలకు చెందిరినవారు "యూఖరిస్తు" అని పిలుస్తారు, ఈ పదము "కృతజ్ఞత చెల్లించుట" అని అర్థమిచ్చు గ్రీకు పదము నుంచి పుట్టింది. ఈ పదము ప్రభు భోజనమును సూచిస్తూ క్రొత్త నిబంధనలో వాడబడలేదు, కాని ఇట్టి భోజన సంస్కారమును ఆచరించినప్పుడు, యేసు, ఆరంభంలో కృతజ్ఞతాస్తోత్రములు చెల్లించాడు. [50]Bruce, *Hebrews*, 215. ప్రోక్షించుట గూర్చి అహరోను కియ్యబడిన ఆదేశము నిర్గమకాండము 40:12–16లో వ్రాయబడి యున్నది, కాని రక్తము గూర్చి ఏమియు చెప్పబడలేదు. హెబ్రీ పత్రికలో ఇయ్యబడిన ఇవే వాస్తవములు జోసీఫస్ రచించిన *Antiquities* 3.8.6లో అగుపిస్తాయి. అనేక ప్రాచీన చేతి రాత ప్రతులు "మేకలను" గూర్చి పేర్కొనడం లేదు (Hughes, 375), అయితే అనేక బైబిలు అనువాదముల హెబ్రీయులకు 9:13లో "మేకలు" పేర్కొనబడినవి. పాత నిబంధన ప్రకారం పాపప్రాయశ్చిత్తార్థమైన బల్యర్పణల కోసం మేకలు వధింపబడినవి (లేవీయకాండము 1:10). (Guthrie, 193.)

[51]Josephus *Antiquities* 3.8.6; 4.4.6. [52]గుడారము, రక్తము మరియు నూనెతో ప్రోక్షింపబడిందని జోసీఫస్ చెప్తుతున్నాడు. (Ibid., 3.8.6.) [53]Stedman, 101, n. [54]Hughes, 378. [55]Milligan, 335. [56]"అంతరంగములోని శుద్ధీకరణము దేవుని ప్రజలకు ఆవశ్యకమై యున్నది … అప్పుడు వారు ఆయన నివసించడానికి తగిన నివాసమై యుందురు" (Bruce, 219). [57]Ibid., n. 152. [58]Wuest, 168. [59]1:4; 6:9; 7:7, 19, 22; 8:6; 9:23; 10:34; 11:16, 35, 40; 12:24 చూడుము. [60]Bauer, 75.

[61]Reese, 163, n. 103. [62]Hughes, 383, n. 37. హెబ్రీ పత్రిక రచింపబడుచుండిన కాలములో దేవాలయములోని ఆరాధన కొనగుచుండినదని సూచించు వర్తమాన కాలములో నున్న వచనములన్నిటిని Hughes, ఒక జాబితాగా తయారు

చేసాడు. (Hughes, 31–32.) [63]Bruce, *Hebrews*, 221. [64]Ibid., 222. [65]Girdwood and Verkruyse, 305. [66]ఈ వ్యక్తీకరనము మరి కొన్ని చోట్ల కలదు: 1 కొరింథీయులకు 1:7, ఫిలిప్పీయులకు 3:20, మరియు రోమీయులకు 8:19, 23, 25. [67]అపొస్తలుల కార్యములు 2:36–41; 8:12, 13, 34–39; 10:45–48; 16:15, 27–34; 18:8; 19:1–6; 22:16; మరియు 1 కొరింథీయులకు 1:14–15 కూడ చూడుము. [68]7:20–22; 8:6, 8, 9, (రెండు పర్యాయములు), 10; 9:4 (రెండు పర్యాయములు), 15 (రెండు పర్యాయములు), 16, 17, 20; 10:16, 29; 12:24; 13:20 చూడుము. [69]Wuest, 163. [70]నిబంధన చేయబడుట గూర్చిన అదనపు వివరములు Owen D. Olbricht, "An Introduction," in "The Covenants," *Truth for Today* (October 2000): 3లో ఇవ్వబడి యున్నవి.

[71]Wuest, 164. [72]Leon Morris, "Hebrews," in *The Expositor's Bible Commentary*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1981), vol. 12: 70. [73]*Kuriakos* అనే గ్రీకు పదము క్రొత్త నిబంధనలో రెండు పర్యాయములు మాత్రమే వాడబడింది: "ప్రభు భోజన సంస్కారము" (1 కొరింథీయులకు 11:20) మరియు "ప్రభువు దినము" గూర్చిన సందర్భములు (ప్రకటన 1:10). "ప్రభు భోజనము" మరియు "ప్రభువు దినము" ఒకటే అని Everett Ferguson తన అభిప్రాయమును తెలియజేసాడు. (Everett Ferguson, *The Church of Christ: A Biblical Ecclesiology for Today* [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1996], 242.) [74]James T. Draper, Jr., *Hebrews, the Life That Pleases God* (Wheaton, Ill.: Tyndale House Publishers, 1976), 228. [75]Hughes, 317. [76]Robert E. Coleman, *Written in Blood: A Devotional Study of the Blood of Christ* (Old Tappan, N.J.: Fleming H. Revell Co., 1972), 32–33. [77]"యేసు సిలువ మీద చిందించిన రక్తము గూర్చి ధ్యానించెడి సందర్భములో 'కారిపోయింది' అనే పదాని ప్రయోగించకండి. ఎందుకనగా ఆ పదము ఒక ప్రమాదమును సూచిస్తుంది, యేసు రక్తం ప్రమాదవశాత్తు చిందింపబజలేదని" కీర్తిశేషులు H. A. Dixon, President of Freed-Hardeman College (now University) చెప్పుచుండెడివారు. యేసు తన ప్రాణమును అర్పించడానికి ఎన్నుకున్నాడు! [78]Tim Stafford, "The Church's Walking Wounded; How Should We Respond in a Psychological Age?" *Christianity Today* (March 2003): 68.